Published from Kakinada PRGI NO:APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది శాంతి, సుఖం, సంతోషం, ఆర్థికాభివృద్ధి, ఎదుగుదల ఇలాంటివి సాధించుటకు ఎదురయ్యే సమస్యలు, గృహవాస్తు, జాతక దోషాలు, విద్య, పూజలు, హోమాలు ఇలా అనేక సందేహాల నివృత్తి కోసం చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

79970 39039

బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ శర్మగారు

లలితాంబిక పీఠ వ్యవస్థాపకులు, మహామంత్రోపాసకులు, వాస్తు, జ్యోతిష్య పండితులు

కాకినాడ KAKINADA | సంపుటి:01 Vol.No.01 | సంచిక:235 Issue No.235 | మంగళవారం Tuesday | అక్టోబరు 07, 2025 07 October 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :12 Pages 12 | వెల: 3 రూ Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

# మేథోమథనంతో మరింత మెరుగైన సేవలు

**పౌర సేవల్లో సంతృప్తి స్థాయే ముఖ్యం**
**ప్రభుత్వ శాఖల పనితీరుపై నెలవారీ ఆడిట్ జరగాలి**
**వాట్సప్ గవర్నెన్స్ వినియోగం మరింత పెరగాలి**
**ఆర్టీజీఎస్, పౌర సేవలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
**డ్రోన్ సిటీకి ప్రధాని మోదీ చేతుల మీదుగా శంకు స్థాపన**
**డిసెంబరులో డ్రోన్ షో నిర్వహించాలని నిర్ణయం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వివిధ ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌర సేవలు మరింత మెరుగు పరిచేందుకు అధికారులు మేథోమథనం జరపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పౌర సేవల్లో ప్రజల సంతృప్తి స్థాయే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఆర్టీజీఎస్, పౌర సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిపై ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు సమాచార శాఖ మంత్రి కె.పార్థసారధి, సీఎస్ కే.విజయానంద్, ఐటీ, ఆర్టీజీఎస్, సీఎంఓ ఉన్నతాధికారులు హాజరయ్యారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌర సేవల్లో ప్రజల సంతృప్త స్థా యి పెంచడంపై ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ప్రజల నుంచి ఐవీఆర్ఎస్‌తో పాటు క్యూఆర్ కోడ్ ద్వారా వెల్లడిస్తున్న అభిప్రాయాల్లో సానుకూలత ఏ స్థాయిలో ఉంది, అసంతృప్తి ఎక్కడెక్కడ ఉందన్న సమాచారాన్ని క్రోడీకరించాలని సూచించారు. తద్వారా సమస్య మూలాలను కనుగొని వాటిని వేగంగా పరిష్కరించటం ద్వారా ప్రజల్లో సంతృప్తి స్థాయిని మరింత మెరుగుపరుచుకోవచ్చని సీఎం పేర్కొన్నారు. ఆర్టీజీఎస్ డేటా లేక్‌లో అపారమైన సమాచారం నిక్షిప్తమై ఉందని తద్వారా డేటా ఆధారిత నిర్ణయాలను వేగంగా తీసుకునేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రం యూనిట్‌గా ప్రభుత్వం 19 విభాగాల ద్వారా అందిస్తున్న సేవలపై ప్రతీ రోజూ దృష్టి సారించాలని అలాగే ప్రతీ 15 రోజులకూ

మిగతా 2లో



# కేంద్రసాయం, రాష్ట్ర సహకారంతో గాడిన పడుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్

**ఏడాదిలో 25 శాతం నుంచి 79 శాతానికి చేరిన కెపాసిటీ యుటిలైజేషన్**
**స్టీల్ ప్లాంట్ బలోపేతానికి పూర్తి సహకారం... గరిష్ట సామర్థ్యం సాధించాలి**
**విశాఖ స్టీల్ పై రివ్యూలో అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

విశాఖ ఉక్కు కర్మాగారం పటిష్టతకు, పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఏడాది కాలంలో కేంద్ర సాయం, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్లాంట్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతి వచ్చిందని... ఇది ఆహ్వానించదగిన పరిణామంగా సిఎం అన్నారు. ప్లాంట్‌ని నష్టాల నుంచి బయటపడేయడానికి, బలోపేతం చేయడానికి యాజమాన్యం, కార్మికులు, ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సి ఉందన్నారు. గత ఏడాది కాలంలో తీసుకున్న చర్యలు, సమిష్టి నిర్ణయాలు, సమన్వయం కారణంగా ప్లాంట్ మంచి ఫలితాలు సాధిస్తోందని సిఎం అభిప్రాయ పడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేయడంతో పాటు గరిష్ట ఉత్పత్తి స్థాయికి తీసుకువెళ్లే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో తీసుకున్న చర్యలను, వచ్చిన ఫలితాలను సమీక్షించారు.

మిగతా 2లో



# విద్యార్థుల కలలకు రెక్కలు తొడుగుదాం

**పావలా వడ్డీకే అందరికీ విదేశీ విద్యా రుణాలు**
**విదేశాల్లో చదవాలనుకునేవారికి ప్రభుత్వ హామీ**
**అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చడమే లక్ష్యం**
**సంక్షేమ శాఖలదే 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' అమలు బాధ్యత**
**సంక్షేమ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



2లో

# అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది

## -కేంద్ర సహాయ మంత్రి రామదాస్ అథవాలే



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని కేంద్ర సామాజిక, న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి రామదాస్ అథవాలే అన్నారు. ఈ రోజు విజయవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి అభివృద్ధికి కావాల్సిన అన్నివిధాల సహాయ సహకారాలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు.భారత దేశాన్ని 2047 నాటికి వికసిత భారత్ గా, అభివృద్ధి చేందిన భారతదేశంగా మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శికతను సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. 2047 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థను $30 ట్రిలి యన్ డాలర్ల స్థాయికి చేర్చి, పేదరిక నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని వివరించారు.2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మందికి పైగా మంది ప్రజలు పేదరికం నుంచి విముక్తి పొందినట్లు నీతి ఆయోగ్ గణాంకాలు వెల్లడిస్తున్నాయని ఆయన తెలిపారు.

మిగతా 2లో



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు మోగిన నగారా...

## నవంబర్ 11న పోలింగ్, 14న కౌంటింగ్ పూర్తి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ రాష్ట్రంలో ఉత్కంఠ రేపుతున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సంబంధించి నగారా మోగింది. ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది.నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ ఎన్నికకు సంబంధించి అక్టోబర్ 13న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు విడుదల చేయనున్నట్లు ఈసీ పేర్కొంది. నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచి అక్టోబర్ 21 వరకు నామినేషన్లు దరఖాస్తు చేసుకోవచ్చు సీఈసీ జ్ఞానేష్ కుమార్ తెలిపారు.అక్టోబర్ 22న నామినేషన్లు పరిశీలన ఉంటుంది అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. అక్టోబర్ 24న నామినేషన్ల ఉప సంహరణకు తుదిగడువుగా పేర్కొంది.

## హైకోర్టులో తేల్చుకోండి...తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

2లో

# మోగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల నగారా



న్యూఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నగారా మోగింది. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ) సోమవారం విడుదల చేసింది. రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిపింది. నవంబర్ 6, 11తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరగనుంది.బీహార్‌లో మొత్తం 243 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22తో ముగియనుంది.

మిగతా 2లో

# 2025 వైద్య శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి



స్వీడన్ : వైద్య శాస్త్రంలో 2025 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతి ముగ్గురిని వరించింది. మేరీ ఈ బ్రన్కో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకగుచిలకు నోబెల్ పురస్కారం దక్కింది. రోగ నిరోధక శక్తికి సంబంధించిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ ముగ్గురికీ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు స్వీడన్‌లోని స్టాక్‌హోంలో నోబెల్ బృందం ప్రకటన చేసింది.

# అవినీతి కేంద్రంగా తుడా



**తిరుచానూరు అమ్మవారి గోపురం మించి కట్టడాలకు అనుమతులు**
**కలెక్షన్ ఏజెంట్లుగా మారిన ప్లానింగ్ సెక్షన్ అధికారులు**



ప్రజాభూమిబ్యూరో - తిరుపతి (తిరుచానూరు)

తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) ప్లానింగ్ సెక్షన్ అవినీతికి అడ్డాగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పత్రికల్లో ఎన్నిసార్లు వార్తలు వెలువడినా, పై స్థాయి చర్యలు మాత్రం గాలిలో కలిసిపోతున్నాయని ప్రజల ఆగ్రహం పెరిగిపోతున్నా సంబంధిత శాఖల నిర్లక్ష్యం కొనసాగుతుండటంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అమ్మవారి గోపురం కంటే ఎత్తైన భవనాలు తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం గోపురం కంటే ఎత్తైన కట్టడాలు నిర్మాణమవుతున్నా, తుడా అధికారులు కళ్లుమూసుకుని చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఆలయ పౌరాణిత, ఆధ్యాత్మికత దెబ్బతింటుందన్నా, చట్టవ్యతిరేక నిర్మాణాలపై



మిగతా 2లో

# మేథోమధనంతో మరింత మెరుగైన సేవలు

మొదటిపేజీ తరువాయి

ఒకసారి సమాచార సేకరణ చేయాలని సూచించారు. వీటిపై ప్రతీ నెలా ఆడిట్ నిర్వహించి ప్రతీ మూడు నెలలకూ ఓ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. దీనికోసం రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గం స్థాయిలో సమాచారం తీసుకుని విశ్లేషించాలని పేర్కొన్నారు. 15 నెలలుగా ప్రజల్లో సంతృప్తి స్థాయి క్రమంగా మెరుగు పడుతోందని ఇది మరింత పెరగాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సేవల్లో ప్రజలు ఎలా స్పందిస్తున్నారన్నదే ప్రధాన అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గత పాలకుల నిర్వాకం కారణంగా రెవెన్యూ రికార్డులు తారుమారై వివాదాలు పెరిగాయని... వాటిని సరిచేస్తున్నట్టు సీఎం తెలిపారు.

ప్రధాని మోదీ చేతుల మీదుగా డ్రోన్ సిటీ శంకుస్థాపన

ప్రజలకు అందిస్తున్న సేవల ప్రమాణాలను మెరుగుపరుచుకుని సంతృప్త స్థాయిని పెంచుకోవాలని సీఎం సూచించారు. ప్రభుత్వ శాఖలు, అధికారులు, ఉద్యోగుల పనితీరు విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగంలో నైపుణ్యాలు పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో కొందరు సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందడం లేదని, అలాంటివారి అర్హతలు పరిశీలించి వారు కూడా ప్రభుత్వ పథకాల ఫలాలు పొందేలా చూడాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్న 730 సేవల వినియోగం మరింతగా పెంచేం దుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా సులభంగా అందుతాయనే భావన ప్రజల్లో విస్తృతమైతే ఎక్కువగా వినియోగించే ఆస్కారం ఉంటుందన్నారు. దీనికి తగినట్టుగా ప్రజల్లో అవగాహన మరింత పెంచాలని సూచించారు. డ్రోన్ల వినియోగానికి సంబంధించి ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రైవేటు వినియోగం కూడా పెరిగేందుకు ఉన్న అవకాశాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైద్య రంగంతో పాటు వ్యవసాయ రంగంలోనూ డ్రోన్ల వినియోగం మరింతగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. డ్రోన్ వినియోగాన్ని మరింతగా ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. డిసెంబరులో డ్రోన్ షో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ నెల 16 తేదీన ప్రధాని మోదీ శ్రీశైలం పర్యటనకు వస్తున్న దృష్ట్యా డ్రోన్ సిటీకి శంకుస్థాపన ఆయన చేతుల మీదుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. సీసీ కెమెరాలను ట్రాఫిక్ సహా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు సమర్ధవంతంగా వినియోగించుకోవాలన్నారు.

## సంపాదకీయం

# 30 ఏళ్లలో బొత్సకు తొలిసారి ఎదురుదెబ్బ!

సీనియర్ నేత, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యానారాయణకు తన సొంత జిల్లా విజయనగరంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉత్తరాంధ్ర రాజకీయాల్లో తలపండిన నేతగా చక్రం తిప్పుతున్న బొత్సకు టీడీపీ యువనేత, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున కోలుకోలేని షాక్ ఇచ్చారని అంటున్నారు. 30 ఏళ్లుగా బొత్సకు ఎదురులేని చోట నో ఎంట్రీ బోర్డు పెట్టిన నాగార్జున గట్టి ఝలక్ ఇచ్చారు. బొత్స స్వస్థలం విజయనగరం పట్టణంలో పైడితల్లి ఉత్సవం సందర్భంగా చోటుచేసుకున్న ఈ పొలిటికల్ ఫైట్ ఉత్తరాంధ్ర రాజ కీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. శాసనమండలిలో ప్రతిపక్ష హోదాతో కేబినెట్ హోదాలో ఉన్న వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యానారాయణపై టీడీపీ తొలిసారిగా మానసికంగా పైచేయి సాధించిందని ప్రచారం జరుగుతోంది. రాజకీయంగా టీడీపీ-వైసీపీ మధ్య తీవ్రపోటీ ఉన్న విషయం తెలిసిందే. పరిస్థితుల బట్టి గెలుపోటములు ఉంటున్నప్పటికీ వ్యక్తిగత నాయకత్వ సామర్థ్యం విషయానికి వస్తే విజయనగరం జిల్లాలో బొత్సను ఢీకొట్టే నేత ఇంతవ రకు ఎవరూ లేరన్న అభిప్రాయమే ఉండేది. ప్రస్తుత గోవా గవర్నర్, ఒకప్పటి టీడీపీ నేత పూసపాటి అశోక్ గజపతిరాజు రాజకీయాల్లో బొత్స కన్నా సీనియర్ అయినప్పటికీ ఆయన స్టైల్ వేరు. బొత్స పూర్తిగా మాస్ పాలిటిక్స్ తో జిల్లాలో తిరుగులేని నేతగా ఎదిగి విజయనగర రాజవంశీయుడైన అశోక్ కు సవాల్ చేసే స్థాయికి ఎదిగారు.ఏటా జరిగే విజయనగరం ఇలవేల్పు పైడితల్లి సిరిమానోత్సవంలో విజయనగర రాజవంశీయులకు దీటుగా బొత్స కుటుంబం వ్యవహరించేది. ఈ ఉత్సవాన్ని కోటపై నుంచి రాజవంశీయులు తిలకించడం, అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించడం ఆచారం. జిల్లాకు చెందిన నేతలు అంతా కోట బురుజు పై నుంచే ఈ ఉత్సవాన్ని తిలకించేవారు. అయితే జిల్లా రాజకీయాల్లో బొత్స శకం ఆరంభమైన తర్వాత ఈ ఆనవాయితీకి ఫుల్ స్టాప్ పెట్టారు. రాజవంశానికి పోటీగా విజయనగరం కోటకు సమీపంలో డీసీసీబీ భవనంపై బొత్స ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయించారు. 1996 లో ప్రారంభమైన ఈ ప్రత్యేక శిబిరం గత 30 ఏళ్లుగా రాజవంశీయుల రాజకీయ ప్రత్యర్థులకు వేదికగా మారింది. విజయనగరం ఉత్సవాల సమయంలో కోటపైనే మంత్రులు, ప్రభుత్వ అధికారులు రాజవంశీయులతోపాటు ఆశీనులు అయ్యేవారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఇదే ఆనవాయితీగా కొనసాగేది. అయితే 2004లో బొత్స మంత్రి అయిన తర్వాత ప్రభుత్వ అధికారులు కోటపై కాకుండా డీసీసీబీ భవనంపై నుంచే ఉత్సవాలను తిలకించడం రివాజుగా మారింది. బొత్స ఎప్పుడు అధికారంలో ఉన్నా, ఇదే పద్ధతి. ఇక రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సైతం బొత్స డీసీసీబీపై ఏర్పాటు చేసిన శిబిరం నుంచే ఉత్సవం తిలకించేవారు. 2014-19 మధ్య బొత్సకు ఎలాంటి పదవి లేకపోయినా, డీసీసీబీ భవనంపై బొత్స కుటుంబం కోసం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. అయితే ఇప్పుడు బొత్స శాసన మండలి ప్రతిపక్ష నేత హోదాలో ఉన్నప్పటికీ ఆయనకు డీసీసీబీ భవనంపై ఏర్పాటు చేసిన శిబిరానికి ఎంట్రీ లేకుండా చేయడం చర్చనీయాంశం అవుతోంది.ఎప్పట్లానే తన కుటుంబం, పార్టీ నేతల కోసం డీసీసీబీ భవనంపై శిబిరం నిర్వహణకు అనుమతించాలని బొత్స లేఖ రాయగా, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున తిరస్కరించారు. ఈ నిర్ణయం ఉత్తరాంధ్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారింది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఇన్నాళ్లు విజయనగరం ఉత్సవాల్లో బొత్స హవాకు ఎవరూ అడ్డు చెప్పలేదు. కానీ, తొలిసారిగా ఆయనకు డీసీసీబీ భవనంపై ప్లేసు లేకుండా చేయడం చర్చనీయాంశంగా మారింది. 30 ఏళ్లుగా డీసీసీబీపై రాజసీవి ఒలకబోసిన బొత్స, ఆయన అనుచరులు ఈ పరిణామాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. అదే సమయంలో డీసీసీబీ చైర్మన్ నాగార్జున నిర్ణయాన్ని గోవా గవర్నర్, విజయనగరం రాజవంశీయులు, మాన్సాస్ చైర్మన్ అశోక్ గజపతి అభినందిస్తూ బొత్సకు షాక్ ఇవ్వడాన్ని గొప్ప చర్యగా కొనియాడుతున్నారని అంటున్నారు. ఇక ఈ ఇష్యూ రెండు పార్టీల మధ్య పెద్ద దుమారం రేపింది. వైసీపీలో జిల్లా నేతలు అంతా బొత్సను అవమానించేలా ప్రభుత్వం, డీసీసీబీ చైర్మన్ నాగార్జున వ్యవహరిస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. యథావిధిగా తాము అధికారంలోకి వస్తే తమ పవర్ ఏంటో చూపుతామని వార్నింగులిస్తున్నారు. అయితే డీసీసీబీ చైర్మన్ హోదాలో నాగార్జున తీసుకున్న ఈ నిర్ణయం చీపురుపల్లి నియోజకవర్గంలో బొత్స రాజకీయ ప్రత్యర్థిగా ఆయనను మరో మెట్టు ఎక్కించిందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. బొత్సను ఎదుర్కోవడంలో టీడీపీకి ఇన్నాళ్లకు సరైన నేత లభించాడని కార్యకర్తలు అభినందనల్లో ముంచెత్తుతున్నారు.



# కేంద్రసాయం, రాష్ట్ర సహకారంతో గాడిన పడుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్

మొదటిపేజీ తరువాయి

స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సమిష్టి కృషి

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సిఎం చంద్రబాబు చొరవ తీసుకుని ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రం నుంచి ఆర్థిక సాయం తెచ్చారు. కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో నాడు కేంద్రం ప్లాంట్ పరిరక్షణ కోసం రూ.11,440 కోట్ల సాయం అందించింది. ఇందులో మెజారిటీ మొత్తం ఇప్పటికే విడుదల కావడంతో ఆ నిధుల్ని వినియోగించి ప్లాంట్‌ను గాడిన పెట్టే పనులు చేపట్టడం జరిగింది. ఏడాది కాలంలో అటు కేంద్ర సాయం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో అందిస్తున్న సహకారంతో ఉత్పత్తి సామర్థ్య గణనీయంగా పెరిగింది. గత ఏడాది సెప్టెంబర్‌లో ప్లాంట్ సామర్థ్యంలో 25 శాతం మాత్రమే ఉత్పత్తి జరగ్గా.... ఈ సెప్టెంబర్‌లో అది 79 శాతానికి చేరింది. ఇది మంచి పరిణామం అని దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని సిఎం చంద్రబాబు స్టీల్ ప్లాంట్ అధికారులకు సూచించారు. మూడవ త్రైమాసికం ముగిసేలోగా 92.5 శాతం ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకోవాలని సిఎం సూచించారు. దీని కోసం అంతా ఐక్యంగా పనిచేయాలని అన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు, తిరిగి పూర్వవైభవం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని సిఎం తెలిపారు. ప్లాంట్ పనితీరు, పురోగతిపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష చేస్తామని సిఎం స్టీల్ ప్లాంట్ అధికారులకు తెలిపారు. అలాగే ప్రతినెలా సిఎస్ స్థాయిలో ప్లాంట్ పై రివ్యూ చేయాలని ప్లాంట్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో పాటు ఆర్ఐఎన్ఎల్ సిఎండి అజిత్ కుమార్ సక్సేనా, మినిస్ట్రీ ఆఫ్ స్టీల్ జాయింట్ సెక్రటరీ అబిజిత్ నరేంద్ర, డైరెక్టర్ జివిఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది

మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన 'మేక్ ఇన్ ఇండియా', 'మేడ్ ఇన్ ఇండియా' కార్యక్రమాల ద్వారా భారత్‌లో భారత్ లో అంకుర సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, యూనికార్న్ సంస్థలు వృద్ధి చెందుతూ ప్రజలకు ఉపాధి అవకాశలను కల్పిస్తూ నిరుద్యోగతను తగ్గించాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాలైన పీఎం జన్ ధాన్, పీఎం ముద్రా, పీఎం అవాస్ యోజన, ఉజ్వల యోజన వంటి పథకాల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని కోరారు. అనంతరం మంగళగిరిలో నిర్వహించిన సంక్షేమ కార్యక్రమంలో పాల్గొని దీనదయాళ్ ఉపాధ్యాయ వికలాంగుల పునరావాస పథక కింద వినికిడి సమస్య ఉన్న వారికి యాంత్రాలను పంపిణీ చేశారు. వారితో సంభాషించి సమస్యలను తెలుసకున్నారు. వాటిని పరిష్కారించేదుకు కృషి చేస్తానని కేంద్ర సహాయ మంత్రి రామదాస్ అథవాలే అన్నారు.

# హైకోర్టులో తేల్చుకోండి...తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడిచింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతోబీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ దక్కినట్లు అయ్యింది. బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ హైకోర్టులో కేసు విచారణలో ఉండగా సుప్రీంకోర్టుకి ఎందుకు వచ్చారు..? అని ప్రశ్నించింది. తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా..? అని ప్రశ్నించిది. రాష్ట్ర హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నఈ పిటిషన్‌ని విచారించలేమని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ అంశాన్ని హైకోర్టులోనే తేల్చుకోవాలని పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసింది.

50 శాతానికి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారన్న పిటిషనర్

ఇకపోతే తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జీవో నెంబర్- 9ని విడుదల చేసింది. అయితే ఈ ఆదేశాలను, జీవోను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం స్వీకరించింది. సోమవారం ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారించింది. 50 శాతానికి మించి రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని పిటిషనర్ వంగ గోపాల్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ అంశంపై ఇరువాదనలు విన్న సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం గోపాల్ రెడ్డిపిటిషన్‌ను తిరస్కరిచింది. తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే ఈ విచారణకు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలు హాజరయ్యారు.

# మోగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల నగారా

మొదటిపేజీ తరువాయి

మొదటి దశలో 121 నియోజకవర్గాలకు నవంబర్ 6న పోలింగ్ జరగనుంది. మిగిలిన నియోజకవర్గాలకు నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 10 నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు ఇసిఐ తెలిపింది. నామినేషన్ దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 17, ఉపసంహరణకు చివరితేదీ అక్టోబర్ 20.

# రాజస్థాన్ ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలి : ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ : ఆదివారం రాత్రి జైపూర్‌లోని సవాయి మాన్ సింగ్ హాస్పిటల్‌లో ట్రామా కేర్ విభాగంలో షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగడంతో ఆరుగురు అగ్నికి అహుతయ్యారు. ఈ ఘటనపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం అందించాలని, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని రాజస్థాన్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. ఈమేరకు ఆమె సోమవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

# విద్యార్థుల కలలకు రెక్కలు తొడుగుదాం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలోని విద్యార్థులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో వరం ఇవ్వాలని నిర్ణయించారు. విదేశాల్లో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనుకునే ప్రతీ విద్యార్థికి పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా సరికొత్త పథకాన్ని రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎలాంటి పరిమితి లేకుండా, ఎంతమంది విద్యార్థులైనా చదువుకునే వీలుండాలని చెప్పారు. అలాగే దేశంలో ఐఐటీ, ఐఐఎం నీట్ వంటి ఉన్నత విద్య చదవాలనుకునే వారికి కూడా ఈ పథకం వర్తింప చేయాలని సూచించారు. ఇందులో 4 శాతం వడ్డీకే బ్యాంకు రుణాలు ఇవ్వడంతో పాటు, దానికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని సీఎం చెప్పారు. 14 ఏళ్లలో రుణాన్ని చెల్లించుకునే వెసులుబాటు ఇస్తామని అన్నారు. మరోవైపు బీసీ విద్యార్థులు ఐఐటీ, నీట్‌లో కోచింగ్ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టంచేశారు. సోమవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ సంక్షేమంపై మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఫరూఖ్, సవిత, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

అందరికీ నాణ్యమైన విద్య అందాలి

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చేందుకు అధ్యయనం చేయాలని, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనేది తన సంకల్పమని, అధికారులు ఇందుకోసం కృషి చేయాలని సీఎం చెప్పారు. హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం సాధ్యమవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు ఏడాదిలోగా మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. గురుకులాల్లో హైజీన్ పరిస్థితులు ఉండేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. నసనకోట, ఆత్మకూరు బీసీ బాలికల పాఠశాలను రూ.2.65 కోట్లతో జూనియర్ కాలేజీగా ఉన్నతీకరించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. అలాగే తల్లికి వందనం పథకం నుంచి స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్, టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్‌కు నిధులు ఇస్తామని వెల్లడించారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో సౌర విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుందన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ.1,700 కోట్లు కాలేజీలకు చెల్లించకపోవడంతో విద్యార్థులే రూ.900 కోట్లు చెల్లించారని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఇంకా యాజమాన్యాలకు సుమారు రూ.800 కోట్ల బకాయిలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం చెల్లించాల్సి ఉందని వివరించారు.

అన్నివర్గాలు బలోపేతం కావాలి

సంక్షేమ శాఖలు 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని అమలు చేసే బాధ్యత తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ లక్ష్యం నెరవేరితే ఆయా వర్గాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందని చెప్పారు. ఇమామ్‌లు, పాస్టర్లకు బకాయిలు ఏమైనా ఉంటే వెంటనే విడుదల చేయాలని... అలాగే హజ్ యాత్రకు దరఖాస్తుల గడువును పెంచేందుకు అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వక్ఫ్ ప్రాపర్టీ ఆడిట్ జరిగింది... అయితే ప్రస్తుతం వాటి ఆస్తుల స్థితిగతులు తెసుకునేందుకు మదింపు జరగాలన్నారు. ఆదరణ-3 కింద ఇచ్చే పనిముట్లు ఆధునికంగా, ఆయా కుల వృత్తులకు ఉపయోగకరంగా ఉండాలని సీఎం అన్నారు. రజకులకు గ్యాస్‌తో పనిచేసే ఇస్త్రీ పెట్టెలు, సబ్సిడీ సిలిండర్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. వెనుకబడిన వర్గాల ఆదాయార్జనకు కొత్త మార్గాలను అన్వేషించాలని సీఎం అన్నారు. మత్స్యకార వర్గాలు సీవీడ్ లాంటి నూతన ప్రత్యామ్నాయాలను ఎంచుకునేలా ప్రోత్సహించాలన్నారు. వెనుకబడిన వర్గాలను ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాలని, ప్రభుత్వం ఈ వర్గాలపై పెద్దఎత్తున వ్యయం చేస్తున్నా ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదన్నారు. కులవృత్తుల్లో ఆధునీకరణతోనే ఆయా వర్గాలు ఎక్కువ ఆదాయాన్ని పొందగలవని చెప్పారు. అన్నివర్గాలకు సమన్యాయం చేసేలా... అందరికీ సంక్షేమ ఫలాలు దక్కేలా... అధికార యంత్రాంగం చూడాలని, సంతృప్తి పరచాలని సీఎం సూచించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి న్యాయపరమైన ఆటంకాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పురోగతిలో ఉన్న నెల్లూరు, ఏలూరు, కర్నూలు బీసీ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 64 కులాల కార్పొరేషన్లలో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాల్ని అధ్యయనం చేసేందుకు అన్ని వర్క్ షాపు నిర్వహించాలని సూచించారు. బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే విద్యార్థుల్లో ఈ ఏడాది ట్రిపుల్ ఐటీకి ఎంపికైన వారిలో కొందరు విద్యార్థులు సమీక్షా సమావేశానికి ముందు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని అభినందించిన సీఎం చంద్రబాబు..ఉన్నత విద్యలో మరింత రాణించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# అవినీతి కేంద్రంగా తుడా

మొదటిపేజీ తరువాయి

ఎటువంటి చర్యలు లేకపోవడం వెనుక ఉన్న "లోబీ" బహిర్గతమవుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.




### సస్పెండ్ అయినవారే తిరిగి పదవుల్లో

గతంలో పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొని సస్పెండ్ అయిన అధికారులు, కాసులు కట్టబెట్టడం, లాబీయింగ్ చేయడం ద్వారా తిరిగి విధుల్లోకి రావడం గమనార్హం. ఒక్కసారే కాదు, పలుమార్లు అవినీతి మచ్చలు తగిలినా వారినే తుడాలో నియమించడం వెనుక బలమైన రాజకీయ ఆశ్రయం ఉన్నట్లు తెలుస్తోంది.


### కలెక్షన్ ఏజెంట్ల దౌత్యం

ఇంతటితో ఆగకుండా, కొంతమంది అధికారులను ప్రత్యేక రిఫరెన్స్‌తో తుడాకు బదిలీ చేయించుకుని, వారిని 'కలెక్షన్ ఏజెంట్లుగా' ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడ భవనాలు కడితే అక్కడే కాసులు సేకరించి, పై అధికారులకు వాటా చేరేలా వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు విసుగెత్తుతున్నారు.



### ప్రజల్లో ఆగ్రహం

"అవినీతి కట్టడాలకి తుడా బలమా?" అన్న ప్రశ్న తిరుపతి ప్రజల్లో వినిపిస్తోంది. అధికారుల సడలింపులు, కాసుల దౌత్యం వల్ల పుణ్యక్షేత్ర ప్రతిష్ట చెడిపోతోందని భక్తులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తుడాలో కొనసాగుతున్న ఈ అవినీతి పై ఎప్పుడు కఠిన చర్యలు తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది.





ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణ
మంగళవారం , 7 అక్టోబర్, 2025


## రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది

నకిలీ మద్యం ఏరులై పారుతుంది
ఎవరు ఆందోళన చెందవద్దు రానున్నవి మనకు మంచి రోజులే
ప్రజాదర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందని, రాష్ట్రం లో కల్తీ మద్యం ఏరులై పారుతోందని, వైకాపా నాయకులు,కార్యకర్తలు గాని ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని రానున్నవి మనకు మంచి రోజు లేనని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిఅన్నారు. సోమవారం జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రజల వినతులను స్వీకరించి అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సమస్యలను శరవాణిలో అధికారులతో మాట్లాడి పరిష్కరింపజేశారు. మరికొందరు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కురిసిరేస్తాన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత 15 నెలల కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరం గా విఫలమైందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోనే అన్నమయ్య జిల్లా మొలకలచెరువులో నకిలీ మద్యం తయారీలో కూటమి ప్రభుత్వం అండదండలతోనే రాష్ట్రవ్యా ప్తంగా మద్యం షాపులకు నకిలీ మద్యాన్ని సరఫరా చేయడం లేదా అని ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు? కూటమి ప్రభుత్వంలో నకిలీ మద్యా న్ని తయారుచేసిన? విక్రయించిన? ఎంతటి వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం విడ్డూరంగా ఉంద న్నారు. మొలకల చెరువులో మీ పార్టీ ఆధ్వర్యంలో నే గత 15 నెలల కాలంగా అక్రమ మద్యాన్ని తయారు చేస్తున్న ఎస్ ఓ టి అధికారులు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు?. నెలకు వందల కోట్లు రూపాయలు ఎవరెవరికి ముడుతున్నాయో? సిబిఐ చేత దర్యాప్తు చేయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పచ్చకామెర్ల వారికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు!నిజాలు మాట్లా డుతున్న వైకాపా పార్టీ పైనే నిందలు వేయడం సమంజసం కాదన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిప ల్ చైర్మన్ వరప్రసాద్,మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, నియోజకవర్గంలో ని ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యక ర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆన్లైన్ పని భారాన్నితగ్గించాలి

ఏపీఎంకు డ్వాక్రా సంఘాలు వినతి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండల సమైక్యలో పనిచేస్తున్న వివో ఏల పని భారాన్ని తగ్గించాలని సోమవారం పట్టణంలోని డిఆర్ డి ఎ కార్యాలయంలో ఏపీఎం గురురాజుకు డ్వాక్రా సంఘాల మహిళలు నాగ జ్యోతి, సరస్వతి, జయమ్మ, అఖిలేశ్వరి లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొత్త పల్లి, నల్లపురెడ్డిపల్లి ఎర్రబెల్లి,అచ్చువెల్లి, ఎర్రిపల్లి గ్రామాల్లో పనిచేస్తున్న వివోఏలు మాట్లాడుతూ వివో ఎలా సమస్యలపై గత కొంతకాలంగా ప్రభుత్వ అధికారులకు అనేకవైతం సమర్పించాం అన్నారు. అయినా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నా రు. ఫైవ్ జి మొబైల్స్ ఇవ్వకుండా కిందిస్థాయిలో ఆన్లైన్ వర్కులు చేయలేదని వేధింపులు జరుగు తున్నాయి అన్నారు. ఫైవ్ జి మొబైల్స్ ఇచ్చేవరకు ఆన్లైన్లో వర్కులు చేయలేమని తేల్చి చెప్తున్నామ న్నారు. మా న్యాయమైన డిమాండ్లు 5జి మొబైల్స్ సిమ్ కార్డు ఇవ్వాలి ఆన్లైన్లో పని భారాన్ని తగ్గించా లి, మూడు సంవత్సరాల సర్కులర్ కాల పరమతి సర్కులర్ను రద్దు చేయాలి, ప్రతి నెల సక్రమంగా వేతనాలు చెల్లించాలి, కనీస వేతనం చట్ట ప్రకారం పనికి తగ్గ వేతనాన్ని పెంచాలి, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి 10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి బకాయి వేతనాలు చెల్లించాలి, సమస్య లను ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాల ని కోరుతున్నామన్నారు.

## క్రైస్తవులపై, క్రైస్తవ ప్రార్థన మందిరాలపై జరుగుతున్న దాడుల అరికట్టాలి

యునైటెడ్ క్రిస్టియన్ ప్రొటెక్షన్ ఇండియా కమిటీ

ప్రజాభూమి, పులివెందుల

క్రైస్తవులు, క్రైస్తవ ప్రార్థన మందిరాలపై, ఆస్తులపై జరుగుతున్న దాడులను ఖండించాలని యునైటెడ్ క్రిస్టియన్ ప్రొటెక్షన్ ఇండియా కమిటీ సభ్యులు అన్నారు. సోమవారం పులివెందుల పట్టణంలోని కెపి ఫౌండేషన్ కార్యాలయంలో యునైటెడ్ క్రిస్టియన్ ప్రొటెక్షన్ కమిటీ ఇండియా కమిటీ సభ్యులు మాట్లాడుతూక్రైస్తవులపై, క్రైస్తవ ప్రార్థన మందిరాలపై ఆస్తులపై జరుగుతున్న దాడుల విషయమై వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ క్రైస్తవు లకు చట్టబద్ధంగా రక్షణ కల్పించాలని వారన్నారు. దాడి చేసే వారి మీద చట్టబద్ధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వా న్ని వారు డిమాండ్ చేశారు.అనంతరం యుసిపి సిఐ కమిటీ వారు కడప జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేశారు.జిల్లా అధ్యక్షుడిగా షద్రక్ ని, కమిటీ సభ్యులుగా, శ్రీను ను జాన్ ను,అభినెజర్ ని, విజయ్ ని, డేవిడ్ లను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులుగా దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షు డు డాక్టర్ కోలా ప్రసాద్ అధ్యక్షత వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులపై అలాగే దళితులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా చట్టబద్ధంగా శిక్షించాలన్నారు. క్రైస్తవం అంటే శాంతి సందేశం అందించేదే తప్ప, క్రైస్తవ్యం కులము కాదు మతం కాదు అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎవరో కొంతమంది అవగాహన లేని వ్యక్తులు కులాల మధ్య చిచ్చుపెట్టాలని కుల ఘర్షణలను రెచ్చగొ డుతున్నారుతప్ప క్రైస్తవులు ఏ ఒక్కరికి వ్యతిరేకం కాదని ప్రతి ఒక్కరికి ప్రేమ ఆప్యాయత దయ కరుణను చూపించేవారు అన్నారు. క్రైస్తవులు. ఇకనైనా క్రైస్తవుల మీద జరిగే దాడులను అరిక ట్టాలని క్రైస్తవుల మీద దాడి చేసేవారు ఎంతటి వారైనా చట్టం ముందు దోషులుగా నిలబెడతామని ఈ సందర్భంగా దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్ అన్నారు.కార్యక్రమంలో కోలా ప్రకాశం , పులివెందుల పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ కృపా రాజు , కిరణ్ , దేవరాజు , అశోక్ , క్రాంతి ,డేవిడ్ రాజు ,మాస్టర్ మణి,ప్రకాష్ అజర్, రాయచోటి ప్రాంతం నుండి విజయకుమార్, పాల్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాల మేర జీఎస్టీ ఛాంపియన్స్ అవగాహన నిర్వహించాలి

సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్.

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



జిల్లాలో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ద్వారా అన్ని వర్గాల వారికి అవగాహన కలిగేలా సచివాలయ మరియు సంబంధిత శాఖల జీఎస్టీ ఛాంపియన్స్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సోమవారం సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, జీఎస్టీ..సూపర్ సేవింగ్స్ సెప్టెంబర్, 25వ తేదీ నుండి అక్టోబర్,18వ తేదీ వరకు నాలుగు వారాలుపాటు వారానికి ఒక థీమ్ తో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తున్నదన్నారు. దీనిలో భాగంగా మొదటి, రెండవ వారాలలో చేపట్టవలసిన కార్యక్రమాలను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని సచివాలయ, సంబంధిత శాఖల జీఎస్టీ ఛాంపియన్స్ వారికి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అవగాహన కార్యక్రమాల లక్ష్యాలను పూర్తిచేసి, సంబంధిత కార్యక్రమాల వివరాలను సూపర్ జీఎస్టి యాప్ లో ఫోటోలతో సహా అప్లోడ్ చేయాలన్నారు. మొదటివారం ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గింపు వలన ప్రజలకు కలిగే లబ్ధిని తెలియజేయడం జరిగిందని, రెండవ వారంలో వ్యవసాయ, అనుబంధ రంగాలలో జీఎస్టీ తగ్గింపు కారణంగా రైతాంగానికి కలిగే లాభాలను తెలియజేస్తున్నామన్నారు. రెండవ వారం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ, మండల స్థాయిలలో రైతు సేవా కేంద్రం పరిధిలో ఇంకా మిగిలిన వారు వెంటనే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ఈ అవగాహన కార్యక్రమాలను పండగ వాతావరణంను తలపించేలా ట్రాక్టర్లతో ర్యాలీ లను నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాలు పరిధిలో సచివాలయ ఛాంపియన్స్ సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై అవగాహనా కార్యక్రమాలు, ర్యాలీ లు నిర్వహించాలన్నారు. సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఎంఎస్ఎంఈ, వర్తకులు, వినియోగదారులతో అవగాహన కార్యక్రమాలను, ర్యాలీ లను నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లాపరిషత్ సీఈఓ శ్రీహరి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ప్రభృతులు పాల్గొన్నారు.

## నేడు పోడూరు మండల తెలుగుదేశం పార్టీ మండల కమిటీ,అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారోత్సవం

ముఖ్య అతిథులుగా మంత్రి రామానాయుడు, ఎమ్మెల్యే పితాని, మాజీ ఎమ్మెల్సీ అంగర హాజరు

పోడూరు ప్రజాభూమి ప్రతినిధి



పోడూరు మండల తెలుగుదేశం పార్టీ మండల కమిటీ,అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారోత్సవం నేడు పోడూరు గ్రామంలో మెయిన్ రోడ్డులోని కళ్యాణ మండపంలో సాయంత్రం మూడు గంటలకు జరగనుంది.ఈ కార్యక్రమానికి నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు,ఆచంట ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. పోడూరు మండలానికి చెందిన 16 గ్రామాలు ఇటు ఆచంట, అటు పాలకొల్లు నియోజకవర్గాల పరిధిలో ఉన్నాయి.చాలాకాలంగా ఉమ్మడి పార్టీ కార్యక్రమాలు జరగక స్తబ్దతగా ఉన్న తెలుగుదేశం పార్టీకి ఈకార్యక్రమం ఒక నూతన ఉత్తేజాన్ని ఇస్తుందని అంటున్నారు.ఈ నేపథ్యంలో కొత్తగా ఎంపిక కాబడిన కమిటీల ప్రమాణ స్వీకారోత్సవానికి భారీఎత్తున ఏర్పాట్లు సాగుతున్నాయి.

**మండల కమిటీ వివరాలు**: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రుద్రరాజు రమేష్ బాబు (పోడూరు), ప్రధాన కార్యదర్శిగా శీలం శ్రీనివాసరావు (వద్దిపర్రు), ఉపాధ్యక్షులుగా మీసాల సత్యనారాయణ (వేడంగి), ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా గుడాల శ్రీనివాసు (జిన్నూరు), కొండేటి నాగ వెంకట దుర్గాప్రసాద్ (వేడంగి)., గుబ్బల వెంకటేశ్వరరావు (కవిటం) అలాగే కార్యదర్శులుగా పీతల సాల్మన్ రాజు (పెనుమదం), తుమ్మూరి శివ ప్రసాద్ (పి. పోలవరం ), కుక్కల వెంకటేశ్వరరావు (పండితవిల్లూరు) కోశాధికారిగా కడలి సత్యనారాయణ (గుమ్మలూరు) మొత్తం పదిమందితో కూడిన కమిటీ ప్రమాణ స్వీకారం చేయనున్నది.

**అనుబంధ సంఘాల వివరాలు కమిటీ వివరాలు.**:మండల తెలుగు రైతు కమిటీ అధ్యక్షులుగా బొక్కా సూర్యనారాయణ (పోడూరు), మండల బీసీ సెల్ అధ్యక్షులుగా కుక్కల దుర్గారావు (గుమ్ములూరు ), మండల ఎస్సీ ఎల్ అధ్యక్షులుగా చొప్పల శ్రీనివాస్ (జిన్నూరు), మండల తెలుగు యువత అధ్యక్షులుగా జడ్డు సూర్యారావు (జిన్నూరు ), మండల తెలుగు మహిళా అధ్యక్షురాలుగా దొమ్మేటి పార్వతి (జిన్నూరు ) లు ప్రమాణ స్వీకారోత్సవం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఆచంట, పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన పార్టీ ప్రముఖులు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో కార్యకర్తలు హాజరు కానున్నారు.

## ఎ.ఎస్.డి.ఎస్ అధినేత గాంధిబాబు కు జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర 2025 అవార్డు



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

అల్లూరి జిల్లా విఆర్ పురం మండలంలోని రేఖపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ మరియు సాంఘిక అభివృద్ధి సంస్థ (ఎ.ఎస్.డి.ఎస్) రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే "స్వచ్ఛ ఆంధ్ర 2025" అవార్డు సాధించింది. ఈ విషయాన్ని సంస్థ వ్యవస్థాపకులు వి.గాంధీ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్టోబర్ 6 (సోమవారం)న స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో జిల్లా స్థాయిలో ఎ.ఎస్.డి.ఎస్ సంస్థకు అవార్డు లభించింది. ఈ సందర్భంగా గాంధీబాబు మాట్లాడుతూ ఈ అవార్డులు "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాల కింద శుభ్రత కార్యకలాపాల్లో విశేష ప్రతిభ కనబరిచిన సంస్థలు, వ్యక్తులను గుర్తించి ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ప్రజా ప్రదేశాల శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఆర్ ఆర్ ఆర్ (రెడ్యూస్, రీయుజ్, రీసైకిల్) విధానాల అమలులో సరికొత్త ప్రమాణాలు ఏర్పరచిన వారిని ఈ అవార్డులు గుర్తిస్తాయని చెప్పారు. 2025 సంవత్సరానికి గాను నిర్వహించిన రాష్ట్ర స్థాయి శుభ్రత సర్వే ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ 27 వరకు కొనసాగిందని, పరిశీలన అనంతరం తుది విజేతలను ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో తమ సంస్థకు అవార్డు దక్కడం ఎంతో ఆనందంగా ఉందని ఉండవల్లి గాంధీ బాబు పేర్కొన్నారు. ఇలాంటి అవార్డులు తమ బృందానికి మరింత ఉత్సాహం, నిబద్ధతను కలిగిస్తాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రామీణ సామాజిక - ఆర్థిక పరిస్థితుల్లో, గిరిజన ప్రాంతాల్లో వాణిజ్యం ప్రధానంగా కలపేతర అటవీ ఉత్పత్తులపైనే ఆధారపడి ఉంది. వ్యవసాయం కూడా గిరిజనేతర ఆధిపత్యంలో ఉండటంతో, స్థానిక గిరిజనులు అభివృద్ధి కార్యక్రమాలకు నిశ్శబ్ద ప్రేక్షకులుగా మారిన దురస్థితి నెలకొంది. ప్రజలలో అవగాహన లోపంతో పాటు, తాము పొందవలసిన సంక్షేమ ప్రయోజనాలు వేరే వర్గాల చేత దుర్వినియోగం అవుతుండటం వల్ల సామాజిక%-%వ్యవస్థాపక మార్పు అవసరం తీవ్రంగా అనిపించింది. ఈ నేపథ్యంలోని స్ఫూర్తితో ఏర్పడిన "వ్యవసాయ మరియు సాంఘిక అభివృద్ధి సంస్థ (ఏ. ఎస్. డి. ఎస్.)" పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, మరియు గ్రామ అభ్యుదయానికి ప్రధాన ప్రాధాన్యం ఇచ్చి ముందుకు సాగుతోంది. స్వచ్ ఆంధ్ర %-% స్వచ్ దివాస్ కింద స్వచ్ఛ %ఉ% గ్రీన్ మిషన్ ఏ. ఎస్. డి. ఎస్. సంస్థ "స్వచ్ ఆంధ్ర%-%స్వచ్ దివాస్" మిషన్ కింద నాలుగు మండలాలు వరరామా చంద్రపురం, యటపాక, కూనవరం, చింతూరు మండలాలు లోని ఎంచుకున్న గ్రామాలలో ఈ కార్యక్రమంను విజయవంతంగా అమలు చేసింది. ఈ కార్యక్రమం గ్రామాల్లో ప్రజల్లో సామూహిక బాధ్యత, పర్యావరణ శ్రద్ధ, మరియు ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడం పైన దృష్టి సారించింది. కార్యక్రమం నిర్వహణ మరియు భాగస్వామ్యం సంస్థ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి సంస్థలు, యువజన సమూహాలు, స్వయం సహాయక బృందాలు, గ్రామ పంచాయతీలు, మరియు స్థానిక నివాసితులు చురుకైన పాత్ర పోషించారు.

## గోదావరి భయంతో ఆలస్యమైన మిరప సాగు



ప్రజా భూమి కుకునూరు

కుక్కునూరు మండలంలో గోదావరి వరదల వల్ల మిరప మిరప నార్లు నాటడం ఆలస్యమయ్యాయి దేనితో రైతులలో ఒకవైపు పంట సమయానికి దిగుబడి వస్తదో రాదో అనే భయంతోనే మిరప తోట పంట సాగు మొదలుపెట్టారు ప్రతి ఏడాది మిరప సాగు అనేది ఆగస్టు నుండి మిరపవేతలు వేయవలసి ఉండగా ఈ ఏడాది జులై నెల నుండి వర్షాలు వరదలు తగ్గకుండా ఉండటంతో పంట పొలాలను గోదావరి వరద ముంపుతో పొలాలు మునిగిపోయి ఉండడంతో ఈ రెండు రోజుల్లో గోదావరి వరద తగ్గు మొఖం పట్టడంతో తగ్గుముఖం పట్టిన పంట పొలాలను రైతులు ఆలస్యమైన పర్లేదు అనుకుని సాగు చేయటానికి ముందుకొచ్చి నేటి నుండి సాగులు ముమ్మరం చేశారు మిరప నార్లు నాటడం రెండు నెలలు ఆలస్యమైన మిర్చి పంటపైనే ఆధారపడిన రైతాంగం తప్పన పరిస్థితులలో మిర్చి పంటనే కొనసాగిస్తున్నారు గత మూడు సంవత్సరాలగా ఈ పంటపై భారీ నష్టాలు వాటిలిన ఈ సంవత్సరమైనా నష్టాలను అధిగమించి లాభాలు పొందాలని ఉద్దేశంతో పంట సాగు ముమ్మరం చేస్తున్నారు ఈ మిర్చి పంటకు వాతావరణం అనుకూలిస్తేనే అనుకున్న రీతిలో పంట దిగుబడి వస్తుంది ఈ మండలంలో ఎక్కువశాతం మిర్చి పంటపై ఆధారపడి రైతులే ఎక్కువ మంది ఉన్నారు ఒకసారి గోదారి వరదలకు నష్టపోయిన రైతులు మరల పంట సాగును కొనసాగిస్తూ రైతు భయాందోళనతో బతకవలసిన దుస్థితి నెలకొంటుంది ఎందుకంటే ఏ సమయంలో వరదలు ఎలా ఉంటాయని తెలియని పరిస్థితి గోదావరి వస్తే భారీ ఎత్తున రైతుల నష్టపోవలసిన దుస్థితిని ఉంటుంది ఇప్పటికీ కొంత గోదావరి పరిహార ప్రాంతం గోదావరి వరద క మ్ముకొని ఉన్నప్పటికీ వరద ముంపు లేని ప్రాంతం వరకు మిరప నార్లు నాటుతున్నారు ఈ మండలంలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుంది పంట చేతికి వచ్చేంతవరకు చెప్పలేని పరిస్థితిలో రైతులు కొట్టుమిట్టాడవలసిన పరిస్థితి ఉంటుంది రైతులు అప్పులు చేసి పూర్తిగా పంటలపైనే వారి జీవితాలు ఆధారపడి ఉంటాయి ఇదిలా ఉండగా ఈ ప్రాంతమంతా పోలవరం ముంపు ప్రాంతం కావడంతో ఈ మండల రైతుల భవిష్యత్తు అంధకారంగా నిలుస్తుంది

## ఘనంగా పిఠాపురంలో మహారాజా సూర్యారావు బహుదూర్ వారి 140 వ జయంతి



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోస్థానిక శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం నందు పిఠాపురం మహారాజా సూర్యారావు బహుదూర్ వారి 140 వ జయంతి సందర్భంగారాజావారి చిత్రపటానికి విశ్రాంత మునిసిపల్ కమీషనర్ వెన్నపు చక్రధరరావు పూలమాల వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా పిఠాపురం మహారాజా కాకినాడ జిల్లా సాధన సమితి సభ్యులు భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించి, మహారాజా వారు కాకినాడ జిల్లాకు చేసిన సేవలను గుర్తు చేస్తూ, విద్యా, వైద్య, సాహితీ రంగాలకు వారు చేసిన ధాత్రుత్వాన్ని గురించి తెలిపే కరపత్రాన్ని విడుదల చేశారు.భవిష్యత్ కార్యాచరణ కాకినాడ జిల్లా ప్రముఖులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం చేయడం జరుగుతుంది అని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కొండేపూడి శంకరరావు, పెమ్మరాజు సత్య రామచంద్రరావు, అల్లవరపు నగేష్, మధు, కాగిత నాగేశ్వరావు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## వరదకు పంటలు నష్ట పోయిన రైతులను ఆదుకోండి (సిపియం)

ప్రజాభూమి, వి.ఆర్.పురం

ఇటీవల వరుసగా వచ్చినటువంటి గోదావరి శబరి నదుల వరదల వల్ల పంటచేలు మునిగి పోయి నష్టపోయిన రైతాంగానికి, పంట నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ బృందం డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, పులి సంతోష్ కుమార్, ఎంపీపీ కారం లక్ష్మి ఆధ్వర్యంలో సిపిఎం బృందం మండల పరిధిలోని తోటపల్లి గ్రామాన్ని సోమవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు ఇటీవల వచ్చిన వరదల వల్ల పంటలన్నీ మునిగి తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం ద్వారా మమ్మల్ని ఆదుకోవాలని కోరగా, స్పందించిన పార్టీ బృందం పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలించారు. గత రెండు నెలలుగా విడతలవారీగా గోదావరి వరదలు మండలాన్ని అతలాకుతలం చేశాయని, ఇప్పటికే వ్యవసాయ సీజన్ దాటిపోయే పరిస్థితి వచ్చిందని వేసిన పంటలను గోదావరి వరద రూపంలో నష్టపరిచిందని అన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి మండలంలో జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులందరికీ నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కోరారు. పంట నష్టపోయిన వారందరికీ ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలు సరఫరా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామమూర్తి, కారం సుందరయ్య, కమ్మచిచ్చు సత్యనారాయణ, కుంజా కన్నయ్య, కురసం శ్రీను, గ్రామస్తులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు తక్షణ సాయం, నిత్యావసరాలు అందించాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

ఈ ఏడాది పలుమార్లు వచ్చిన వరదలకు విలీన మండలాల లోతట్టు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురియవుతున్నారనీ, వరద బాధితులకు తక్షణ సహాయంగా 3000 రూపాయలు మండల యూనిట్గా సహాయం అందించాలని, బియ్యం, నిత్యవసరాలు ఇవ్వాలని కోరుతూ బిజెపి చింతూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య సోమవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని చింతూరు ఐటిడిఏ పీవో శు భమ్ నొక్వాల్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు (మాజీ మండల అధ్యక్షులు) డి వి ఎస్ రమణ రెడ్డి ( చిట్టిబాబు ), వి ఆర్ పురం మండల ప్రధాన కార్యదర్శి విక రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఐసీసీఎస్టీడబ్ల్యూఈ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీగా బుక్కే విజయ్ కుమార్ నాయక్ నియామకం

### గిరిజన మహిళలను వ్యాపారవేత్తగా తీర్చిదిద్దుతా

ప్రజాభూమి, జీలుగుమిల్లి



వ్యాపారవేత్త బుక్కే విజయ్ కుమార్ నాయక్ ఐసీసీఎస్టీడబ్ల్యూఈ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీగా నియామకం. పోలవరంలోని చేగొండపల్లి కి చెందిన వ్యాపారవేత్త బుక్కే విజయ్ కుమార్ నాయక్ ని ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఫర్ ఎస్సీ, ఎస్ టి మరియు ఉమెన్ ఎంటర్ప్రెనేర్స్ ఫర్ ఆంధ్ర ప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి జనరల్ సెక్రెటరీగా సౌత్ ఇండియన్ కోఆర్డినేటర్ ఆదినారాయణ ను నియమించారు. దీనిలో భాగంగా, ఈ బాధ్యతను తనకు అప్పజెప్పినందుకు విజయ్ కుమార్ సౌత్ ఇండియా కమిటీ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మరియు ఆంధ్రప్రదేశ్లోని ఎస్టీ, ఎస్సీ మరియు మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి. నా వంతు సహాయ సహకారాలు ఎస్టీ, ఎస్సీ మరియు మహిళలల ఎదుగుదలకు కృషి చేస్తానని బుక్కే విజయ్ కుమార్ నాయక్ తెలియజేశారు

## చలో విజయవాడకు వివిధ మార్గాల్లో వెళ్తున్న ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



గత పాలకుల వల్ల నిర్లక్ష్యానికి గురై అనేక ఆటుపోట్లు తిని అన్న ఉపాధ్యాయ సంఘాలకు ప్రస్తుత ప్రభుత్వం పుండు మీద కారం జల్లినట్లు ఉంది. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 మాసాలు పూర్తయిన ఇంతవరకు ఉపాధ్యాయ సంఘాల ను పట్టించుకున్న పాపాన పోలేదని సంఘాల నేతలు ఉపాధ్యాయులలో గూడు కట్టుకుని ఉంది. తమ నిరసనను తెలియజేయడం కోసం ఉపాధ్యాయ సంఘాలు విజయవాడ పరిసర ప్రాంతాలలో ఉపాధ్యాయులను తీసుకువచ్చి ఉంచింది ఇప్పటికే. ఈ నేపథ్యంలో జరిగే చలో విజయవాడ విజయవంతం చేసి ఈ ప్రభుత్వానికి ఒక గుణపాఠం చెప్పే విధంగా ప్రణాళికలను రచిస్తుంది. టి ఏ లు లేవు డిఏలు లేవు ఎల్వన్సిస్ లేవు, ఏంది ఈ పరిపాలన అంటూ దిక్కులు మారుమ్రగేలాగా నినాదాలు చేయడానికి సమాయత్తమవుతున్నారు. ఏది ఏమైనా విజయవాడ సభను జయప్రదం చేయడం కోసం ఉపాధ్యాయ సంఘాలు నడుము బిగించాయి. ఇప్పటికీ విజయవాడ పరిసర ప్రాంతంలో ఆకాం వేశారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడవలసింది.

## మానసిక ఆరోగ్యంతోనే నాణ్యమైన విద్య- సుధీర్

ప్రజాభూమి, కామవరపుకోట



వరల్డ్ మెంటల్ హెల్త్ వీక్ లో భాగంగా ఈస్ట్ ఏడవల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో సమగ్ర శిక్ష అభియాన్ నుంచి జిల్లా మానసిక కౌన్సెలర్ ఎమ్. సుధీర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలని, మానసిక ఆరోగ్యంతోనే నాణ్యమైన విద్య సాధ్యం అన్నారు.పాఠశాలలో ఉపాధ్యాయుల నుంచి కొత్త కొత్త విషయాలు నేర్చుకోవాలని, నాణ్యమైన ఆహారం తీసుకోవాలని, ఎమోషన్స్ అదుపులో ఉంచుకుంటూ సత్ప్రవర్తన అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగం, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న ఎస్ఎస్ఏ మరి కొన్ని కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.పిజీఆర్ఎస్ లో248 అర్జీలు...

### అర్జీలు పరిష్కార తీరు పారదర్శకంగా, నాణ్యతతో ఉండాలి...కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవచూపాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డీఆర్డీఏ పీడీ ఆర్.విజయ రాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, సర్వే ఏడి అన్సారీ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, ఆయా శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సరళిపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు క్షేత్ర స్థాయిలోనే పరిష్కార మార్గాలు చూపించి అర్జీలు రీఓపెన్కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు.సోమవారం జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలోసోమవారం జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో 248 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేటు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఉత్తమ అంగన్వాడిగా కొవ్వలి అంగన్వాడి కేంద్రం ఎంపిక

దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:



కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉత్తమ అంగన్వాడి కేంద్రంగా దెందులూరు మండలం కొవ్వలి కోడ్ నెంబర్ 159 నీ ప్రభుత్వం ఎంపిక చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్లాస్టిక్ రహితంగా, పరిశుభ్రంగా ఉంచుతూ తడి చెత్తా, పోడి చెత్తా లను వేరువేరుగా ఉంచడంతో వంటశాలను మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచినందుకు గాను ఈ అవార్డును ప్రభుత్వం అందించిందని పెదపాడు సిడిపిఓ పోతునూరు సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవి కొవ్వలి అంగన్వాడి టీచర్ దేవి తెలిపారు.

## నావి ఆయుధ డిపో తక్షణమే నిలుపుదల చేయాలి

### రెండు పంటలు పండే భూముల్లో ఆయుధ నావీ డిపో నిర్మాణం చేయొద్దు

ట్రైకర్ చైర్మన్ ను నిలదీసిన గిరిజన సంఘాలు.బండిపై ఊడయాయించిన శ్రీనివాస్.
మా గ్రామాలలో తిరగలేవు అంటూ శ్రీనివాస్ కు హెచ్చరిక.

ప్రజాభూమి, జీలుగుమిల్లి





ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు మోదేలు గ్రామ పర్యటన సందర్భంగా రావటం జరిగింది. బుట్టాయిగూడెం శివాలయం వద్ద నావి ఆయుధ డిపో వ్యతిరేక పోరాట కమిటీ స్వాగతం పలికారు. వంకవారిగూడెం పంచాయతీలో ఐదు గ్రామాలకు నిర్మాణం చేస్తామన్న నావి ఆయుధ డిపోను ఆ ప్రాంతం నుంచి తరలించాలని కమిషన్ సభ్యులకి విన్నవించడం జరిగింది. మూడుసార్లు గ్రామ సభ తీర్మానాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని. ఈ డిపో వల్ల రెండు పంటలు పండే భూములు గిరిజనులు కోల్పోవాల్సి వస్తుందని. ఎటువంటి పంటలు పండని భూముల్లో ఈ ఆయుధ నాది డిపో నిర్మాణం చేయాలని కోరి ఉన్నారు. ప్రజలు వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదని వారన్నారు. ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ. సదరు విషయాలపై రేపు రివ్యూ సమావేశం జరుగుతుందని అక్కడ కూడా మీరు వచ్చి మీ ఇబ్బందులు తెలియజేస్తే అధికారులకు చెప్తామని అన్నారు. ఆయుధ డిపో ప్రజా వ్యతిరేకం ఉంటే నిర్మాణం చేయబోమని వారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సేకరిస్తున్న భూములు అత్యధికం ప్రజా అభిప్రాయం లేకుండా జరుగుతున్నాయని. పీసా గ్రామసభలు అనుమతులు లేకుండా ఈ భూ సేకరణ జరుగుతుందని. గిరిజనులో సాగులో ఉన్న భూమిని సేకరిస్తున్నారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోని నావి ఆయుధ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు మరియు వామపక్షనాయకులు తెల్లం దుర్గారావు, తెల్లం రామకృష్ణ, కారం ధారయ్య,పొట్ట వెంకటేశ్వరరావు, తెల్లం శంకరుడు, మహిళ నాయకులు నాయకులు ఉన్నారు. ఇదే విధంగా ముందుకు కొనసాగినట్లయితే మా గ్రామాలలో మీరు పర్యటించలేరని, మీరు గిరిజన కుటుంబం అయ్యి ఉండి, గిరిజనులకు ద్రోహం చేయడానికి చూస్తున్నారని ఆరోపించారు. దీంతో ట్రైకర్ చైర్మన్ వాళ్లను తప్పించుకుంటూ మోటార్ సైకిల్ పైన ఉడయించారు. ఏ విషయం చెప్పకుండానే ఎట్లా వెళ్తారు అంటూ మహిళా గిరిజనులు అడ్డం తిరగబోయారు. ఏది ఏమైనా నేవీ ఆయుధ డిపో ఏర్పాట్లు పైన సవాలక్ష ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్తుందో వేచి చూడవలసింది.

## ప్రజలకి దోమల నిర్మూలన పద్ధతులు వివరించాలి

### అసిస్టెంట్ మలేరియా అధికారి జి గోవిందరావు

ప్రజాభూమి పెదపాడు ప్రతినిధి



ప్రపంచంలో ఎక్కువ వ్యాధులు దోమలు కుట్టడం వల్ల సంక్రమిస్తున్నాయని అసిస్టెంట్ మలేరియా అధికారి జి గోవింద్ అన్నారు. ఏలూరు జిల్లా పెదపాడు మండలం వట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నర్సింగ్ విద్యార్థులకు పలు సూచన చేశారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు ప్రజలకు దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల, దోమల నిర్మూలన పద్ధతులు ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రజలకు వివరించాలని తెలిపారు.దోమల నిర్మూలన ప్రజలు సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. వట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సందర్శించి శిక్షణనిమిత్తం వచ్చిన బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులకు ట్రైనింగ్ ఆరోగ్య కార్యకర్తలకు కీటకాల ద్వారా వచ్చే వ్యాధులపై ముఖ్యంగా ప్రమాదకరమైన కీటకమైన దోమల ద్వారా వచ్చే వ్యాధులపై కల్పించారు. ప్రపంచంలో 3600 రకాల దోమలు ఉన్నాయని , కానీ వాటిలో 3 రకాల దోమలే చాలా ప్రమాదకరమని, ఆడ ఎడిస్ దోమ కుట్టడం వలన డెంగు, చికెన్ గునియా జ్వరాలు వస్తాయని ఆడ అనాపిలాస్ కుట్టడం వల్ల మలేరియా జ్వరం వస్తుందని ఆడ క్యూలెక్స్ దోమ వలన బోదకాలు,మెదడువాపు సంభవిస్తాయ తెలిపారు.ఎడీస్ దోమ అనాఫిలిస్ దోమ మంచి నీటి నిలవ ప్రాంతాలు లో పెరుగుతాయి అన్నారు. క్యూలెక్స్ దోమలు మురుగు నీరు నిల్వప్రాంతాలులో పెరుగుతాయని కాబట్టి ప్రజలు వారానికి ఒకసారి మంచినీరు నిల్వ ప్రాంతాలను తొట్టెలు డ్రమ్ములు ఓవర్ ట్యాంకులు వారానికి ఒకసారి కడిగి మూతలు పెట్టుకోవాలని సూచించారు.మురుగు కాలవలో వాడేసిన ఇంజన్ ఆయిల్ గాని ఎబేట్ ద్రావణం కాని పిచికారి చేయాలని ఫ్రైడేడ్రై డే కార్యక్రమం ఆచరించాలని డెంగ్యూ దోమ పగటి పూట కుడుతుందని, మిగతా దోమలు రాత్రిపూట కుడతాయని నర్సింగ్ విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు డెంగ్యూ జ్వరం లక్షణాలు, మలేరియా జ్వరం లక్షణాలు విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం కరపత్రాలు పంపిణీ చేసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మౌల్య, మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు, ఎల్టి రేవతి, ఎమ్మెల్యే హెచ్ పి , నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొమ్మారెడ్డి వారి సేవాగుణం ఎంతో అభినందనీయం

### దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్

దెందులూరు, ప్రజాభూమి ప్రతినిధి



"కొమ్మారెడ్డి" వారి సేవాగుణం ఎంతో అభినందనీయం అని, వారి తాత ముత్తాతల నుంచి వస్తున్న సేవ గుణాన్ని ఆదర్శంగా తీసుకుని సాటి మనుషులకు సాయం చేయటం కోసం, పోతునూరు గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడు ముందు ఉండే నిగర్వి, మానవతా మూర్తి కొమ్మారెడ్డి రాంబాబు అని, వారి సేవలను స్ఫూర్తిగా తీసుకుని మరెంతో మంది ప్రముఖులు ప్రభుత్వం చేపట్టిన P4 కార్యక్రమంలో భాగం అయ్యి సమాజ ప్రగతికి దోహదపడాలని కోరుతున్నాను అని , అదే విధంగా దెందులూరు మండలం లోని పోతునూరు గ్రామం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న గ్రామమని ఈ గ్రామం నుంచి పలువురు మంత్రులుగా ప్రజాప్రతినిధులుగా ఎన్నో కీలక బాధ్యతలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ,దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో కొమ్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీ. శే. కొమ్మారెడ్డి సదాశివరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు కొమ్మారెడ్డి రాంబాబు ఆర్థిక సహకారంతో రూ.50 లక్షల రూపాయలను వెచ్చించి పోతునూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మించిన అదనపు భవనం (మల్టీపర్పస్ హాల్) మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ లోని సైకిల్ స్టాండ్, సహా నూతనంగా ఏర్పాటు చేసిన పలు మౌలిక సదుపాయాలను కార్యక్రమ విశిష్ట అతిథి, స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి పట్టాభి తో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కార్యక్రమా విశిష్ట అతిథి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ "పోతునూరు గ్రామ అభివృద్ధిలో కొమ్మారెడ్డి వారి ముద్ర ఎప్పుడూ ఉంటుంది అని ఏ అంశం ఉన్నా కూడా దానికి అండగా ఉంటామంటూ తమ తాత ముత్తాతల నుంచి కూడా పోతునూరు గ్రామానికి తమ కుమార్ రెడ్డి కుటుంబం అన్ని విధాల అండగా నిలుస్తుందని రాబోయే రోజుల్లో కూడా అన్ని అండగా ఉంటామని కొమ్మారెడ్డి పట్టాభి తెలిపారు.అదేవిధంగా కొమ్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కార్యక్రమ దాత కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ సొంత గ్రామానికి సాయం చేయటం పెద్ద గొప్పగా తాము భావించటం లేదనీ, పోతునూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల్లో క్రీడలను ప్రోత్సహించే విధంగా స్కూల్ గ్రౌండ్లో షటిల్ కోర్టులు వంటివి డెవలప్ చేసి విద్యార్థుల్లోని క్రీడాలను ప్రోత్సహిస్తామని, తాము ఈఊరి నుంచి వెళ్ళి 50 ఏళ్లు అయినా కూడా మా సొంత వూరు ఇదే అని తెలిపారు.

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పోతునూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన అదనపు భవనం ద్వారా ఆసుపత్రిలో అదనపు బెడ్స్ వచ్చే అవకాశం ఉందని ఇది స్థానిక గ్రామ ప్రజల వైద్య సేవలకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అదేవిధంగా భవన నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన దాత కుమారుడు దాత రాంబాబు ఒక్క పోతునూరు గ్రామానికి సేవలు అందించడం కాకుండా ఎక్కడ ఎవరికి కష్టం ఉన్నా కూడా ప్రజలకు తమ చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలందిస్తూ అండగా నిలుస్తుంటారని వారి సేవా తత్వం ఎంతో అభినందనీయమని తెలిపారుఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దాత కొమ్మారెడ్డి రాంబాబు ని, వారి కుటుంబ సభ్యులను, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి ని, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని స్థానిక కూటమి నాయకులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పలు కార్పొరేషన్ లో డైరెక్టర్లు అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు అన్నసమారాధన వంటి సేవా కార్యక్రమాలు అభినందనీయం

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి




ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పన్న వీడులోని తాళ్లమూడిలో అభయాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 41 రోజులపాటు అయ్యప్ప భవాని దీక్షదారులకు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని దీక్ష దారులకు స్వయంగా ఎమ్మెల్యే ప్రభాకర్ భోజనాలను వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అయ్యప్ప భవానీ దీక్ష దారులకు తమ దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయం వద్ద తాను అధికారంలో ఉన్నా లేకున్నా కూడా దీక్షాకాలంలో ప్రతినిత్యం స్వాములకు, భవానీలకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా గ్రామాల్లో సైతం కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు ఈ విధంగా అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

### కోలాహాలంగా అమ్మవారి నిమజ్జనం

ప్రజాభూమి,జీలుగుమిల్లి



శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిగా అలంకరింపజేసి పూజలు నిర్వహించారు. జీలుగుమిల్లి మండలంలోని పాముల వారి గూడెంలో గల రామాలయంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల్లో పిన్నిమినేని శ్రీని వాసు లీలా కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం పజేశారు. పిన్నమ్మ నేని నాగేశ్వరరావు సత్యవతి దంపతులు అలంకరిం పజేశారు.అమ్మవారికి నవరాత్రులలో ఈమని కిషోర్, దత్త శర్మ ధూప దీప నైవేద్యం సమర్పించారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భజనలు కీర్తనలు , లలితా సహస్రనామాలు ఆలకింపజేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని తీన్మార్ డబ్బులతో వీధి వీధినా ఊరేగింపులు నిర్వహిం చారు. మహిళలు దర్శించుకొని స్వయంపాకం అందజేశారు. పలు వురు గణాచార్యులు పాల్గొన్నారు. పిల్లలు, మహిళా భక్తులలు పెద్దలతో కోలాహాలంగా అమ్మవారి నిమజ్జన కార్యక్రమం నిర్వహింప చేశారు.

## మద్దతు ధరల గ్యారెంటీ చట్టం రావాలి



జంగారెడ్డిగూడెం ప్రజాభూమి

స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు కల్పించాలని ఏపీ రైతు సంఘ జిల్లా కార్య దర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు జంగారెడ్డిగూడెంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఏపీ రైతు సంఘ మండల మహాసభ అధ్యక్షుడు బోడిక రామచంద్ర రావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు రైతాంగ సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు ఇలా చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని అంతేకాకుండా పంట నష్టపోతున్న రైతులు ఇబ్బందులు గురి కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు త్వరగా స్పందించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు

## రేషన్ డీలర్ పూర్ణిమ రాణి పార్థివ దేహానికి నివాళులర్పించిన తాసిల్దార్ సుమతి, పలువురు రేషన్ డీలర్లు



దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:

గంగన్నగూడెం గ్రామంలో రేషన్ డీలర్ పూర్ణిమ దేవి పార్థివ దేహానికి దెందులూరు తాసిల్దార్ బి సుమతి, సి ఎస్ డి టి టి,నాగరాజు, వీఆర్వో ప్రసాద్, దెందులూరు మండలం రేషన్ డీలర్లు, ఏలూరు జిల్లా అధ్యక్షులు తలారి రామకృష్ణ పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. డీలర్ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేశారు.

## శ్రీ గంగానమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్

దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:

శ్రీ గంగానమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుతున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. సోమవారం రాయన్నపాలెం లో గంగానమ్మ, పోతురాజు స్వామి, నాగేంద్ర స్వామి వార్ల విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం మరియు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో జరిగిన శ్రీ గంగానమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ రెండు ఆలయాల నిర్మాణానికి కృషిచేసిన కమిటీ సభ్యులకు, గ్రామ పెద్దలకు అభినందనలు తెలియజేస్తున్నానని, అలాగే గంగానమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఆలయంలోని అమ్మవార్లకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ను కమిటీ సభ్యులు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

మంగళవారం , 7 అక్టోబర్, 2025

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగరాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగత శివ
ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గవాయి పై సోమవారం జరిగిన దాడిని ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ (ఐలాజ్ )రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని (ఐలాజ్ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగత శివ ఒక ప్రకటన లో సోమవారం తీవ్రంగా ఖండించారు. సోమవారం ఉదయం ఒక కేసు విచారిస్తున్న సమయంలో ఒక న్యాయవాది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్.గవాయి పై షూ( బూటు )విసిరి దాడికి పాల్పడుతున్నారని గ్రహించి న భద్రత సిబ్బంది వెంటనే స్పందించి నిలువరించారాని అయన ఆ ప్రకటన లో వివరించారు. మన భారత దేశ సనాతన సంస్థకు ఎలాంటి అవమానం జరిగినా సహింసబోమని ఐలాజ్ పదేపదే నినదించి ఈ దాడికి పాల్పడడాన్ని ఐలాజ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ దాడి కుల , మతపరమైన దాడిగా ఐలాజ్ భావిస్తుంది. ఈ మొత్తం ఘటనపై సమగ్ర విచారణ చేయాలని, నిందితుడు, షూ విసిరిన దుండగుడి పై కఠినమైన చర్య తీసుకోవాలని ఐలాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగత శివ డిమాండ్ చేసారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా ధర్నాలకోట శ్రీను

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విస్తృత సమావేశం కార్యకర్తలతో నాయకులతో సోమవారం జరిగినది. ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్రమంత్రి యమ్.యమ్. పల్లం రాజు ఏపీ సి సి వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ జెడి శీలం హాజరైయ్యారు. ఈ సందర్భంగా జరిగిన నూతన జిల్లా కమిటీ కార్యవర్గ ఎన్నికలు నిర్వహించగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా సత్యనందరావు వైస్ ప్రెసిడెంట్ గా ధరణాల కోటశ్రీను ని నియమిస్తూ నియామక పత్రాన్ని మాజీ మంత్రి మంగపతి పల్లం రాజు చేతుల మీదుగా ధరణాల కోట శ్రీనుకి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన పల్లం రాజు కి మల్లిపూడి రాంబాబు కి జిల్లా అధ్యక్షులు సత్యానందరావు కి పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం

ప్రజా భూమి ప్రతినిధి
పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం స్థానిక ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ హై స్కూల్ నందు మోహన్ నగర్ తొమ్మిదవ సచివాలయం సిబ్బంది ఆద్వర్యం రాజ్ కుమార్ డేటా ఆపరేటర్, అడ్మిన్ రాఘవులు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అధ్యక్షతన సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ శ్రీ.రాయుడు శ్రీనుబాబు 10వ వార్డు కౌన్సిలర్ . అల్లావరపు.నగేశ్ ఎస్ ఎం సి సభ్యులు మరియు సూర్యరాయ గ్రంథాలయ చైర్మన్ శంకర్ రావు పాల్గొన్నారు అల్లవరపు నగేశ్ మాట్లాడుతూ సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ ప్రవేశ పెట్టడం ద్వారా పేద మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్ డి ఏ ప్రభుత్వం. తద్వారా ప్రతి కుటుంబానికి 15000/- రూపాయల వరకు టాక్స్ రూపంలో ఆదా అవుతుందని పేర్కొన్నారు కౌన్సిలర్ రాయుడు శ్రీను బాబు మాట్లాడుతూ సూపర్ జిఎస్ టి సూపర్ సేవింగ్స్ ద్వారా దేశవ్యాప్తంగా తక్కువ జి ఎస్ టి రేట్లు వర్తిస్తాయని, రోజు వారి ఉపయోగించే నిత్య అవసర వస్తువుల పై 0% లేదా 5% జి.ఎస్.టి ఇప్పుడు 2 పన్ను శ్లాబులు మాత్రమే దేశవ్యాప్తంగా ఉంటాయని మరియు 99% వస్తువులు మరియు సేవలు పన్ను రహితంగా ఉన్నాయని, లేదా 5% నుండి 18% జి.ఎస్.టి కలిగి ఉన్నాయని దీని వల్ల ప్రజలు కొనే నిత్యావసర వస్తువులు పై అధికంగా పన్ను రాయితీ లభిస్తుందని తెలియజేశారు. శంకర రావు మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు ఆహార పదార్థాలు ఎలెక్ట్రానిక్ వస్తువులపై అత్యధికముగా పన్ను రాయితీ రూపంలో ప్రజలకు డబ్బు ఆదా అవుతుందని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వ్యాపారులకు అత్యధికంగా అమ్మకాలు పెరుగుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఆర్ఆర్బీ హెచ్ ఆర్ హై స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ కొలమానాన్ని తెరపైకి తీసుకువచ్చిన ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం ప్రజా భూమి

రాష్ట్రంలోనే తొలిసారిగా అమలాపురం నియోజక వర్గంలో బ్రిటిష్ కొలమానాన్ని తెరపైకి తీసుకువచ్చిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు నడిపూడి నుండి చల్లపల్లి వరకు కాలువ పక్కన గల రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా సరిహద్దు రాళ్ళు ఏర్పాటు చేసే కార్యక్రమానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు బ్రిటిష్ కొలతలకు సర్వే రాళ్లు ఎస్ యానాం వరకు మొదటి విడత సర్వేఆక్ర మణలు దశలు వారీగా తొలగింపునడిపుడి నుంచి చల్లపల్లి వరకు తొలి విడత సర్వే రాళ్లను ఈరోజు వేయడం ప్రారంభించారు. శాసనసభ్యులతో పాటు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జె సి నిషాంతి, అర్డీఓ మాధవి ల సమక్షంలో ఈ రాయిలు పాతడం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దీన్ని ఆదర్శంగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రస్తుతం తాము సర్వే చేసి స్థల నిర్ధారణ చేస్తున్నామని అవసరాలకు అనుగు ణంగా ఆక్రమణలు తొలగించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. కాలువ వెంబడి ఉన్న ఆక్రమణలు గుర్తించి వాటిపై త్వరలో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. నడిపూడి కొత్త వంతెన నుంచి నల్లవంతెన వరకు 20 అడుగుల రోడ్డు వెడల్పు చేస్తామని ఆనందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అశోక ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వ హక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయలక్ష్మి బాబ్జి, చొల్లంగి సాయి బాబు, కంచిపల్లి అబ్బులు, లింగోలు పండు, నల్లా వెంకటేశ్వరరావు, బోనం సత్తిబాబు పాల్గొన్నారు.



## వన్య ప్రాణుల వారోత్సవాల సందర్భంగా ఏలేసు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

### భారతదేశంలోని వృక్షజాలన్నీ జంతుజాలాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత...

### ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.సునీత



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం నందు అటవీ శాఖ మరియు ఎన్ఎస్ఎస్ అద్వర్యంలో వన్య ప్రాణుల వారోత్సవంలో (అక్టోబర్ 2-8 ) భాగంగా కళాశాలలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత హాజరై విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలోని వృక్షజాలం, జంతుజాలాన్ని రక్షించడం, పరిరక్షించడంపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశ్య మని భూమి పై మానవ జాతి సుఖ సంతోశాలతో జీవించాలంటే మనతో పాటు అన్నీ జీవజాతులు జీవించాలని కోరారు. పోచింగ్, బయోపైరసీ, అడవి ఉత్పత్తుల అక్రమ వ్యాపారం వంటివి జీవి జాతుల క్షీనతకు కారణమవుతున్నాయని వాటిని అరికట్టే ప్రయత్నంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు నాటితే అన్నీ జీవజాతులకు ఆహారం సరఫరా చేసినట్టేనని తెలియజేశారు.ఎట్టి పరిస్థితులలోనూ వన్యప్రాణులకు అపకారం తలపెట్టవద్దని విద్యార్దులకు చూసించారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎం. జాన్ మాట్లాడుతూ అక్కడైనా జంతువులకు హాని తలపెట్టినట్లైతే వెంటనే సంభందిత అటవీ శాఖ అదికారులకు సమాచారం ఇవ్వాలని అది మన భాద్యతగా భావించి జీవరాశుల మనుగడకు బాటలు వేయాలని కోరారు. వన్యప్రాణుల సంరక్షణ అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన కిలాడి అఖిల మరియు పెద్ద దుర్గా కు ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ
కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డా. ప్రయాగ మూర్తి ప్రగడ అధ్యాపకులు కె సురేశ్ , డా. మదీనా, డా. శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, వీరభద్ర రావు, డా. బంగార్రాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ అటవీ శాఖ సిబ్బంది మీనాక్షి , కె అప్పలకొండ కె శ్రీనివాస రావు , శేఖర్ బాబు కె. శివ అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , పెద్ద సంఖ్యలో విద్యార్ధిని విద్యార్దులు పాల్గొన్నారు.

## జగన్నాధపురంలోమినీ గోకులం షెడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్



ప్రజాభూమి ప్రతినిధి. జగ్గంపేట.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టింది అని జగ్గంపేటఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భారత్ బాబు తో కలిసి గోకవరం మండలం కామరాజుపేట పంచాయతీ పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో పిల్లి సత్యనారాయణ ఇంటి వద్ద గోకులం షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పాడి రైతుకు మినీ గోకులం షెడ్ల మంజూరు చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లాలో అన్ని నియోజకవర్గాల కన్నా జగ్గంపేట నియోజకవర్గం ఎక్కువ కేటాయింపులు తీసుకురావడం జరిగింది అని అన్నారు. గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించింది అని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వాటికిపూర్వవైభవంతెచ్చిందని అన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతికల్పిస్తూ,పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పశు వుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. ఇటీవల పశు సంవర్ధకశాఖ అధికారులు గోకులం ఎంపిక ప్రక్రియకు చర్యలు చేపట్టడంతో పశుపోషకుల్లో ఆనందం వ్యక్తమవుతోంది అని ఎమ్మెల్సీ రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఉపాధి ఏపీఓ, కూటమి నాయకులు, అధికారులు, ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట.



స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామానికి చెందినకీర్తిశేషు స్వర్గీయ ముంద్రు అప్పారావు మంగయ్యమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు ముంద్రు కృష్ణారావు(ఎర్రబాబు) ముంద్రు జానకి రామారావు ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ముంద్రు ఎర్రబాబు, జానకి రామారావు ల ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వఅన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వీరబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, క్లస్టర్ ఇంచార్జి పైడిపాల సూరిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, తూము కుమార్, భూపాలపట్నం ప్రసాద్, పాంద్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, రాయి సాయి, దాపర్తి సీతారామయ్య, వెలిశెట్టి శ్రీను, ముంద్రు శ్రీనివాసరావు, సాయిరాం శ్రీను పాల్గొన్నారు

## జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేవరకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి - వంగా గీతా విశ్వనాథ్

### - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సెక్రటరీగా గండేపల్లి



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక రాజు గారి కోట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి వంగా గీత మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసేవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, పిఠాపురం నియోజకవర్గంలో రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడం ఖాయమని పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్ మరియు పిఠాపురం మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సెక్రెటరీ గండేపల్లి బాబి పేర్కొన్నారు. రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సెక్రటరీగా సీనియర్ రాజకీయ నాయకుడు, పిఠాపురం మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గండేపల్లి రామారావు బాబీని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నియమించారు. ఈ మేరకు పిఠాపురం మహారాజా కోట ఆవరణలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో గండేపల్లి రామారావు బాబీకి అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు పిఠాపురం పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల మాధవరావు అధ్యక్షత వహించగా పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గం నలుమూలల నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి గండేపల్లి బాబీని అభినందించారు. ఈ సందర్భంగా వంగా గీత విశ్వనాథ్ చేతుల మీదుగా గండేపల్లి బాబీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గండేపల్లి బాబీ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, వంగా గీతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం గండేపల్లి బాబి వంగా గీతా విశ్వనాథ్ మీడియాతో మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను పదవులు ఇచ్చి గుర్తింపు ఇచ్చే పార్టీ ఏదైనా ఉందంటే అది వైఎస్సార్సీపీ పార్టీ అని, అటువంటి పార్టీలో నాకు ఇటువంటి ప్రముఖ స్థానం కల్పించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపి పట్టణ నాయకులు, గ్రామీణ నాయకులు మరియు వివిధ పదవుల్లో ఉన్న వైఎస్ఆర్సిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా పాలిక నరసింహమూర్తి




ప్రజాభూమి గండేపల్లి .

మూర్తి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు చేతుల మీదుగా నరసింహమూర్తిని ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా 26 జిల్లాల నుంచి వచ్చిన కరస్పాండెంట్ లందరికీ రాష్ట్ర కమిటీ ఘన స్వాగతం పలికారు జిల్లా అధ్యక్షులు కొత్తగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర కమిటీ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా శ్రీ గీతం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ బి ఎస్ పి చౌదరి నీ ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ అప్సాభివృద్ధికి కృషి చేస్తాన సంఘంలో ఏ సభ్యుడికి కష్టం వచ్చినా వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ప్రైవేట్ స్కూల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు తనని ఈ పదవికి ఎంపిక చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు మాజీ రాష్ట్ర అధ్యక్షులు సుందర రామశర్మ రాష్ట్ర నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసినఎమ్మెల్యే ఆనందరావు



అమలాపురం ప్రజాభూమి

అమలాపురం టిఎన్టియుసి ఆధ్వర్యంలో ఆటోవాలాకు 15 వేల రూపాయలు అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అమలాపురం గడియార స్తంభం సెంటర్లో పాలాభిషేకం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనంద రావు ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి ,అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జీ, నల్లా స్వామి, కంచిపల్లి అబ్బులు బోనం సత్తిబాబు కంచిపల్లి అబ్బులు. బొర్రా ఈశ్వరరావు, కుసుమ సూర్య మోహన్, వలవల శివ రావు, పట్నాల రమణ, బొర్రా వెంకటేశ్వరరావు, నల్లా చిట్టి, పుల్లయ్య నాయుడు, పలువురు నేతలు పాల్గొన్నారు.

## పిఠాపురం మహారాజ కుమారుడు రాజ బహుదూర్ రామరత్నం ఆవేదన

### ఆదిత్య అధినేత శేషారెడ్డి వల్ల నాకు ప్రాణహాని ఉందన్న రామరత్నం




ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో స్థానిక రాజుగారి కోటలో రాజు నివాసంలో ప్రెస్ మీట్లో లో రాజా ఆస్తులు అన్యాక్రాంతం పంపినాయని రాజా ఆస్తులను పరిరక్షించడం కోసమే ఈ మహల్ లో ఉన్నామని రాజ బహుదూర్ రామరత్నం అన్నారు. ఆయన మాట్లాడుతూ పిఠాపురం రాజా ఆస్తులు ఎప్పుడూ కూడా దానధర్మాలు చేయడం తప్ప వ్యాపారాలు చేయడానికి ఎప్పుడూ కూడా వెళ్లలేదని కొందరు పిఠాపురం సంస్థానాన్ని కనుమరుగు చేయటానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారని కోర్టు స్టేయార్డ్ ఇచ్చిన సరే కనీసం స్పందన కూడా లేదని వయోవృద్ధంతో బాధపడుతున్న నాపై హత్య చేయటానికి కూడా ప్రయత్నించారని దానిపై గత ప్రభుత్వంలో పోలీసులను ఆశ్రయించిగా పోలీసులు కూడా సరిగ్గా స్పందించలేదని తర్వాత ప్రస్తుతం ఉన్న సి ఏ శ్రీనివాస్ ఎస్ ఐ మణికుమార్ లు వాస్తవాలపై విచారణ చేసి పై అధికారులకు పంపించి వాస్తవాలు తెలియజేశారని వారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఆదిత్య విద్యాసంస్థల అధినేత రెండు ఎకరాల భూమి లీజుకి అడిగి మూడు సంవత్సరాలని చెప్పి రెండు ఎకరాలు రెండు ఎకరాలు విడివిడిగా డాక్యుమెంట్ చేసి మూడు సంవత్సరాల 30 సంవత్సరాలుగా మార్చి తప్పుడు రిజిస్టర్ చేయడం జరిగింది వారి చేసిన తప్పులపై కోర్టులో నివేదించడం జరిగిందని వారు స్టే ఆర్డర్ ఇచ్చిన కనీసం స్పందన కూడా లేదని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది వంటరినైపోయానని ఎవరు సహకరిస్తాలేదేమి పిఠాపురం ప్రజలు ప్రతి ఒక్కరు కూడా ఇక్కడ జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఒక్కరు గ్రహించాలని నాపై తప్పుడు ప్రచారాలు చేస్తూ మతము కులము జాతి చూడకుండా ముందుకు సాగిన పిఠాపురం సంస్థానం తప్పుడు ప్రచారాలు చేస్తూ మతాలను అంటగట్టడం చేయటం వల్ల చాలా ఇబ్బంది పడ్డానని పిఠాపురం ప్రజలకు విన్నవించుకుండేది ఏమిటంటే పిఠాపురం రాజా గారి ఆస్థానంలో కట్టే వాటికి ఉచితంగా విద్యను అందిస్తారా వ్యాపారం చేసుకోవడానికి రాజా భూమిలే కావాలా అని ప్రశ్నించారు.

ఎన్నో విద్యాసంస్థలను ఎన్నో దానధర్మాలు చేసిన పిఠాపురం సంస్థానం పైన కొన్ని దుష్టశక్తులు వచ్చి పిఠాపురం సంస్థానం లేకుండా చేయటానికి చేస్తున్నారని నా పిఏగా చెప్పుకుంటూ తిరుగుతున్న వ్యక్తి మోసం చేసి ఆదిత్య విద్యాసంస్థ అధినేత శేషారెడ్డిని వాటిలోకి ప్రవేశించేలాగా చేశారు దీనిపై పిఠాపురం ప్రజలు ప్రతి ఒక్కరు కూడా గుర్తెరిగి న్యాయవేపు నిలబెడతారని కోరుకుంటున్నాను అని అన్నారు.

## బోధనతోపాటు క్రమశిక్షణ అవసరం

### ఉపాధ్యాయ శిక్షణలో ఎస్ సి ఆర్ టి డాక్టర్ వెంకటేశ్వరరావు.



ప్రజా భూమి,హిందూపురం ప్రతినిధి: విద్యా బోధనలతో పాటు క్రమశిక్షణ, సంస్కృతి ,సాంప్రదాయాలు ఎంతో ముఖ్యమని నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు ఎస్సీఆర్టీ పరిశీలకులు డాక్టర్ వెంకటేశ్వరరావు సూచించారు. గత మూడు రోజులుగా హిందూపురం సమీపంలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న శిక్షణా తరగతులను నిర్దేశించి ఆయన మాట్లాడారు. కాలానుగుణంగా విద్యాబోధన ఉపాధ్యాయులు అలవర్చుకోవాలని ప్రధానంగా క్షేత్రస్థాయిలో విద్యార్థుల కనుగుణంగా పాఠ్యాంశాలను నేర్పించాలన్నారు. అదేవిధంగా బోధనతోపాటు సాంస్కృతిక సాంప్రదాయాలను అలవర్చుకోవాలన్నారు. ఇదే తరహాలో విద్యార్థులకు కూడా విద్యార్థులకు కూడా బోధించాలన్నారు. దీనికి తోడు సాంఘిక సంక్షేమానికి సమాజ శ్రేయస్సుకు నూతన ఉపాధ్యాయులు దోహదపడాలని సూచించారు. తమ నడవడిక ద్వారా విద్యార్థులకు కూడా అదే తరహాలో వ్యవహరిస్తానన్నారు. అందువల్ల ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో అందుకు అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరి ముఖ్యంగా ఆహారం నీరు గాలి వంటి విషయాలు పై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది అన్నారు. నూతన ఉపాధ్యాయులకు గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో తోడ్పాటు నిస్తోందన్నారు. ఈ శిక్షణలో ఎంఈఓలు గంగప్ప, శేషాచలం, లక్ష్మీదేవి, ఎస్ ఆర్ బాబా, భారత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలయేసు విద్యార్థికి ల్యాప్ టాప్ బహూకరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో గత విద్యా సంవత్సరం ఫలితాల్లో బాల యేసు జూనియర్ కళాశాలకు చెందిన సీమ సాదియా 1000కు గాను 988 మార్కులు సాధించింది. రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన ఆ విద్యార్థినికి ప్రోత్సాహం కింద ల్యాప్ టాప్ అందజేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ యం.బలరామి రెడ్డి, ప్రిన్సిపాల్ యం.శౌరి రెడ్డి ల్యాప్ టాప్ ను బహుమతిగా అందజేసి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించి బాల యేసు కళాశాల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయడం పట్ల విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా బలరామి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో హిందూపురం పట్టణానికి, కళాశాలకు మంచి పేరును తెచ్చే అత్యుత్తమ మార్కులు సాధించిన సీమా సాదియాను ప్రతి విద్యార్థి స్పూర్తిగా తీసుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు ఆనందాన్ని అందించాలని సూచించారు. చదువుకు మించిన ధనం ఏదీ లేదన్నారు. ప్రిన్సిపాల్ శౌరి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులకు ల్యాప్ టాప్, ఇతర బహుమతులను, వారి తల్లిదండ్రులను సన్మానించే కార్యక్రమాన్ని ప్రతి యేటా నిర్వహిస్తూ, విద్యార్థుల్లో చదువుపై ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తున్నామని తెలిపారు. సీమ సాదియా కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతిభా అవార్డు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కిరికెరలో చోరీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని కిరికిరిలో నివాసం ఉంటున్న ఎడ్విన్ అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగింది. దసరా సెలవుల నిమిత్తం బంధువుల ఇంటికి వెళ్లిన ఎడ్విన్ కుటుంబం సోమవారం ఇంటికి రాగా చోరీ జరిగినట్లు గుర్తించారు. ఇంట్లో ఉన్న 13 గ్రాముల బంగారు, 10 తులాల వెండిని గుర్తుతెలియని దుండగులు దోచుకెళ్లారు. ఈ విషయాన్ని బాధితుడు హిందూపురం రూరల్ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హిందూపురం మండల ఎంపీడీఓ గా ఆనంద ప్రసాద్




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఆనంద ప్రసాద్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంపీడీఓ సరస్వతి పదోన్నతి పై కడప జిల్లాకు వెళ్లారు. రొద్దం మండలం ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తున్న ఆనంద ప్రసాద్ ప్రభుత్వం హిందూపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమించింది. బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఆనంద్ ప్రసాద్ మాట్లాడుతూ, అందరి సహకారంతో మండల ప్రజలందరికీ శక్తి వంచన లేకుండా తన వంతు సేవలను అందిస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ కు డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్, పలువురు పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి వద్ద 103వ అన్నదానం

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 103వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుంది శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 103వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగుతున్నదనీ ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబులేసు, ఎంవి సుబ్బయ్య,కె .రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.



## భూసేకరణకు నిరసనగా రోడ్డెక్కిన రైతులు

### -1118 మంది రైతుల నుండి భూసేకరణకు రంగం సిద్ధం
### -సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి
### -రైతులతో కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామంటున్న రైతు సంఘం నేతలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వేలాది రైతు కుటుంబాల నుండి కూటమి ప్రభుత్వం బలవంతంగా భూసేకరణకు పాల్పడడం తగదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. బలవంతపు భూసేకరణను నిరసిస్తూ సోమవారం ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. హిందూపురం రూరల్ మండలం మలగూరు రెవెన్యూ రెవెన్యూ పొలం పరిధిలో ఉన్న మలగూరు, చలివెందుల, రాచపల్లి, లేపాక్షి మండలం కొండూరు, సోమందేపల్లి మండలం నడింపల్లి తదితర గ్రామాల పరిధిలో దాదాపు 1118 మంది రైతులకు చెందిన 2191 ఎకరాల భూమిని భూ సేకరణ చట్టం ద్వారా సేకరించాలని అధికారుల చర్యలు తీసుకున్నారు. అయితే ఈ భూమిని ఎందుకోసం సేకరిస్తున్నారు, ఎవరి కోసం సేకరిస్తున్నారన్న విషయాలను భూసేకరణ చట్టం అనుసరించి రెవెన్యూ అధికారులు గ్రామాల్లో గ్రామ సభలను ఏర్పాటు చేసి రైతులకు వివరించాల్సి ఉంది. ప్రభుత్వం చెప్పిన వెంటనే అధికారులకు నిబంధనలకు పాతర వేసి భూసేకరణకు సిద్ధం అయ్యారు. సోమవారం ఆయా గ్రామాల్లో దండోర వేయించి రైతులందరూ భూమికి సంబంధించిన పాసు పుస్తకాలు, బ్యాంకు పాసు పుస్తకంతో పాటు ఇతర పత్రాలను తీసుకుని నందమూరి నగర్ వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల అవరణలో రెవెన్యూ అధికారులకు ఇవ్వాలని చాటింపు వేశారు. దీంతో రైతులందరూ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ పాఠశాల ఆవరణలోకి వచ్చారు. సభను బహిష్కరించి, అన్నదాతలు హిందూపురం – గోరంట్ల రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ ప్రాణాలు సైతం వదులుకుంటాము కానీ జీవనాధారమైన భూమిని ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. సంవత్సరానికి మూడు పంటలు పండించే భూములను ప్రభుత్వం భూసేకరణ చట్టం అనే అస్త్రాన్ని ఉపయోగించి స్వాధీనం చేసుకోవడానికి సిద్ధం కావడం తగదన్నారు. ఈ భూసేకరణ అంబానీ కోసామా...?, ఆదానీ కోసమా... అంటూ రైతులు తిరగబడ్డారు. దీంతో అక్కడికి వచ్చిన రెవెన్యూ అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం రైతులు మాట్లాడుతూ, ఇప్పటికే హిందూపురం నియోజక వర్గంలో వేలాది ఎకరాల భూమిని ప్రభుత్వం భూమిని సేకరించిందని, అయితే ఇప్పటి వరకు సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయలేదని తెలిపారు. పేదల దరి చేరని 2013 భూసేకరణ చట్టం బ్రిటిష్ వాళ్లు రూపొందించిన భూ సేకరణ చట్టం 'ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్–1894'కి మనకు స్వాతంత్ర్యం సిద్ధించాక రెండు మూడు చిన్న సవరణ లు జరిగినప్పటికీ 'భూసేకరణ చట్టం – 2013' వచ్చే వరకు దాదాపు 120 సంవత్సరాలు అదే అమల్లో ఉందని పేర్కొన్నారు. ఈ భూసంతర్పణను వ్యతిరేకిస్తూ చాలా ఏళ్ళ గా ఎందరో శాసనకర్తలు, న్యాయాధీశులు, రైతు సంఘాలు, హక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు చేసిన విజ్ఞప్తులు, ఇంకా సమకాలీన అవసరాల దృష్ట్యా గత యూపీఏ ప్రభుత్వం రెండవ సారి ఎన్నికైన తర్వాత అంటే 2013లో కొత్త భూ సేకరణ చట్టం రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. ఈ కొత్త చట్టానికి హక్కు అనే పదం జోడించి భూసేకరణ, పునరావాసం, పునర్నిర్మాణం, న్యాయమైన పరిహారం, పారదర్శకత 2013 చట్టంగా తయారు చేశారని తెలిపారు. ఈ చట్టాన్ని రూపొందించి 12 సంవత్సరాలు గడుస్తున్నా నేటికి పేదల దరి చేరలేదని వాపోయారు. కాగారాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూసేకరణకు వ్యతిరేకంగా పంజాబ్ రైతులు చేసిన ఉద్యమ స్పూర్తితో ఉద్యమిస్తామని రైతు సంఘం నేత సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఏడాదికి మూడు పంటలు పండే 2191 ఎకరాల భూమిని భూ యజమానులకు కనీస సమాచారం ఇవ్వకుండా ఎలా తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తమ ప్రాణాలైనా అర్పిస్తాం కానీ తమకు జీవనాధారంగా ఉన్న భూములను లాక్కుంటే సహించే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాలు సద్వినియోగం చేసుకోండి-గోడపత్రికల విడుదల



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ఎస్.డి.జి.ఎస్.కళాశాల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున లు పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జాబ్ మేళాకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ జాబ్ మేళాలో దాదాపు 15 బహుళ జాతి కంపెనీల ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఇందులో ముఖ్యంగా టెక్ మహేంద్ర, పేటీఎం, హెచ్ ఆర్ 1 సొల్యూషన్, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్, డ్రోగో డ్రోన్స్ , కె.ఐ.ఎం.ఎల్, డాక్టర్ రెడ్డీస్ తదితర కంపెనీ ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లమా, బి. ఫార్మసీ, ఎం.ఫార్మసీ, నర్సింగ్, డిగ్రీలతోపాటు బీటెక్ పూర్తిచేసుకుని 18- 35 మధ్య వయసు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో ఎంపికైన వారికి నెలకు రూ.10 వేల నుండి రూ.35 వేల వరకు వేతనం ఉంటుందన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పకుండా విద్యార్హత పత్రాలు వాటి నకళ్ళతో పాటు ఆధార్ కార్డు, రెండు ఫోటోలతో రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ చంద్రమ్మ, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ శివప్రసాద్, చేనేత జోడి శాఖ ఏడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు జిల్లా స్వచ్ఛ ఆంధ్రా అవార్డులు

### -మంత్రిచే ఉత్తమ అవార్డులు అందుకున్న సర్పంచ్ లు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా గ్రామపంచాయతీ ప్రజలకు కనీస సౌకర్యాలతోపాటు ప్రజల ఆరోగ్యం బాగు కోసం పరిశుభ్రతలోప్రత్యేక శ్రద్ధవహించి ఇటు ప్రజల్లో అటు అధికారులు ప్రశంసలు మూడు గ్రామ పంచాయతీలు జిల్లా స్వచ్ఛ ఆంధ్రా అవార్డుకు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర( మేజర్ పంచాయతీ), తూమకుంట, లేపాక్షి మండలంలోని బిసలమానే పల్లిపంచాయతీల్లో సర్పంచ్ లు, కార్యదర్శులు సంయుక్తంగా పరిశుభ్రమైన నీటి సరఫరాతో పాటు డ్రైనేజీలు, వీధులు శుభ్రపరచడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయడంతో ఆయా మూడు పంచాయతీలు జిల్లా స్వచ్ఛ ఆంధ్రా అవార్డుకు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, డిపిఓ సమత, ఎమ్మెల్యే సింధూర రెడ్డి సమక్షంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా జిల్లా స్వచ్ఛ ఆంధ్రా అవార్డులను అందుకున్న సర్పంచ్ లు భాగ్యమ్మ, రత్నమ్మ, నాగేంద్రలు అందుకున్నారు. ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు అందుకున్న సర్పంచులను మంత్రి సత్య కుమార్ యాదవ్ కలెక్టర్ శ్యాంప్రసాద్ స్వచ్ఛఆంధ్ర అవార్డులు అందించి అభినందించారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ కనీస మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేకంగా పరిశుభ్రత పర్యావరణ పట్ల దృష్టి సారించడంతో జిల్లా స్వచ్ఛఆంధ్ర అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని సర్పంచులు పేర్కొన్నారు. తమ పాలన ఉన్నంతవరకు పంచాయతీల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామన్నారు. ఈ అవార్డులు తమకు మరింత బాధ్యతను పెంచాయని పేర్కొన్నారు.

## బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్న ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి

బ్రిటిష్ సైన్యంతో విరోచితంగా పోరాడిన వడ్డే ఓబన్నను పూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధనాల కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేరంగుల అంజి, మంజుల నరేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా వారు పట్టణములోని సిరికల్చర్ ఆఫీసర్ దగ్గర గల వడ్డే ఓపన్న 179వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారుమాట్లాడుతూతొలి స్వతంత్ర సమరయోధుడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశం నుంచి బ్రిటిష్ పాలకులను తరిమి వేయడానికి దాదాపుగా వందల సంఖ్యలో సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేశారుఅని తెలిపారు.బ్రిటీష్ వారిపై వీరోచితంగా పోరాడి 39 సంవత్సరాల వయసులోనే స్వతంత్రం కోసం అమరుడైన వడ్డే ఓబన్న పోరాటం యావత్తు తెలుగుజాతి గర్వించదగ్గ విషయమని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు అని వారు కొనియాడారు. బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం జరిపి వీర మరణం పొందిన వడే ఓబన్న జీవితం ఆదర్శనీయమని తెలుపుతూ స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో మల్లెల దివాకర్,మల్లెల నారాయణస్వామి,వల్లెపు సుధాకర్, దేరంగుల సూర్యనారాయణ, కుంచపు శేషు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ "పిజిఆర్ఎస్"కి 88 పిటీషన్లు

### జాప్యం లేకుండా చట్ట పరిధిలో పరిష్కారం చూపాలన్న జిల్లా ఎస్పీ పి.జగదీష్



ప్రజాభూమి, అనంతపురము

జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమంలో 88 పిటీషన్లను జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్వీకరించారు. ప్రజల సమస్యలను నేరుగా విని, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు అర్జీలను అందజేశారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదులను పిటీషనర్లు అందజేశారు. ఈ ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, చట్ట పరిధిలో "సత్వర న్యాయం అందించాలి, ఆలస్యం చేయరాదు" అని ఆదేశించారు. చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే వివరాలతో కూడిన నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ వీ.శ్రీనివాసరావు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఎస్సైలు, మహిళా ఏఎస్సైకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు



ప్రజాభూమి, అనంతపురము

సుదీర్ఘ కాలం సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్సైలు, ఓ మహిళా ఏఎస్సైకి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా స్పెషల్ బ్రాంచి ఎస్సై లోకనాథచౌదరి, ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్ రాజు, అనంతపురం రూరల్ మహిళా ఏఎస్సై వరలక్ష్మిలు పదవీ విరమణ పొందారు. వీరిని స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ, మీరు ఇంత నిబద్ధతగా సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో విధులు నిర్వర్తించారు అంటే దాని వెనక మీ కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని, వారి తోడ్పాటు వల్లనే మీరు ఇంత విజయవంతంగా మీ సర్వీసును పూర్తి చేశారన్నారు. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్ మధు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి రవిరాంనాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, సరోజ మరియు పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

### జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ ఆదేశం



ప్రజాభూమి, అనంతపురము

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా జాయింట్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ సమావేశ భవన్ లోనిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 375 అర్జీలను జిల్లా జాయింట్ స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ మలోలా డిప్యూటీ కలెక్టర్లు రామకృష్ణారెడ్డి ,ఆనంద్, తిప్పే నాయక్, శ్రీనివాసులు, మల్లికార్జున, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను సన్మానించిన గుంతకల్లు టిడిపి కన్వీనర్ ముక్కన్న గారి గుణశేఖర్



ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను సోమవారం ఆలూరులోని ఆయన స్వగృహంలో గుంతకల్లు పట్టణ టిడిపి కన్వీనర్ ముక్కన్నగారి గుణశేఖర్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గారికి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు బి.ఎస్. కృష్ణారెడ్డి, పెంచలపాడు వెంకటేష్, మోక సుధ, శివ, తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకుడు శివారెడ్డి కుటుంబంలో విషాదం

### రోడ్డు ప్రమాదంలో సతీమణి రేణుక మృతి

### టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పరామర్శ



**ప్రజాభూమి ఒంటిమిట్ట:**
ఒంటిమిట్ట మండలం మంగంపేట సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఓ కుటుంబాన్ని విషాదంలో ముంచింది. మలకాటుపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు శివారెడ్డి సతీమణి రేణుక (వయస్సు 35) ఆదివారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు పోలీసుల సమాచారం ప్రకారం ు శివారెడ్డి, ఆయన సతీమణి రేణుక, ఇద్దరు కుమార్తెలతో కలిసి కారులో నందలూరు మండలంలోని నల్లదుమ్మాయిపల్లి గ్రామానికి పెళ్లి వేడుకకు వెళ్తుండగా, మంటపంపల్లి సమీపంలోని మంగంపేట వద్ద ఒక్కసారిగా ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టింది ఈ ప్రమాదంలో రేణుక దుర్మరణం పాలవగా, శివారెడ్డి మరియు వారి ఇద్దరు పిల్లలు గాయాలపాలయ్యారు. గాయపడిన వారిని 108 వాహనంలో వెంటనే రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు ఈ విషాదకర ఘటనపై తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని వ్యక్తిగతంగా పరామర్శించారు. అలాగే జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, మండల ఉపాధ్యక్షుడు బొబ్బిలి రాయుడు, హరినాథ్ రెడ్డి, వీరితో పాటు పలువురు టిడిపి నాయకులు కూడా శివారెడ్డి ఇంటికి చేరుకొని ఓదార్పు తెలిపారు ప్రమాదం జరిగిన తీరుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు సమాచారం. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.

## విద్యార్థులకు జీఎస్టీ 2.0 పై అవగాహన సదస్సు

### - ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర



**ప్రజాభూమి, వేంపల్లె**
స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం వాణిజ్య విభాగ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 - సూపర్ జీఎస్టీ అండ్ సూపర్ సేవింగ్స్ అనే అంశం మీద విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగేంద్ర మాట్లాడుతూ జీఎస్టీ 2.0 గురించి వివరిస్తూ ఒకే దేశం ఒకే పన్ను విధానం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం డాక్టర్ వాణిజ్య విభాగపు అధ్యాపకురాలు మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 అమలు మరియు అవసరం మరియు స్లాబ్ రేట్లు గురించి వివిధ వస్తువులపై ఉన్నటు వంటి టాక్స్ తగ్గింపు గురించి ఈ జీఎస్టీ 2.0 వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు ఎల్ఈడి ప్రాజెక్టర్ ద్వారా వివరించారు. అంతే కాకుండా ఈ టాక్స్ తగ్గింపు వలన స్వదేశీ వస్తువుల వాడకం పెరుగుతుందని ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని తెలియజేశారు. అలాగే వాణిజ్య విభాగపు అధ్యాపకుడు సి. వినోద్ కుమార్ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 వల్ల ఎన్నో లాభాలు మనం పొందవచ్చు అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. కే.సతీష్, డా.ఎం.ఓబుల్ రెడ్డి, డా. ఎల్. నాగలక్ష్మి దేవి, కంప్యూటర్ అధ్యాపకులు షేక్. షఫీ ఉద్దీన్, ఎన్. కిరణ్మయి, కేశమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏలూరు పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ గా జి.వి. బాల సరస్వతి అదనపు బాధ్యతలు స్వీకరణ..

**ప్రజాభూమి ఏలూరు**



ఏలూరు పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ గా జి.వి. బాల సరస్వతి అదనపు బాధ్యతలు స్వీకరించినట్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ ఈ నెల 8 వ తేదీ నుండి 14 వ తేదీ వరకూ ఏలూరు లో ప్రత్యేక ఆధర్ క్యాంపు లను కస్తూరిభా గవర్నమెంట్ స్కూల్, కోటదిబ్బ నందు 08-10-25 మరియు 09-10-25 తేదీల్లో గవర్నమెంట్ హై స్కూల్, రామకోటి దగ్గర 10-10-25 మరియు 11-10-25 తేదీల్లో జరుగుతుంది ఆమె తెలిపారు. విద్య వికాస్ స్కూల్, ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర జంగారెడ్డిగూడెం నందు 13-10-25 మరియు 14-10-25 క్యాంపులు జరుగుతాయన్నారు. 5 సంవత్సరాల నుండి 7 సంవత్సరాల పిల్లలకు మొదటి బయోమెట్రిక్ అప్డేట్ మరియు 15 సంవత్సరాల నుండి 17 సంవత్సరం వారికి మొదటి లేదా రెండవ బయోమెట్రిక్ అప్డేట్ సేవలను ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. ఇతర సేవలను రూ. 75/- మరియు రూ. 125/- నామమాత్రపు రుసుముతో చేయబడునని, ఈ ఆధార్ క్యాంపులు ఉదయం 9.00 గం.ల నుండి సాయంత్రం 05.00 గం.ల వరకు కొనసాగుతాయన్నారు. అవసరమైన విద్యార్థులు మరియు ప్రజలు ఈ ఆధార్ సేవలు ఉపయోగించుకోవలసిందిగా ఆమె కోరారు.

## కిరణ్ రెడ్డి కుటుంబానికి పరామర్శించిన బీటెక్ రవి

**ప్రజాభూమి పులివెందుల(లింగాల)**
లింగాల మండలం కోమన్నూతల గ్రామానికి చెంది న కిరణ్ కుమార్ రెడ్డి ఇటీవల అనారోగ్య కారణా లతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి (బీటెక్ రవి) లింగాల మండల టిడిపి ఇన్చార్జి దేవి రెడ్డి సంజీవరెడ్డి, లింగాల మండల టిడిపి కన్వీనర్ విశ్వనాథరెడ్డి, వేంపల్లి మండల పరిశీల కుడు అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి, లు సోమవారం వారి గృహానికి వెళ్లి కిరణ్ రెడ్డి చిత్రపటానికినివాళు లర్పించి ,వారి తండ్రిలక్ష్మీనారాయణరెడ్డి ,తమ్ముడు నవీన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అధైర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చిత్తశుద్ధిఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ

### రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గా మార్చిన జగన్

### సిగ్గు,ఎగ్గు లేకుండా మాట్లాడుతున్న వైకాపా నాయకులు

**ప్రజాభూమి, పులివెందుల**



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రా న్ని మద్యాంధ్రప్రదేశ్ గా మార్చారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆరోపించారు. సోమ వారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ గత రెండు రోజులకిందట అన్నమయ్య జిల్లా మొలకలచెరువు గ్రామంలో నకిలీ మద్యం తయారు చేస్తూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన తెలుగుదేశం పార్టీ నాయకులు నియో జకవర్గ బాధ్యులు జయచంద్ర రెడ్డి,సురేంద్ర నాయు డు లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటన తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఈ సంఘటన గురించి వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు నకిలీ మద్యం తయారుచేసి వందల కోట్లు కుంభ కోణం జరిపిస్తున్నారు అనడం అవాస్తవమన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో వైకాపా నాయకులు లక్షల కోట్ల మద్యం స్కామ్ లో జైలు జీవితం గడుపుతున్నారని ఆయన గుర్తు చేశారు. జగన్ కు చిత్తశుద్ధి ఉంటే మద్యం స్కాం లో పాల్పడిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో వైకాపా నాయకు లు మద్యాన్ని తయారుచేసి విచ్చలవిడిగా విక్రయించారని, అలాంటి నకిలీ మద్యం సేవించిన ఎంతోమంది రోగాల బారిన పడ్డారన్నారు. అంత జరిగిన వైయస్ జగన్మోహన్ రెడ్డి వైకాపా నాయకు లు సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం నాణ్యమైన మద్యాన్ని అతి తక్కువ ధరకే విక్రయిస్తున్నామని, ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువగా విక్రయించిన నకిలీ మద్యాన్ని తయారు చేసిన ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే అలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.నకిలీ మద్యం తయారు చేశారు అనే తెలుగుదేశం పార్టీ నాయ కులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.ఇప్పటికైనా వైయస్ జగన్మోహన్ రెడ్డి,వైకాపా నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు చేయాలి

### - మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి - వ్యవసాయ అధికారికీ వినతిపత్రం

**ప్రజాభూమి, వేంపల్లె**




రైతు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ రామకృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డిని కలిసి ఆయా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం ప్రభుత్వ మద్దతు ధర రూ. 2369 ఉందని, అయితే దళారులు 81 కేజీల వరి ధాన్యం బస్తాను కేవలం రూ.1340 లకు కొనుగోలు చేస్తున్నారన్నారు. వీటిని నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వరి ధాన్యాన్ని ప్రభుత్వం సివిల్ సప్లయ్ ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. ఒకవైపు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఆందోళన చెందుతున్నారని, మరోవైపు దళారుల దోపిడికీ గురై తీవ్రంగా నష్టపోతున్నారని వెల్లడించారు. అలిరెడ్డిపల్లి, తువ్వపల్లి, ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లి, కుమ్మరాంపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమస్యలపై జిల్లా వ్యవసాయ, సివిల్ సప్లయ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని స్థానిక వ్యవసాయ అధికారికీ వినతిపత్రం ద్వారా విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఆదర్శ రైతులు వెంకట నారాయణ రెడ్డి, శంకరయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

## కల్తీ మద్యం తయారుదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### వైఎస్ఆర్సిపి యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు

**ప్రజాభూమి, పులివెందుల**



కల్తీ మద్యం తయారీదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్సిపి యువజన విభాగం పులివెందుల నియోజకవర్గ అధ్యక్షుడు వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి లు కూటమిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు సోమవారం విలేక రులతో మాట్లాడుతూ నాసిరకమైన మద్యాన్ని స్పిరిట్ను తీసుకొచ్చి స్పిరిట్ తో మందు తయారు చేసి మందు ప్రియులఆరోగ్యాలను దెబ్బతీస్తున్నా యి అన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యం దుకాణాల మీద అసత్య ఆరోపణలు చేసి అధికా రంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం డ్రగ్స్, గంజా యి, మందు వంటి మత్తు పదార్థాలను నిషేధించా లని డిమాండ్ చేశారు. అక్రమంగా కల్తీ మద్యం తయారు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, ఈ అక్రమ కల్తీ మద్యం వలన అనేకమంది చనిపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ మద్యం స్పిరిట్ తయారు ఇలాంటి సంఘటనపై కఠినంగా చర్యలు ఉండాలని, బెల్ట్ షాపులు అమ్మకాలు జరుపుతున్న వారిపై కఠినంగా చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కల్తీ మద్యం తయారీదారులు వెనక ఉన్న వారిపై కూడా చర్యలు ఉండాలని అన్నారు. బెల్ట్ షాప్ లో అరిక ట్టాలని మద్యం తయారీదారులపై చర్యలు తీసుకో వాలని, కల్తీ మద్యంపై సమగ్ర విచారణ చేయాలని తయారీదారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.


## ఈనామ్ పద్ధతి మాకొద్దు

### వ్యాపారస్తులతో మార్కెట్ యార్డ్ సెక్రటరీ కుమ్మక్కు

### అంతా మా ఇష్టం మేము చెప్పినట్లు వినాలి రైతులను బెదిరించిన సెక్రటరీ

### నష్టపోతున్నామని ఆందోళన చేపట్టిన చీని రైతులు

**ప్రజాభూమి, పులివెందుల**



ఈనామ్ పద్ధతి మాకొద్దు అంటూ చీని రైతులు ఆందోళన చేపట్టారు. స్థానిక మార్కెట్ యార్డులో సెక్రటరీ శ్రీధర్ రెడ్డి ఈనామ్ పద్ధతిలో చీని కాయల వేలంపాట సోమవారం నిర్వహించారు. అయితే ఈ వేలం పాటలో చీని కాయల ధర తక్కువగా పలుకు తుండడంతో ఇలా అయితే తాము నష్టపోతామని రైతులు వ్యాపారస్తులను,మార్కెట్ యార్డ్ సిబ్బంది ని ప్రశ్నించారు.ఎప్పుడు లేని విధంగా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఈ నామ్ పద్ధతి ద్వారా ఎలా వేలంపాట నిర్వహిస్తారని ప్రశ్నించారు. దీంతో మార్కెట్ యార్డ్ సెక్రటరీకి రైతులకు ఘర్షణ వాతావ రణం చోటు చేసుకుంది. మార్కెట్ యార్డ్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి వ్యాపారస్తులతో కుమ్మక్కై తమకు అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు. తమకు ముందు పద్ధతిలోనే వేలం పాట నిర్వహిం చాలని భీష్మించుకుచున్నారు. వ్యాపారస్తులతో ఇప్పటికే చాలా వరకు నష్టపోయామని, ఇలా నష్టపరిచే బదులు కాస్త విషమిస్తే తాగి చచ్చిపోయే ది మేలు అన్నారు. ఇదిలా ఉంటే వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెక్రటరీ అంతా మా ఇష్టం మేము చెప్పినట్లే వినాలి మీరు చెప్పినట్లు వినం అంటూ చీనా రైతులను బెదిరించారు. దీంతో కొంచెం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కోపద్రికులైన రైతులు సెక్రటరీ కార్యాలయానికి తాళాలు వేశారు. ఈ విషయం తెలుసుకున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్, సీఐ సీతారామరెడ్డి లు రైతులను శాంతింప చేసి సంప్రదింపులు జరిపారు. ఈ నాం పద్ధతిలో వేలంపాట నిర్వహిస్తామని తమకు ముందే సమాచారం ఇస్తే మార్కెట్ కు చీనా కాయాలను తీసుకొచ్చే వారం కాదని, వ్యాపారస్తు లతో సెక్రటరీ మాట్లాడుకుని తమకు నష్టం కలిగి స్తున్నారని చైర్మన్ అమర్నాథ్ కు రైతులు తెలిపారు.

**రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

మార్కెట్ యార్డులో రైతులు ఆందోళన చేపడుతు న్నారని విషయం తెలుసుకున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ ఆందోళన చేపడుతు న్న రైతులకు న్యాయం చేస్తామని చెప్పి రైతులను శాంతింప చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతుకు అన్యాయం జరగకుండా న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. దీంతో యధావిధిగా వేలంపాట నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో నాగ ప్రతిష్ట- రాగి చెట్టు,వేప చెట్టు కల్యాణం భక్తులకు అన్నదానం

**ప్రజాభూమి,పులివెందుల**



పులివెందుల పట్టణంలోని పార్లపల్లి రోడ్డు సమీపా న మొట్టమొదటిగా కొలువైన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బ య్య కుటుంబ వంశీకుల ఆధ్వర్యంలో నాగదేవతల ప్రతిష్ట రాగి చెట్టు,వేప చెట్టు కళ్యాణం కనులపండు గగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఉదయాస్తమాన వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ, నవగ్రహ పూజ,సహస్రనామార్చన, ఉభయ దారుల సంకల్ప పూజ, పుణ్యావచం తదితర పూజ కార్యక్రమాల అనంతరం నాగదేవతలకు ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య కుటుంబ సభ్యుల చేతుల మీదుగా పంచామృత అభిషేకం,సుద్ధోదగా స్నానం,గణపతి హెూమ, నవగ్రహెూమ, వాస్తు హెూమం తదితర పూజ కైకర్యాల అనంతరం నాగదేవతల ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాగి చెట్టు వేప చెట్టు కళ్యాణం కమనీయంగా సాగగా భక్తులు వీక్షించి పారవశ్యం పొందుతూ భగవంతుని దీవెన లు అందుకున్నారు. అనంతరం వేద పండితులచే శ్రీరామ సుబ్బయ్య కుటుంబ సభ్యులు ఆశీర్వచనా లు అందుకున్నారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ అన్నప్రసాద కార్యక్రమాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ కమిటీ సభ్యులు ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బ య్య కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని కలిసిన పార్ట్ టైం టీచర్లు

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల పట్టణంలోని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని సోమవారం సాంఘిక సంక్షేమ శాఖ పార్ట్ టైం టీచర్లు ఆయన నివాసములో కలసి వారి సమస్యలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సర్వీస్ ను పార్ట్ టైం నుండి కాంట్రాక్టుగా మార్చాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా తమ జీతాలను గణనీయం గా పెంచాలని ఆయనను వినత పత్రాన్ని అందజే శారు.దీర్ఘకాలికంగా పరిష్కారంకాని తమ సమస్య ల కారణంగా తాము ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బం దులను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల జీతాలు సక్రమంగా వచ్చేటట్టు చూడాలని ఆయన కు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మీ న్యాయబద్ధమై న సమస్యను పరిష్కారం కోసం తక్షణమే సంబంధి త మంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కారం అయ్యేందుకు నా వంతు కృషి చేస్తా అని ఉపాధ్యా యులకు భరోసానిచ్చారు.

## చిన్ననాటి స్నేహ బంధానికి వేదికగా మారిన కళ్యాణ మండపం



**ప్రజాభూమి ఒంటిమిట్ట:**
ప్రముఖ వ్యాపారి, ఎన్నారై షేక్ కరీముల్లా కుమార్తె షేక్ సబిహా మరియు షేక్ నూర్ అహ్మద్ ల వివాహ మహెూత్సవం రవీంద్రనగర్ లోని యూఎస్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు రాజకీయ, వ్యాపార, సామాజిక రంగాల ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఎన్నారై షేక్ కరీముల్లాకు చెందిన చిన్ననాటి స్నేహితుల సమూహం, ఏకంగా 35 సంవత్సరాల క్రితం ఒంటిమిట్ట జడ్పీ హై స్కూల్ లో పదవ తరగతిలో కలిసి చదువుకున్న స్నేహితులు, ప్రత్యేకంగా ఈ కళ్యాణానికి హాజరై అపురూప స్మృతులను తిరిగివచ్చారు వధూవరులతో కలిసి ఫోటోలు దిగుతూ, ఆనందానికి మించిన ఆత్మీయతను పంచుకున్నారు. సుదీర్ఘ కాలం తర్వాత మళ్ళీ కలుసుకోవడం ఎంతో హర్షదాయకంగా ఉందని, అలాంటి సందర్భానికి ఈ వివాహ వేడుక వేదిక కావడం మరింత విశేషమన్నారు ఇలాంటి సందర్భాలు జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని వారు హర్షాతిరేకాలతో పంచుకున్నారు. వధూవరులకు తమ హృదయపూర్వక ఆశీర్వాదాలు తెలియజేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రాయుడు, శ్రీరాములు, షేక్ అజ్మతుల్లా, రమేష్, వై సి, పసుపులేటి శంకర్, స్నేహితులు పాల్గొన్నారు.

## ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు

### శ్రీ సాయి హెచ్పీ గ్యాస్ కనెక్షన్ ఏజెన్సీ

**ప్రజాభూమి,పులివెందుల**




పులివెందుల పట్టణ పరిధిలోని నారాయణస్కూల్ సమీపంలో ఉన్నటువంటి శ్రీ సాయి హెచ్.పీ గ్యాస్ కనెక్షన్ ఏజెన్సీలో ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందని గ్యాస్ ఏజెన్సీ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించినటువంటి రేషన్ కార్డు కలిగి ఉండి అందులో ఏ ఒక్కరికి గ్యాస్ కనెక్షన్ లేనిచో, ఆ రేషన్ కార్డులో ఉండే మహిళలకు ఉచిత గ్యాస్ కలెక్షన్స్ ఇవ్వడం జరుగుతుందని ఈ పథకం మహిళలకు మాత్రమే వర్తిస్తుందని, అందుకు కావలసిన డాక్యుమెంట్స్ తెలియజేస్తూ, రేషన్ కార్డు, రేషన్ కార్డులో ఉండే పెద్దల ఆధార్ కార్డులు, మహిళ బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, మహిళ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు మూడు, ఎస్సీ ఎస్టీ అయితే క్యాస్ట్ సర్టిఫికెట్, వీటన్నిటిని తీసుకొని శ్రీ సాయి హెచ్ పి గ్యాస్ ఆఫీస్ వద్దకు వచ్చి అందించవలెనని ఈ అవకా శాన్ని పులివెందుల నియోజకవర్గ ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు తెలిపిన ఫోన్ నెంబర్ 9000980887, 90009 80885,9000980884, సంప్రదించగలరని తెలిపారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 07, అక్టోబర్ 2025

## పెర్నీటికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ మేరీగా మురళి, చిలుకూరు సాయి ప్రసాద్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – కోట

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన సందర్భంగా పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డిని ఘనంగా సత్కరించిన ఎమ్మెల్సీ మేరగా మురళీధర్, పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, వైకాపా యువ నేత చిలకూరు సాయి ప్రసాద్ రెడ్డి కలిసి అభినందించిన వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు....

## నేదురుమల్లి ఇంట వాకాడు మండల నాయకులు ఆత్మీయ అభినందన సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఎస్ ఇ సి సభ్యునిగా గూడూరు నియోజకవర్గం వాకాడు మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొడవలూరు భక్తవత్సల రెడ్డి నియమకం సందర్భంగా వాకాడు లోని నేదురుమల్లి నివాసంలో వాకాడు మండలం నాయకులు ఆత్మీయ అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైయస్సార్సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని కొడవలూరు భక్తవత్సల రెడ్డి, వాకాడు మండల నాయకులు ఘనంగా స్వాగతించారు. అనంతరం నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి భక్తవత్సల రెడ్డి కి శాలువా కప్పి అభినందించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామ్ కుమార్ రెడ్డి పాల్గొని నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి భక్తవత్సల రెడ్డికి తినిపించారు మండల నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. అనంతరం రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో నమ్మకంతో భక్తవత్సల రెడ్డిని స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా బాధ్యతలు ఇవ్వడం పట్ల అభినందనలు తెలియజేస్తున్నానని అదే విధంగా పార్టీ కార్యకర్తలకు వెన్నంటే ఉండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. పార్టీ పటిష్టతకు కృషిచేసి ప్రతి ఒక్కరికి వైఎస్సార్సీపీలో సముచితస్థానం లభిస్తుందని తెలియజేశారు. అనంతరం భక్తవత్సల రెడ్డి మాట్లాడుతూ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ లో సభ్యులుగా రామ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు మన మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేసినందుకు వారి ఇద్దరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి నామీద పెట్టిన బాధ్యత కు నావంతు నమ్మకం గా కృషి చేస్తనని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వాకాడు మండల నాయకులు, కార్యాకర్తలు పాలుగోనారు.

## వాకాడులో మీ ఆటలు సాగవు

### ఎండోమెంట్ అధికారులకు నేదురుమల్లి హెచ్చరిక



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

దేవాదాయ ధర్మదాయ శాఖ ఎండోమెంట్ అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే సహించేది లేదు. తిరుపతి జిల్లా వాకాడు మండలం వాకాడులో మీ ఆటలు సాగవన్న సంగతి గుర్తు పెట్టుకోండి. ఎండోమెంట్ అధికారులకు నిబంధనలు తెలియకపోతే సుదీర్ఘ రాజకీయ అనుభవం, విషయ పరిజ్ఞానం తెలిసిన ఆ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని అడిగి తెలుసుకోవాలని సూచించారు. వాకాడు శివాలయం, అలగనాథ స్వామి ఆలయ భూములు ఎంతో కాలంగా ఈ ప్రాంత వాసులు సాగు చేసుకుంటున్నారని దేవాలయాల అభివృద్ధి కొరకు సాగు ధర పెంచే దిశగా వేలం పాట నిర్వహించడం మంచిదేనన్నారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా వేలం పాట నిర్వహిస్తే సహించేది లేదన్నారు. ఈ ఆలయాల పరిధిలో 96 ఎకరాల భూమి ఉంటే వాటి మొత్తం భూమి వివరాలు ప్రజల ముందు ఉంచి ప్రజల అభిప్రాయం మేరకు గ్రామ సభ నిర్వహించి వేలంపాట నిర్వహించాలి తప్ప, 96 ఎకరాలలో 25 ఎకరాలకు వేలం పాట నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. ఒక వేళ సదరు భూమి వివాదాల్లో ఉన్నప్పుడు ఎంత భూమి వివాదాల్లో ఉన్నది అన్న సంగతి కూడా ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనై ఇస్తానుసారంగా వాకాడు విషయాలలో వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లిస్తారన్నారు. మొత్తం భూమికి గ్రామ సభలో ప్రజల అభీష్టం మేరకు మాత్రమే వేలం పాట నిర్వహించాలని సూచించారు. పంట్రంగం దేవాలయంకు సంబంధించిన రూ.17 లక్షల దేవాలయ సొమ్మును గోల్మాల్ చేసిన విషయం పై కూటమి ప్రభుత్వం ఎవరి పై ఎలాంటి చర్యలు తీసుకున్నారో కూడా చెప్పాలన్నారు...

## ఎంపిడివోను కలిసిన సచివాలయ సిబ్బంది జెఎసి ప్రతినిధుల బృందం

### - గుడూరు రూరల్ సచివాలయాల సిబ్బంది సమస్యలపై వినతిపత్రం

ప్రజాభూమిప్రతినిధి – గుడూరురూరల్

గూడూరు రూరల్ మండలం, అక్టోబర్ 6 న రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా, గూడూరు రూరల్ మండలానికి చెందిన జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) ప్రతినిధులు మండల అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ)ను మర్యాదపూర్వకంగా కలసి తమ డిమాండ్లపై వివరణాత్మకంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెఎసి సభ్యులు మాట్లాడుతూ, సచివాలయ సిబ్బందికి సంబంధించిన పదోన్నతులు, వేతన సవరణలు, భద్రతా సమస్యలు, సేవా నియమావళి వంటి ముఖ్య అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. సిబ్బందికి తగిన గౌరవం, సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం బాధ్యతగా భావించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి సభ్యులు కె.వి.కృష్ణ, గురు కృష్ణ, సురేష్, గాంధీ, సుమతి,స్వాతి తదితరులు పాల్గొన్నారు. సభ్యుల ప్రతినిధుల బృందం సమర్పించిన వినతిపత్రంపై ఎంపిడిఓ సానుకూలంగా స్పందించి, సచివాలయ సిబ్బంది సమస్యలను ఉన్నత అధికారులుకు తెలియపరుస్తామని హామీ ఇచ్చారు.



# మనుగడ కోసమే ఎమ్మెల్యేపై మహా కుట్ర...

- సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం చుట్టూ బంధించిన రాజకీయ వల
- సొంత పార్టీలోనే పన్నిన పన్నాగమా..
- ఎమ్మెల్యేకి పవర్ లేకుండా చేసి ఎస్సీ రిజర్వేషన్లో ఓసీలు చక్రం తిప్పుతున్నారా..?
- శ్రీ సిటీ ఆధిపత్యం కోసం ఎమ్మెల్యేను లక్ష్యంగా చేసుకున్న వర్గం
- పదవుల కోసం కొందరు, పట్టు కోసం అందరూ
- మహిళ ఎరగావేసి వీడియోలతో ఎమ్మెల్యేపై కుట్ర
- సస్పెండ్ అయినా కూడా సేవలో కొనసాగుతున్న ఎమ్మెల్యే
- రిజర్వేషన్లు మార్చేయడం వెనుక అసలు కథ ఇదేనా..?

సత్యవేడు రాజకీయాల్లో కుదుపు తెచ్చిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఘటన మళ్లీ కొత్త మలుపు తిరిగింది. ఒకవైపు ప్రజల మద్దతు, మరోవైపు అంతర్గత వ్యతిరేకతలతో ఆయనపై కుట్రలు పుట్టుకొచ్చాయి. వీడియోలు, ఆరోపణలు, సస్పెన్షన్ అన్నీ జరిగినా ప్రజలతో బంధం మాత్రం వదులుకోలేదు. సస్పెండ్ అయినా సత్యవేడు నియోజకవర్గం లోని వీధుల్లో తిరుగుతూ ప్రజల సమస్యలు వినిపిస్తూ.. సంక్షేమం అందేలా.. చూస్తున్న ఆయనను ప్రజలు సేవే ఆయుధం అన్నట్టుగా గౌరవిస్తున్నారు.

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి : సత్యవేడు నియోజకవర్గం రాజకీయాల్లో మరో సారి తుఫాన్ మొదలైంది. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై పన్నిన రాజకీయ కుట్ర ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. ప్రజల మన్నన పొందిన నేతపై సొంత పార్టీ వర్గమే ఉచ్చు వేసిందన్న ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. మంత్రి అవుతారని ఆశాజ్యోతి కనిపించిన దళిత నేతను సస్పెండ్ చేయించేందుకు తపన పడ్డ చేతులు ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.

**కుట్ర మొదలు వ్యతిరేకత విత్తిన రోజులు...**

2019లో వైసీపీ టికెట్‌తో భారీ మెజారిటీతో గెలిచి, 2024 ఎన్నికల ముందు టీడీపీలో చేరిన కోనేటి ఆదిమూలం నియోజకవర్గంలో కీలక సమీకరణాలను మార్చేశారు. సత్యవేడు నుంచి గతంలో పోటీ చేసిన హేమలత అనుచర వర్గం తీవ్ర అసంతృప్తితో ఉన్నా, టీడీపీ అధిష్టానం ఆదిమూలం చేత గెలవగలరని నమ్మి అభ్యర్థిగా ప్రకటించింది. చంద్రబాబు స్వయంగా ప్రచారం చేసి పార్టీ ఏకమై పనిచేయాలని పిలిచారు. ఆదిమూలం ను వ్యతిరేకించిన వారు, అధిష్టానం మాట వినక తప్పని పరిస్థితి వచ్చింది. కొందరు నేతలు మాత్రమే తిరుగుబాటు మంత్రం జపించారు. ఎన్నికల అనంతరం ఆదిమూలం ఘనవిజయం సాధించగానే, ఆ వర్గం కుట్రలకు తెరతీశారు. మొదట తెర వెనుక మౌనం వ్యతిరేకతగా మొదలైన ఈ పన్నాగం తర్వాత మహిళాను అడ్డుపెట్టే ప్రణాళికగా మారింది.

**వీడియో ఉచ్చు పన్నాగం పట్టు...**

ఒక మహిళను ఆధారంగా చేసుకుని ఎమ్మెల్యేపై మానసిక దాడి మొదలైంది. పథకం ప్రకారం, ఆమెతో పరిచయం ఏర్పరచి, తిరుపతిలోని ఒక హెూటల్‌లో కలవమని ప్రణాళిక రచించారు. రేణిగుంట తిరుపతి మార్గంలో సీక్రెట్ కెమెరాతో సన్నివేశాలు చిత్రీకరించారు. ఆ వీడియోలు తర్వాత ఒక వారం వ్యవధిలోనే ప్రసారమయ్యాయి. ఆ వీడియోలు బయటకు రాకముందే, సత్యవేడు నేతల్లో ఒకరు వారం రోజుల్లో ఎమ్మెల్యేను సస్పెండ్ చేయిస్తాం అని సవాల్ విసరడం అప్పట్లో చర్చనీయాంశమైంది. అదే జరిగింది కూడా. వీడియోలు బయటకు రాగానే పార్టీ అధిష్టానం వెంటనే సస్పెన్షన్ వేటు వేయడం– ఆ నేతల ఊహాజనితం కాదు, ముందే పన్నిన కుట్ర అని ఇప్పుడు స్పష్టమవుతోంది

**పదవుల కోసం కుట్ర... నియోజకవర్గం పైన పట్టు కోసం పోరు**

కేవీబీపురం, నారాయణవనం, సత్యవేడు మండలాలకు చెందిన ముగ్గురు నేతలు ఈ కుట్ర వెనుక ఉన్నారని విశ్వసనీయ సమాచారం చెబుతోంది. వీరంతా పదవులు, కాంట్రాక్ట్ పనులు, శ్రీ సిటీ ప్రాజెక్ట్ చుట్టూ తిరిగే వనరులపై ఆధిపత్యం కోసం ప్రయత్నించిన వర్గానికి చెందినవారు. తాము కోరుకున్నది సాధ్యం కాకపోవడంతో, ఎమ్మెల్యే బలాన్ని చెడగొట్టేందుకు మహిళను ఉపయోగించి పన్నాగం పన్నారు. ఒకరికి దేవాలయ కమిటీ చైర్మన్ పదవి రాకపోవడం, మరొకరికి కాంట్రాక్ట్ అవకాశాలు దక్కకపోవడం, ఇంకొకరికి రాజకీయంగా ప్రాధాన్యం తగ్గడం ఈ అసంతృప్తి వారిని ఒక వేదికపైకి తెచ్చింది. మనుగడ కోసమే అన్న పేరు పెట్టుకున్న ఈ కుట్ర, పార్టీ ప్రతిష్ఠను తాకినంత తీవ్రంగా, ఎమ్మెల్యే భవిష్యత్తును దెబ్బతీసేలా సాగింది.

**వెనుక ఉన్న నేతలు వెన్ను తట్టిన వారెవరు?**

ఈ మొత్తం కుట్రకు మెంటర్‌గా నిలిచిన నేత పేర్లు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం. వారిని వెన్ను తట్టి ప్రోత్సహించిన మరో కీలక నేత కూడా



ఉందన్న మాట వినిపిస్తోంది. హేమలత అనుచర వర్గం పన్నిన ఈ ప్రణాళికలో సత్యవేడు, నారాయణవనం, కేవీబీపురం వర్గ నేతలు చేతులు కలిపినట్లు అనుమానాలు ఉన్నాయి.

**ప్రజల సందేహాలు పార్టీ నిశ్శబ్దం**

ఎమ్మెల్యే సస్పెన్షన్ వేయకముందే కొన్ని నేతలకు ఆ విషయం ఎలా తెలిసింది?" వీడియోలు బయటకు వచ్చిన తర్వాత వెంటనే చర్యలు తీసుకున్న పార్టీ, ఆ వీడియోలు బయటపెట్టిన వారిపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? దళిత నేతపై కఠిన చర్యలు, కానీ కుట్ర చేసిన వారిపై మౌనం ఎందుకు? ఈ ప్రశ్నలు ఇప్పుడు కార్యకర్తల్లో, ప్రజల్లో ఉధృతంగా వినిపిస్తున్నాయి.

**కార్యకర్తల వేదన ... న్యాయం ఎప్పుడు?**

పార్టీ ఆదేశాలకు కట్టుబడి, కేసులు భరిస్తూ, ఎమ్మెల్యే గెలిపించడానికి పోరాడిన కార్యకర్తలు ఇప్పుడు నిరాశలో ఉన్నారు. మేము పార్టీ కోసం గడ్డుకాలంలో కష్టపడ్డాం, కానీ మా నేతను వదిలేసి, కుట్ర చేసిన వారిని కాపాడుతున్నారు అని వాపోతున్నారు. అధిష్ఠానం అందరికీ సమాన న్యాయం చేయాలనీ, కుట్రకారులను కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**ప్రజల తీర్పే అసలు తీర్పు...**

సత్యవేడు రాజకీయాలు ఇప్పుడు పూర్తిగా వేడి పుట్టిస్తున్నాయి. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చుట్టూ పుట్టిన ఈ వివాదం కేవలం వ్యక్తిగత ఘర్షణ కాదు, ఇది వర్గపోరు, పదవుల యుద్ధం, దళిత నాయకత్వంపై పరీక్ష. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్న నేతపై కుట్ర చేసిన వర్గం చివరికి బహిర్గతమవుతుందా? పార్టీ అధిష్ఠానం సమాన న్యాయం చేస్తుందా? ఈ ప్రశ్నలకు సమాధానం రాబోయే రోజుల్లో సత్యవేడు రాజకీయ వాతావరణాన్నే నిర్ణయిస్తుంది. ఆయన ఒక దళిత ఎమ్మెల్యే. సమాజంలో విలువలు కాపాడుతూ, ప్రజా సమస్యల కోసం పోరాడిన నేతను ఇలాగే ఉచ్చులో పడేసి, సస్పెండ్ చేయడం తగదు. పార్టీ అధిష్ఠానం వాస్తవాలు పరిశీలించి, త్వరలో మంచి నిర్ణయం తీసుకోవాలని కార్యకర్తలు, ప్రజలు కోరుతున్నారు.

**ప్రజలతోనే బలం... సేవతోనే సమాధానం**

సస్పెన్షన్ వేటు పడినప్పటికీ సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాత్రం వెనుకడుగు వేయలేదు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, సంక్షేమ పథకాలు అందేలా చూడటానికి ఇప్పటికీ గ్రామాలు, వాడల చుట్టూ తిరుగుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ప్రజల కోసం నిత్యం కష్టపడే ఆయనపై ఇలాంటి కుట్రలు కొనసాగడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది. ఆయన ఒక దళిత ఎమ్మెల్యే కావడం చేత ఇలాంటి చర్యలు చేయడం సరికాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. త్వరలో పార్టీ అధిష్ఠానం ఆయనపై తీసుకున్న నిర్ణయాన్ని పునఃపరిశీలించి, మంచి నిర్ణయం తీసుకుంటుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రహదారి పై దుమ్ముతో బెంబేలు ఎత్తుతున్న ద్విచక్ర వాహన దారులు

- ప్రతి రోజు నరకం చూస్తున్న ప్రజలు
- మైక్రో టవర్ కాలనీ నుండి విద్యానగర్ వరకు రోడ్డు పై దుమ్ము
- రహదారి వెడల్పు ఎంత..ఉపయోగిస్తున్న వెడల్పు ఎంత..
- సాగరమాల రహదారి భారీ వాహనాల వల్ల ప్రజలకు ఇక్కట్లు..
- రహదారి భద్రతా నియమాలు గాలికి వదిలేసిన ప్రభుత్వ అధికారులు..



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం మైక్రో టవర్ కాలనీ వద్ద నుండి విద్యానగర్ కు వెళ్లాలంటే ద్విచక్ర వాహనాలదారులు నిత్యం దుమ్ముతో నరకం అనుభవిస్తున్నారు. కారులో ప్రయాణించే అధికారులకు ఏం తెలుస్తుంది ప్రజలు ఇక్కట్లు, రెండు కిలో మీటర్ల ఉన్న రహదారి పూర్తిగా మట్టి దుమ్ముతో కమ్ముకు పోవడంతో సాగరమాల రహదారి నిర్మాణంలో భారీ వాహనాలు ప్రయాణిస్తుండటంతో వాటి వల్ల ఏర్పడ్డ మట్టితో తీవ్ర అసహనంతో ద్విచక్ర వాహనదారులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వారి గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక పోవడం ఒకటైతే, రహదారుల భద్రతా నియమాలు పూర్తిగా గాలికి వదిలేసిన అధికారులు. ఎంత గొప్పగా ఉన్న దుగరాజపట్నం రోడ్డు ఉన్న వెడల్పు ఎంత, వినియోగిస్తున్నా రహదారి వెడల్పు ఎంత అనే విషయాన్ని ఎవరు కూడా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సాగరమాల కాంట్రాక్టర్లు కొత్త రహదారి నిర్మించే లోపు ప్రజల ఆరోగ్యం దుమ్ము ధూళిలతో ప్రతి రోజు ప్రజలు నరకం చూపిస్తున్నారు. కనీసం వారి దగ్గర ఉన్న యంత్రాలతో అయినా దుమ్మును నియంత్రంచకపోవడం గమనార్హం. కారుల్లో ప్రయాణించే ప్రభుత్వ అధికారులు, ద్విచక్ర వాహనంలో ఒకటికి పది సార్లు ప్రయాణిస్తే స్వయంగా వారికి తెలుస్తుంది అని ప్రజలు కోరుకుంటున్నారు. నిత్యం దుమ్ముతో ప్రత్యక్షంగా నరకం చూస్తున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని పై అధికారులు చర్యలు తీసుకోవాలాసిందిగా కోరుతున్నారు...

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 29 వినతులు




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం

నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 29 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22 మంది కార్యాలయంకు వచ్చి వినతులు సమర్పించగా 7 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణలు తమ వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రాండ్ వరల్డ్ మార్గంలో చెత్త సేకరణ కేంద్రం ఏర్పాటు చేయడం వలన ఇబ్బందిగా ఉంది తొలగించాలని తాతయ్య గుంట గంగమ్మ ఆలయం మార్గంలో ప్రమాదంగా ఉన్న రావి చెట్టు తొలగించాలని వర్షాలు వస్తే బైరాగిపట్టేడ భగత్ సింగ్ కాలనీ నీటిమయం అవుతోంది పరిష్కరించాలని యూడీస్ బ్లాక్ అవుతోంది సరిచేయాలని అసంపూర్తిగా ఉన్న మాస్టర్ ప్లాన్ రోడ్డు పూర్తి చేయాలని శివజ్యోతి నగర్ లో అనధికారిక నిర్మాణాలు అడ్డుకోవాలని రైల్వే కాలనిలో డ్రైనేజి కాలువ మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఆయా సమస్యలను అధికారులకు పంపామని త్వరగా పరిష్కరించాలని డిప్యూటీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు...

## వల్లమాల పంచాయతీలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని వల్లమాల గ్రామ పంచాయతీలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ జొన్నల వెంకటరత్నమ్మ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి జలజశ్రీ పర్యవేక్షణలో చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధులు, రహదారులు, పాఠశాల పరిసరాలు, దేవాలయాలు, కాలనీలలో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాన్ని శుభ్రంగా పచ్చగా ఉంచడమే తమ లక్ష్యమని సర్పంచ్, వెంకట రత్నమ్మ తెలిపారు. ప్రతీ ఇంటి ముందు మొక్కలు నాటాలని గ్రామస్తులను పిలుపునిచ్చారు. జీవవైవిధ్యం పెంపు పర్యావరణ సంరక్షణ కోసం క్లీన్ అండ్ గ్రీన్ ముఖ్యమని ఆమె చెప్పారు. గ్రామం అందంగా మారితే



ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని పంచాయతీ కార్యదర్శి జలజశ్రీ అన్నారు. గ్రామంలో చెత్త సేకరణ, చేసేటటువంటి గ్రీన్ అంబాసిడర్లకి తడి చెత్త పొడి చెత్త వేరు వేరుగా అందించాలని తెలిపారు. స్వచ్ఛత పై స్థానిక యువకులు సైతం సేవా కార్యక్రమంలో పాల్గొని ఆదర్శంగా నిలిచారు. ప్రజల భాగస్వామ్యమే అభివృద్ధికి బలం అని సర్పంచ్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపై గ్రామ ప్రజల్లో చైతన్యం పెంపొందించాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. గ్రామ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు...

# చంద్రగిరిలోమామిడి రైతుల సమస్యలపై చర్చా వేదిక..!





ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: చంద్రగిరి ప్రాంతంలోని మామిడి రైతుల సమస్యలను 'వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రగిరిని కేంద్రంగా తీసుకుని ఒక ప్రత్యేక చర్చా వేదిక ఏర్పాటు చేయబడింది. ఇక్కడి రైతులు గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న కష్టాలు, ప్రభుత్వ సహాయాలు రాలేకపోవడం, గుజ్జు పరిశ్రమల సమస్యలు, మరియు మామిడి ఉత్పత్తుల సరైన ధరల కోసం వారి హక్కుల పరిరక్షణ వంటి అంశాలు చర్చించబడ్డాయి. చంద్రగిరిలోని మామిడి రైతులుచంద్రగిరి బైపాస్ రోడ్డులోని వైయస్ ఎమ్ ఆర్ కళ్యాణ మండపంలోసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యారాశి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 'ఇప్పుడు రైతులు తీవ్ర ఆర్థికనష్టంలో ఉన్నారు. ముఖ్యంగా, పంట సీజన్ ప్రారంభం కాగానే రావాల్సిన ప్రభుత్వ సబ్సిడీలు ఇంకా అందకపోవడం, రైతులను తీవ్రమైన ఒత్తిడికి గురిచేస్తోంది. పంట నష్టపోవడం, ఖర్చులు పెరగడం, మార్కెట్ లో సరైన ధరలు.అందకపోవడం ,రైతుల జీవితాలపై నేరుగా ప్రభావం చూపుతోందిఅన్నారు.మురగయ్య మాట్లాడుతూ రైతు సమస్యలు, "ప్రతి సీజన్ ప్రారంభంలో ప్రభుత్వ సబ్సిడీ రాలేకపోవడం వల్ల తీవ్రమైన ఆర్థిక నష్టానికి లోనవుతున్నా రని అన్నారు. ఇది కేవలం వ్యక్తిగత సమస్య మాత్రమే కాదుబీ జిల్లా ఆర్థిక పరిస్థితి, గ్రామీణ వృత్తి స్థిరత్వం, మరియు మామిడి పరిశ్రమలపై కూడా ప్రభావం చూపుతున్నదిఅని తెలిపారు.

**గుజ్జు పరిశ్రమ సమస్యలు...**

గుజ్జు పరిశ్రమ సమస్యలపై ఎదల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మామిడి ఉత్పత్తి ఎక్కువగా గుజ్జు పరిశ్రమలకు పంపబడుతుంది. కానీ ఆ పరిశ్రమలు కూడా గణనీయమైన సమస్యలను ఎదుర్కొంటున్నాయి. సరైన నిల్వ సౌకర్యాలు లేకపోవడం, రవాణా సమస్యలు, మరియు క్రమం తప్పిన ధరల కారణంగా, ఉత్పత్తి వ్యవస్థ అంతర్గతంగా ప్రభావితమవుతోంది. పరిశ్రమలు లాభం తక్కువగా రావడం, రైతులకు సరైన ధరలలో కొనుగోలు చేయకపోవడం వలన రైతులు తీవ్ర నష్టపోతున్నారు.

**మండీల వ్యవస్థ బలోపేతం...**

ఎంపీటీసీ ఔరంగజేబ్ మాట్లాడుతూ రైతులకు సమర్థవంతమైన మద్దతు అందించడానికి మండీల వ్యవస్థ బలోపేతం చేయడం అత్యవసరం. ప్రస్తుత వ్యవస్థలో, రైతులు ఎక్కువగా మధ్యవర్తుల ఆధీనంలో ఉంటున్నారు, ఇది వారి లాభాన్ని తగ్గిస్తుంది. ప్రతి మండలంలో మామిడి రైతుల సమస్యలను సమగ్రంగా పరిగణించగల, ప్రాధాన్యతా ప్రణాళికతో కూడిన వ్యవస్థను ఏర్పరచడం అవసరంఅన్నారు.

**ధరల స్థిరీకరణ...**

ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మామిడి ఉత్పత్తుల ధరలు చాలా సార్లు మారుతున్నాయి. రైతులు పంట తగిన ధరలో అమ్మకానికి రాలేకపోవడం వారి ఆదాయాన్ని అస్థిరత కలిగిస్తుంది. కాబట్టి, మార్కెట్ లో ధర స్థిరీకరణ పై చర్చించి, సకాలంలో పంట విక్రయం, సరైన ధరలు, మరియు ప్రభుత్వ మద్దతు విధానాలు అమలు చేయాలి. ముందున్న సీజన్ కోసం సమర్థవంతమైన సబ్సిడీలు, గుజ్జు పరిశ్రమల సాయం, మరియు ధరల స్థిరీకరణకు ప్రభుత్వ కార్యాచరణ రైతుల మానసిక ఒత్తిడి తగ్గించగలదు. చంద్రగిరి రైతులు మరిన్ని సవాళ్లను ఎదుర్కోకుండా, సమగ్ర మద్దతుతో ముందుకు నడవాలి. నేటి చర్చా వేదిక ద్వారా రైతుల సమస్యలను ప్రతినిధులు గుర్తించి, పరిష్కారం దిశగా ముందడుగు వేస్తారని ఆశిస్తున్నాం అన్నారు. అనంతరం చంద్రగిరిమండల తహశీల్దార్ కార్యాలయానికిచేరుకొనిడిప్యూటీ తహశీల్దార్ కుమామిడి రైతుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.

# పిజిఆర్ఎస్ అర్జీదారుల సమస్యల పై పరిష్కారం చూపాలి

## -ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 276 అర్జీలు - జిల్లా కలెక్టర్ డా,ఎస్. వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిది- తిరుపతి కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్ తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో పాటు డి ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు నారాయణవనం మండలం సుబ్బానాయుడు కండ్రిగ కు చెందిన లక్ష్మయ్య అను అతను ప్రమాదం వలన సుమారు మూడు సంవత్సరాల నుండి నడవలేని పరిస్థితిలో మంచం పై వున్నానని తనకు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరి కలెక్టర్ గారికి అర్జీని సమర్పించగా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా అర్జీదారుని దగ్గరకు వెళ్లి అతని పరిస్థితిని పరిశీలించిన వెంటనే ప్రత్యేక పెన్షన్ గా పరిగణలోకి తీసుకొని ప్రభుత్వానికి తగిన సిఫార్సులను తయారు చేసి పంపవలసిందిగా డిఆర్డిఎ పి డి, డిసి హెచ్ ఓ లను కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవిన్యూ-157, పౌర సరఫరాల శాఖ -10, సెర్ఫ్ -10, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -06, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -17, పోలీసు శాఖ -15, విద్యుత్ శాఖ -5, డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ -04, పబ్లిక్ హెల్త్ -03, హౌసింగ్ -2,టి టి డి - 01, తుడ-1, ఎండోమెంట్ -02, రిజిస్ట్రేషన్ - స్టాంప్స్-03, ఎ పి ఎస్ ఆర్టిసి -01,బ్యాంకింగ్-01, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ -1,రూరల్ వాటర్ సప్లై-02,అనిమల్ హుస్బండ్రి- 01, కాలేజి ఎడ్యుకేషన్-02,స్కూల్ ఎడ్యుకేషన్-05, భూగర్భ గనుల శాఖ-1, ఫిషరీస్ -01, వాటర్ రిసోర్సెస్ -1, బి సి వెల్ఫేర్ -01, ట్రైబల్ వెల్ఫేర్-02, సమగ్ర శిక్ష- 01, వెరసి మొత్తం 276 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లు

- అక్టోబర్ 7 వ తేదీన నారావారిపల్లెలో ముఖ్యమంత్రి పర్యటన
- భద్రత ఏర్పాట్లలో ముఖ్య మంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్
- పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్





ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్: 7 తేదీన నారావారిపల్లె లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ఎస్పీ సుబ్బరాయుడు, అడిషనల్ ఎస్పీలు, శాప్ చైర్మన్ రవి నాయుడుతో కలిసి పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రగిరి మండలం నారావారిపల్లెలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి ఈ నెల 07 న మంగళవారం ఉదయం 11.10 గంటలకు ఏ.రంగంపేట వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్ కు చేరుకుంటారని, అనంతరం అక్కడ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి నారావారిపల్లి చేరుకుంటారన్నారు. అనంతరం నారావారిపల్లెలో జరిగే కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం తిరిగి 1.40 గంటలకు ఏ.రంగంపేట వద్ద ఉన్న హెలిప్యాడ్ చేరుకుని విజయవాడకు తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలలో భద్రత ఏర్పాట్లు ను పకడ్బందీగా చేయాలని ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, హెలిపాడ్ వద్ద బారికేడ్ ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ తదితర ఏర్పాట్లపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

# ఎల్లసిరిలో వాహనాల తనిఖీలు

## ఎస్ ఐ చిన్న బాలరామయ్య



ప్రజభూమి ప్రతినిధి - చిట్టమూరు చిట్టమూరు మండలం ఎల్లసిరి గ్రామంలో ఎస్ ఐ చిన్న బలరామయ్య వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన పత్రాలు లేని పలు వాహనాలకు చలానాలు విధించారు. ఎస్ ఐ చిన్న బాలరామయ్య మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు సంబంధించి పత్రాలను కలిగి ఉండాలని, అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని,మద్యం తాగి వాహనాలు నడపరాదని, పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# నేడు నారావారిపల్లికి ముఖ్యమంత్రి

## నారా చంద్రబాబునాయుడు రాక..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా నారావారిపల్లి పర్యటన నిమిత్తం రానున్న నేపథ్యంలో, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, మరియు జిల్లా ఎస్పి ఏల్ సుబ్బరాయుడు, భద్రతలో భాగంగా 'చంద్రగిరి మండల పరిధిలోని నారావారిపల్లి లో హెలిపాడ్ నుండి ప్రోగ్రాం ప్రాంగణం వరకు కన్వాయ్ రిహార్సల్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన సజావుగా, భద్రతా పరంగా ఎటువంటి అంతరాయం లేకుండా జరిగేలా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఈపర్యటన ఏర్పాట్లలో పోలీస్, ఫైర్, హెల్త్, విద్యుత్, రెవిన్యూ,మున్సిపల్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్క్ ఫ్రం హెూం సర్వేల పై సచివాలయాల సిబ్బంది తో ఎంపీడీఓ సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు తిరుపతి జిల్లా వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు ఎంపీడీవో యం.సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని 12 సచివాలయాలకు సంబంధించిన సిబ్బందితో రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగింది.ఈ మీటింగ్ సందర్భంగా ఎంపీడీవో సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వారు జారీ చేసినటువంటి పి4,వర్క్ ఫ్రం హెూం సర్వేల పై సమీక్ష నిర్వహించారు. సిబ్బంది క్రమశిక్షణతో ఉంటూ పని పట్ల నిబద్ధతతో తప్పనిసరి హాజరు ఉండవలసిందిగా ఆదేశించారు అలాకాని యెడల క్రమశిక్షణ చర్యలు తీసుకొనబడును అని తెలిపారు. సచివాలయానికి వచ్చేటటువంటి ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ ప్రభుత్వం వారు ఇస్తున్నటువంటి సంక్షేమ ఫలాలను సకాలంలో గ్రామ ప్రజలు కు అందేలా చూడాలని సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు.

# ఎయిడ్స్ పై అవగాహన సదస్సు




ప్రజా ప్రతినిధి నాయుడుపేట టౌన్ తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో, నవ జీవన్ ఆర్గనైజేషన్ మేనేజర్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఎల్ ఏ సాగరం, మరియు విన్నమాల గ్రామంలో సోమవారం నాడు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నవజీవన్ ఆర్గనైజేషన్ మేనేజర్ బాలాజీ మాట్లాడుతూ, ఎయిడ్స్ రాకుండా ఎట్లాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించడం జరిగింది. ఎయిడ్స్ సోకిన తర్వాత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ప్రజలకు క్షుణ్ణంగా వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. తిరుపతి జిల్లాలో ప్రతి గ్రామంలో నవజీవన్ ఆర్గనైజేషన్ ద్వారా ఎయిడ్స్ పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు పాల్గొని ప్రజలకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. క్షయ వ్యాధి గురించి కూడా వివరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎల్ ఏ సాగర్ ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేసినందుకు చాలా ఆనందంగా ఉందని మేనేజర్ బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సులూరుపేట శాసనసభ్యులు, మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే రఫీ,ఓ డబ్ల్యు టి శ్రావణి, ఎం సాయి లక్ష్మి, పి .ఈ .లు, టిడిపి నాయకులు, పాల్గొనడం జరిగింది.

# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎద్దల ధనుంజయ్ రెడ్డికి మాతృవియోగం



ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి:- ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎద్దల ధనుంజయ్ రెడ్డి మాతృమూర్తి ఎద్దల నవనీతమ్మ ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. సోమవారం ఉదయం ధనుంజయ్ రెడ్డి స్వగ్రామం మానమాలలో అంత్యక్రియలు జరిగాయి. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు, సీనియర్ నాయకులు అత్తివరం గోపాల్ రెడ్డి, కురుగొండ సింగిల్ విండో అధ్యక్షుడు దారా అంకయ్య,పాడి వెంకట సుబ్బయ్య,శిరసనంబేడు విజయ్ భాస్కర్ రెడ్డి. మరియు వైఎస్సార్సీపీ నాయకులు దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పిండుకూరు మధుసూదన్ రెడ్డి తదితరులు మృతదేహానికి నివాళులు అర్పించి ధనుంజయ్ రెడ్డిని పరామర్శించారు. మరి కొంత మంది ప్రముఖ నేతలు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి పరసా రత్నం, స్థానిక సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మరియు సీనియర్ నాయకులు సత్య వరప్రసాద్ ఫోన్ ద్వారా ధనుంజయ్ రెడ్డిని పరామర్శించారు.

# శ్రీకాళహస్తిలో ఓట్ చోర్ గద్దిచోడ్ పై ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ : ఏఐసిసి పిలుపుమేరకు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆదేశాలతో, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం పై ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమం శ్రీకాళహస్తి పట్టణంలోని బృందావన కాలనీ నందు నిర్వహించారు తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు సద్వినియోగం చేయలేకపోతున్నారు. దీని ఫలితంగా ప్రజల అభిమతంతో ప్రభుత్వం ఏర్పడే పరిస్థితులు లేవు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు, ఓట్ చోర్ గద్దిచోడ్ ద్వారా ప్రజలను చైతన్యపరచి, వారి అభిప్రాయ సంతకాలను సేకరించే కార్యక్రమాన్ని రాబోయే రోజుల్లో మరింత విస్తృతంగా చేపడతాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, మండల యువజన అధ్యక్షులు నవీన్, స్వామినాథన్, అరుణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 10

మంగళవారం 07, అక్టోబర్ 2025

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. దేవస్థానం దక్షిణ గోపురం వద్ద మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, మాజీ చైర్మన్ అంజూరూ తారక శ్రీనివాసులు తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక రాహు కేతు పూజ, స్వామి దర్శనం అనంతరం వేదపండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రఖ్యాతిగాంచిన కలంకారి కండువా, స్వామి అమ్మవార్ల కలంకారి చిత్రపటాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, లోకేష్ యాదవ్, మున్నా రాయల్, ఉత్తరాజి శరవణ కుమార్, బుల్లెట్ జై శ్యామ్ రాయల్, కంట ఉదయ్ కుమార్, ముత్తు, కంచి గురవయ్య, మొద్దుమూడి రవి, చుక్కల కిరణ్, శివ, సూర్య, సతీష్, రాము, దినేష్, యాకూబ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారావారిపల్లెలో ముఖ్యమంత్రి సందర్శన - ఏర్పాట్లను పరిశీలించిన తుడా చైర్మన్..!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

రాష్ట్రముఖ్యమంత్రి తమ్ముడు, నారా రామ్మూర్తి నాయుడు 11వ నెల విస్తర కార్యక్రమం మంగళవారం నారావారి పల్లెలో జరగనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా నారావారిపల్లెకు రానున్న నేపథ్యంలో, కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను సోమవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు.

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తి పట్టణంలోని దర్గామిట్ట సమీపంలో గల స్వర్ణముఖి నదిలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టబడింది. నదిలో ప్రతిరోజు సుమారు 20 ఎద్దుల బండ్లు ద్వారా ఇసుక తరలిస్తూ గుంతల మయంగా మారింది. దీంతో స్వర్ణముఖి నదిలో గుంతల మయంగా మారడంతో డ్రైనేజీ నీళ్లు త్రాగునీటి పైపులకు వచ్చి త్రాగునీరు కలుషితమవుతుందని దర్గామిట్ట కాలనీ వాసులు వాపోయారు. సమస్యను శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. శ్రీకాళహస్తి పట్టణ టిడిపి అధ్యక్షులు విజయ్ కుమార్, సీఐ గోపి సహకారంతో టిడిపి నాయకులు షేక్ షఫీ, రూకేష్ ఆధ్వర్యంలో ఇసుక అక్రమ రవాణా కాకుండా ట్రెంచ్ ఏర్పాటుచేసి దారులు లేకుండా అడ్డుకట్ట వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఆ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త మారి కుప్పంలో గ్రామీణ ఉపాధి హామీ పథక గ్రామసభ

### -కార్యక్రమంలో సర్పంచ్ నాగమ్మ, కార్యదర్శి ఉష

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

సత్యవేడు మండలం కొత్త మారి కుప్పం లో సర్పంచ్ నాగమ్మ ఆధ్వర్యంలో కార్యదర్శి ఉష అధ్యక్షతన గ్రామీణ ఉపాధి హామీ పథక కూలీ పనులను గుర్తించి ఆమోద గ్రామసభ నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ గ్రామ సభకు కొత్త మారి కుప్పంలోని పలువురు ఉపాధి కూలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమ్మ, కార్యదర్శి ఉష మాట్లాడుతూ ఉపాధి కూలీలకు దినసరి వేతనం, సరిపడ్డ పని కొలతలు వంటి అంశాలపై చర్చించడం జరిగినదన్నారు. ఈ గ్రామపంచాయతీ పరిధిలోని 15 పనులను 2025- 2026 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించాడానీకి గుర్తించి చర్చించి ఆమోదించామన్నారు. ఈ సందర్భంగా పంచాయతీలోని అమాసి రెడ్డి కండ్రిగ గ్రామానికి వెళ్లే రహదారి నిర్మాణం అత్యవసరంగా చర్చించి తీర్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కోషి, అంగన్వాడీ కార్యకర్త వెన్నెల, ఫీల్డ్ అసిస్టెంట్ వరలక్ష్మి, ఆశాలు శకుంతల, సుజాత, పలువురు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

- రక్తదానం, వైద్య ఆరోగ్యంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి
- ప్రజలందరికీ ఉపయోగపడేలా సొసైటీ విధి విధానాలు రూపొందించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తిరుపతి జిల్లా శాఖ వార్షిక సాధారణ సమావేశం జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్ నిర్వహించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో వార్షిక సాధారణ సమావేశం అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కమిటీని దాదాపు వంద మంది సభ్యుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గంను ఎన్నుకొని 11 మంది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులందరిచేత ప్రమాణ స్వీకారం చేయించి తరువాత చైర్మన్, వైస్ చైర్మన్, ట్రెజరర్ లను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. వివిధ రంగాలకు చెందిన ఎనిమిది మంది సభ్యులు కూడా కొత్త నిర్వహణ కమిటీలో ఎన్నికయ్యారని, కొత్త బృందం యువశక్తి, అనుభవం మరియు నాయకత్వ నైపుణ్యాల సమ్మిళితంగా ఏర్పడి, దూరదృష్టి మరియు సేవాభావంతో ముందుకు సాగాలని, ఈ నాయకత్వం కింద, తిరుపతి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ "కరుణతో, నిబద్ధతతో మానవ సేవ" అనే రెడ్ క్రాస్ ధ్యేయాన్ని ముందుకు తీసుకెళ్లి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుపతి జిల్లాను ఆదర్శ శాఖగా ఎదిగేందుకు కృషి చేయాలని, వారి వారి విధులను సేవా భావంతో నిర్వహించాలని తెలిపారు. ఈ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించు విధి విధానాలపై జిల్లా మరియు డివిజన్ స్థాయిలలో సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అధ్యక్షుడిగా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు, ప్రముఖ వైద్య నిపుణులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ జాతీయ అధ్యక్షులు మరియు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్. దేశవ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కి నాయకత్వం వహించిన రెండవ తెలుగు వ్యక్తి. సేవాభావం, దాతృత్వం, దూరదృష్టి కలిగిన వ్యక్తి అని తెలిపారు. ఉపాధ్యక్షుడిగా మయూర్ గుడ్లూరు, కార్యదర్శిగా డాక్టర్ ప్రతీత్, ట్రెజరర్ గా జి.వి. సుబ్బారావు మరియు కృష్ణ కుమార్, డాక్టర్ శ్రీమతి భారతి, గుణశేఖర్, శ్రీనివాసులు రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి,సి. శివకుమార్, మరాటి శ్రీనివాస్, ఎన్.ఎస్. రవి లను సభ్యులుగా దాదాపు 100 మంది సభ్యులు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ట్రెజరర్ రామచంద్ర రాజు రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడిగా హాజరై ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రతీత్ వార్షిక కార్యాచరణ నివేదిక, ఆడిట్ చేసిన ఆర్థిక నివేదికను సమర్పించారు. తిరుపతి శాఖ గత సంవత్సరంలో చేపట్టిన విస్తృత మానవతా సేవా కార్యక్రమాలు, ఆరోగ్య, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. నివేదికల అనంతరం కొత్త నిర్వహణ కమిటీ ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా, న్యాయంగా నిర్వహించబడి, సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో కొత్త బృందం ఎన్నికైందని తెలిపారు.

## కొన్ని ఏళ్ల కల నెరవేరింది నందుకు చాలా సంతోషం

- 12న 10వ వార్షికోత్సవ మహాసభ
- లీగల్ గా ఎదగాలన్నది అజెండా
- సహకరించిన ప్రజా ప్రతినిధులు కు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు
- సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు









ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి ప్రెస్ క్లబ్

శ్రీ భక్త కనకదాసు విగ్రహన్ని ఏర్పాటు చేయాలన్నది కొన్ని ఏళ్ల కల నెరవేరింది నందుకు చాలా సంతోషంగా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కురుబ, కురుమ,కురవ సంఘం నాయకులతో కలసి రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ భక్త కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అనేకమంది నాయకులతో అధికారులతో కలిసి అనేకసార్లు ప్రయత్నించామని నేటికి ఆకల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ విగ్రహ ఆవిష్కరణకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు కుల బాంధవులకు అధికారులకు ఆత్మీయులకు అలాగే మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 12వ తేదీన గుంటూరు విజయవాడ హైవే పక్కన ఉన్న సి ఎస్ ఆర్ కనకదుర్గ కళ్యాణ మండపం నందు ఆ సంఘం పదవ వార్షికోత్సవ సభను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు అనేక కార్యక్రమాలతో వస్తున్నామని తెలిపారు. ఈ సంఘం ఏర్పాటు చేసి 9 సంవత్సరములు పూర్తయినదని అలాగే ఈ సంఘం యొక్క ఉద్దేశం కురబ కురుమ కురవ వారు లీగల్ గా ఎదగాలన్నదే ఈ సంఘం అజెండా అని అందుకు పార్టీలకతీతంగా కుల నాయకులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నానన్నారు . సౌత్ ఇండియా ఓబీసీ సెమినార్ కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమాలకు దేశంలోని ఉత్తరాది నుంచి ఆరు రాష్ట్రాలు దక్షిణాది దేశాల నుంచి ఆరు రాష్ట్రాల ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. అలాగే 13వ తేదీ నుంచి ఆ సంఘం గ్రామ స్థాయిలో మండల స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో కార్పొరేషన్ స్థాయిలో మరియు జిల్లా స్థాయిలో కమిటీలు వేసుకొని రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రస్తుతం ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులు సూచనలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు . ఆ సంఘం బైలా ప్రకారం ఎన్నికలు నిర్వహించి నాయకులను ఎన్నుకుంటామని ఇందులో పార్టీలకతీతంగా కుల బాంధవులు కలిసి ఈ సంఘం కోసం పనిచేయాలని కోరుతున్నామని తెలిపారు. ఈ సంఘం అభివృద్ధి చెందితే తమ కులంలోని పిల్లలు విద్యా ఉద్యోగాలలో అలాగే ఆర్థికంగా ఎదుగుతారని కుల నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలని పార్టీలు పార్టీ నాయకులు ఐదేళ్లు ఉంటారు. ఆ తర్వాత ఇంకొకరుంటారు, పార్టీలను పక్కనపెట్టి కులం కోసం ఆర్ కృష్ణయ్య గత కొన్ని సంవత్సరములుగా అనేక పోరాటాలు చేసి ఎన్నో సాధించారని అలాగే ఈ సంఘంలో ప్రతి ఒక్కరు కులం కోసం కష్టపడాలని ఆ సంఘం ప్రజలు అభివృద్ధి చెందాలని ధ్యేయంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబ కురుమ కురవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జబ్బల శ్రీనివాసులు,లాయర్ రవిశంకర్ – అన్నమయ్య జిల్లా కురవ సంఘం గౌరవ అధ్యక్షులు, తరిగొండ ఈశ్వరయ్య అధ్యక్షులు, శ్రీనివాసులు –తంబళ్లపల్లి అధ్యక్షులు, రామాంజులు– మదనపల్లి అధ్యక్షులు, రవి –చిన్నమండెం అధ్యక్షులు, నాగేంద్ర– లక్కిరెడ్డిపల్లి అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు

## ఇద్దరు నిందితులు అరెస్టు

- ప్రవీణ్ పై జరిగిన దాడికేసులో ఇద్దరు నిందితులు అరెస్టు
- సత్యవేడు సిఐ మురళి నాయుడు
- నిందితులను రిమాండుకు పంపిన ఎస్సై రామస్వామి



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజవర్గం వరదయ్యపాలెం మండలం కంచరపాలెం గ్రామానికి చెందిన ప్రవీణ్ పై జరిగిన దాడికేసుకు సంబంధించి స్థానిక పోలీస్ అధికారులు ఇద్దరు నిందితులను ఆదివారం రాత్రి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో సత్యవేడు హరిజనవాడకు చెందిన నిందితులు రవి(25),తమ్ముడు పవన్(22) ఉన్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సిఐ మురళి నాయుడు సోమవారం వెల్లడించారు. వరదయ్యపాలెం మండలం చిన్నపాండూరులో నెల క్రితం చోటు చేసుకున్న సంఘటన దృష్టిలో ఉంచుకొని సత్యవేడులో ప్రవీణ్ పై సత్యవేడు హరిజనవాడకు చెందిన రవి, ఆయన తమ్ముడు పవన్, పృధ్వి దాడికి తెగబడి తీవ్రంగా గాయపరిచారు. దీనిపై బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిందితులు రవి, పవన్ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తదనంతరం నిందితులను న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా రిమాండ్ విధించినట్టు ఎస్సై రామస్వామి పేర్కొన్నారు. సీఐ మురళి నాయుడు కథనం ప్రకారం వరదయ్యపాలెం మండలం చిన్నపాండూర్ కాయ కూరల సంతలో నెల క్రితం కంచరపాళ్యానికి చెందిన ప్రవీణ్ కుటుంబ సభ్యులకు రవి కుటుంబ సభ్యులకు మధ్య జరిగిన చిన్నపాటి ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణను దృష్టిలో ఉంచుకున్న రవి పథకం ప్రకారం ప్రవీణ్ కొరకు కాపు కాశారు. ఇటీవల సత్యవేడు హరిజనవాడకు అత్తవారింటికి వచ్చిన ప్రవీణ్ ను అదును చూసి రవి, తన తమ్ముడు పవన్, పెద్దమ్మ కుమారుడు పృథ్వీరాజ్ తో కలిసి విచక్షణారహితంగా మూకుమ్మడి గా దాడి చేశారు. ఈ ఘటనలో ప్రవీణ్ కు తీవ్ర గాయాలతో రక్తస్రావమైంది. ఇందుకు సంబంధించి బాధితుని ఫిర్యాదు మేరకు సత్యవేడు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పరార్ లో ఉన్న నిందితులను ఆదివారం రాత్రి ప్రణాళిక చేసి సీఐ మురళి నాయుడు ఆదేశాలతో ఎస్సై రామస్వామి రవి, పవన్లను సత్యవేడు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణములో అరెస్టు చేశారు. నిందితులను సత్యవేడులోని జ్యుడీషరీ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టి సత్యవేడు సబ్ జైలుకు రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ మురళి నాయుడు హెచ్చరిస్తూ సత్యవేడు సర్కిల్ పరిధిలో చట్ట విరుద్ధమైన ఏ కార్యకలాపాన్ని సహించేది లేదన్నారు. సాధారణ జనానికి ఆటంకం కలిగించే రౌడీ మూకలను కూకటి వేర్లతో సహా పెకిలిస్తామన్నారు. కాయకూరల సంతల వద్ద ఎలాంటి సంఘవిద్రోహక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలి అని కోరారు. ప్రజలు వారున్న ప్రాంతాల్లో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు చేసే వారిని గురించిన విషయాన్ని సిఐ మురళి నాయుడు సెల్ నెంబరు 94 4 3 796766 కు గాని, ఎస్సై రామస్వామి నెంబరు: 94437967 67 కు గాని, 100 కు గాని కాల్ చేసి తెలియజేయాలి అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రామస్వామి, ఏఎస్ఐ చంద్రశేఖర్ నాయుడు, ఈశ్వర్ రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పాటూరి సుబ్రహ్మణ్యం పుణ్యారాధన



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

సంస్కృత పాఠశాల ఆవరణలో సోమవారం శ్రీ సాధు రామలింగ స్వామి అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ పాటూరి సుబ్రహ్మణ్యం ప్రథమ పుణ్యారాధన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మచారి రామేశ్వర స్వరూప్ స్వామివారి పర్యవేక్షణలో ఉదయం సుప్రభాతం, గీతా పారాయణం, రుద్రాభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ట్రస్ట్ కార్యదర్శి పరమాత్మ నందగిరి స్వామివారి అధ్యక్షతన జరిగిన సభలో పరబ్రహ్మనందగిరి స్వామి, శివానందగిరి స్వామి, సదానంద స్వామి పాల్గొని ఆధ్యాత్మిక సందేశం అందించారు.తరువాత పేదలకు వస్త్ర దానం చేపట్టారు. కార్యక్రమంలో పలువురు పుర ప్రజలు పాల్గొని సుబ్రహ్మణ్యం కి ఘన నివాళులు అర్పించారు.

# ఆర్థిక వనరులతో పంచాయితీలు అభివృద్ధి

- పంచాయతీ సెక్రటరీల శిక్షణ కార్యక్రమం
- ప్రతి పంచాయతీ ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలి.
- శిక్షణలో పరిపాలన అధికారి త్రివిక్రమ రావు.





ప్రజాభూమి ప్రతినిది- సత్యవేడు: ప్రతి పంచాయతీ అభివృద్ధి చెందాలంటే ఆర్థిక వనరులు కూడా ఎంతగానో ఉపయోగపడుతాయని తిరుపతి జిల్లా సత్యవేడు మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమ రావు సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన స్థానిక వనరుల పై సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక వనరులు ఎలా పెంచుకోవాలన్న అంశంపై రిసోర్స్ పర్సన్లు హరీష్, మణికంఠ, శివయ్య వివరించారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారి త్రివిక్రమరావు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో నూటికి నూరు శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలన్నారు. దీంతోపాటు స్థానిక ఆర్థిక వనరులను పెంచుకోవడంపై దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా భవన నిర్మాణాలకు సంబంధించి అనుమతులు, దుకాణాలకు సంబంధించి లైసెన్సులు, గ్రామ పరిధిలో ఉన్న పంచాయతీకి సంబంధించిన ఆస్తుల లీజు వేలం వంటి వాటిపై దృష్టి సారించాలని ఆయన వివరించారు. అయితే చాలా పంచాయతీల్లో భవన నిర్మాణాలకు సంబంధించి పంచాయతీ అనుమతులు తీసుకోవడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. దీనిపై పంచాయతీ సెక్రెటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దృష్టి సారించి చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి దినపత్రిక ప్రజల పక్షాన నిలబడాలి- కూరపాటి శంకర్ రెడ్డి

## - తిరుపతి జిల్లా ప్రజల గొంతుకగా ముందుకు సాగుతున్న ప్రజాభూమి



ప్రజాభూమిప్రతినిధి(గజేంద్ర) - వరదయ్యపాలెం

సత్యవేడు నియోజకవర్గం లోని వరదయ్యపాలెం మండల ప్రముఖుల సమక్షంలో ప్రజాభూమి తిరుపతి ఎడిషన్ ప్రారంభం అయిన సందర్భంగా పత్రికకు ఆశీస్సులు, ఆకాంక్షలు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెంలో సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా ప్రారంభమైన ప్రజాభూమి పత్రిక ప్రజల పక్షాన నిలబడి పత్రికా రంగంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యలు, సామాన్యుల ఆవేదన, పక్షపాతం లేని జర్నలిజం లక్ష్యంగా ప్రజాభూమి ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా శంకర్ రెడ్డి తెలిపారు. ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకురావడం, వారి సమస్యలను నిర్మొహమాటంగా వెలుగులోకి తేవడం పత్రికల ప్రధాన ధ్యేయమని, ప్రజాభూమి అదే మార్గంలో ముందుకు సాగాలని తెలియజేశారు. అనంతరం మాజీ శాసన సభ్యులు హేమలత మాట్లాడుతూ, తాను ప్రజా సేవలో ఉన్నప్పుడు మీడియా ఎంత సహకరించిందో గుర్తుచేసుకున్నారు. ప్రజాభూమి కూడా ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వేదిక అవుతుందని పత్రిక ఎప్పుడూ పక్షపాతం లేకుండా, నిజాయితీతో ముందుకు సాగితేనే ప్రజల నమ్మకం పొందుతుందని అన్నారు. ప్రజాభూమి కూడా అదే మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వరదయ్యపాలెం టిడిపి మండల అధ్యక్షులు పి యుగంధర్ రెడ్డి ప్రశంసలు కురిపిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో పత్రిక పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా వాస్తవాలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేయాలని, ప్రజాభూమి ఆ దిశగా ముందుకు సాగాలని అయన ఆకాంక్షించారు. నూతన సింగిల్ విండో చైర్మన్ నంద కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై చైతన్యం కలిగించడం పత్రికల ముఖ్య కర్తవ్యమని అన్నారు. ప్రజాభూమి ఎల్లప్పుడూ నిజాయితీతో కూడిన జర్నలిజం కొనసాగిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు,సామాజిక వర్గాల అభివృద్ధి, వెనుకబడిన వారి సమస్యలను పత్రికలో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజాభూమి సామాన్యుడి పక్షాన నిలబడుతుందన్నారు. చిలమత్తూరు చర్పంచ్ కిషోర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. ప్రజాభూమి జిల్లా స్థాయి సమస్యలను రాష్ట్రం దాకా తీసుకెళ్లే వేదిక కావాలని ఆకాంక్షిచారు, ప్రజలకు అద్దం పట్టే పత్రికలు సమాజాన్ని మేల్కొలుపుతాయని జిల్లాలో జర్నలిజం రంగానికి ప్రజాభూమి కొత్త దిశ చూపుతుందని అన్నారు. జిల్లా సమస్యలను నిర్మొహమాటంగా ప్రతిబింబిస్తుందని అభిలాషించారు. ఈ కార్యక్రమం లో మండల టీ డి పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక



ప్రజా భూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లా కార్యవర్గ ఎన్నిక సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి జిల్లాకి ఎప్పటిలాగానే జిల్లా కలెక్టర్ ప్రెసిడెంట్ గా డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు. డిఆర్ఓ జి.నరసింహులు వైస్ ప్రెసిడెంట్ గా ఉంటారు. కార్యదర్శిగా డాక్టర్ ప్రతీత్ ఉంటారు. ఎన్నుకోబడిన ఈ కొత్త కార్యవర్గంలో చైర్మన్ గా డాక్టర్ దగ్గుమాటి.హరి రావు, వైస్ చైర్మన్ గా డాక్టర్ గుడ్లూరు.మయూర్ ను ఎన్నుకోవడం జరిగినది. జీవీ సుబ్బారావుని కోశాధికారి మెంబెర్లు కె.కృష్ణకుమార్, ఎన్.ఎస్.రవి, ఎం. శ్రీనివాస్, డాక్టర్ టి.భారతి, సి.శివ కుమార్, బుల్లిరెడ్డి, ఎం. శ్రీనివాసులు రెడ్డి, ఎం.గుణశేఖర్ ఎన్నుకోవడం జరిగినది. ఈ నూతన కార్యక్రమం వర్గ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేస్తామనే ఆశభావం వ్యక్తం చేశారు. చైర్మన్, వైస్ చెర్మన్ మాట్లాడుతూ..కలెక్టర్ సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తగా బ్లడ్ బ్యాంకుని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# దోబీ ఘాట్ స్థలంలో ఇల్లు నిర్మించిన వాటిని తొలగించండి

## స్థలాన్ని కాపాడాలని కోరుతూ తిరుపతిరూరల్ తహసీల్దారు వినతి

## ఆక్రమించుకున్న ఇల్లును కూల్చకపోతే ఆందోళన చేస్తాం సిపిఎం



ప్రజాభూమిప్రతినిధి(ప్రసాద్) - తిరుచానూరు

తిరుపతి రూరల్ వేదాంతపురం పంచాయతీలో 2014 సర్వే నెంబర్లు 56 సెంట్లు గల విలువైన భూమిని కొంతమంది పెత్తందారులు ఆ గ్రామ మాజీ సర్పంచ్ చిరంజీవి రెడ్డి ముదిరాజ్ చంద్ర అనే వ్యక్తులు ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకుంటున్నారు వారి పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ తహసీల్దారుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి రూరల్ కార్యదర్శి కే సుమన్ సిఐటియు జిల్లా నాయకులు జి చిన్న బాబు రజక సంఘం అధ్యక్షులు శంకర్ విజయ్ ధన, మధుకుమార్ తదితరులతో కలిసి తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం వేదాంతపురంలో 20 కోట్ల కలగా రజకుల దోబీ ఘాటును ఆక్రమించుకోవడం అన్యాయం అన్నారు. గత 2006 నుంచి ఇప్పటివరకు ఆ దోబీ ఘాట్ లోకి పోనీయకుండా అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారు అని తెలిపారు. ధోబి ఘాట్ లోకి వెళ్లి బట్టలు ఉతకడానికి ప్రయత్నం చేస్తే గతంలో రజకుల పైన దాడి చేసి గాయపరచడం జరిగింది అని అప్పటినుంచి ఇప్పటివరకు పోరాడుతూనే ఉన్నాము అయినా దోబి ఘాటి స్థలాన్ని సాధించలేకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాబట్టి ఆ స్థలాన్ని రజకులకు ఇప్పించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తుంది అని తెలియజేశారు. లేనిపక్షంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందర పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే వివాహా వార్షికోత్సవం వేడుకలు

## - శ్రీ అర్ధనారీశ్వర స్వామి వారికి అభిషేకం, భక్తులకు అన్నదానం





ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆయన సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి దంపతులు తమ వివాహ బంధం 30 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఘనంగా వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా దంపతులు శ్రీ అర్ధనారీశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక అభిషేక సేవలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు, పేదలకు అన్నదానాన్ని తమ చేతుల మీదుగా నిర్వహించారు. వివాహ మహోత్సవ వేడుకలో శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దంపతులకు పూలదండలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, పగడాల రాజు, కోవి చంద్రయ్య నాయుడు, రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, మున్నా రాయల్, ఉత్తరాజి శరవణ కుమార్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, రామచంద్ర రెడ్డి, కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, శివకుమార్ యాదవ్, పంతులు, పసల సురేష్, పులి రామచంద్ర, మధు రెడ్డి, ముని కృష్ణ రెడ్డి, ముని రెడ్డి, కోలూరు హరి నాయుడు, లీలా, సెన్నీర్ కుప్పం శేఖర్, పత్తిమని, ఫజల్, మొగరాల గణేష్, ఆశ కిరణ్, పెరుమాళ్ చౌదరి, ప్రసాద్, అప్పిని సుధాకర్, ముద్దుమూడి రవి, తుకివాకం ముని, బాబు, వెంకటేశ్వర్లు నాయుడు, బావాజీ, జై కృష్ణారెడ్డి, సతీష్, యాకూబ్, సురేష్ పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లర్‌కు రెండేళ్లు జైలు శిక్ష...

## - రూ.20 వేల జరిమానా



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు/ సత్యవేడు : కేవిబిపురం మండలం పరిధిలో ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో నిందితుడికి కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.20 వేల జరిమానా విధించింది. ఆర్.ఎస్.ఎస్. ఏ.డి.జె. కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి తీర్పు ప్రకారం, నారాయణవనం మండలం ఎరికంబట్టు గ్రామానికి చెందిన ఏలుమలై రెడ్డి కుమారుడు టీ. సురేష్ (22) ఎర్రచందనం స్మగ్లింగ్‌లో పాల్గొన్నట్లు రుజువై, అతనికి శిక్ష విధించారు. కే.వి.బి.పురం మండలం నిషేధిత రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఎర్రచందనం చెట్లను నరికివేసి తమిళనాడుకు తరలించే ప్రయత్నంలో పోలీసులకు చిక్కిన సురేష్‌పై 2015లో క్రైమ్ నంబర్ 13/2015 కింద కేసు నమోదైంది. ఈ కేసు విచారణలో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ఆయన పర్యవేక్షణలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమరనారాయణ ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాలు సమర్పించడంతో నిందితుడు దోషిగా తేలాడు. తీర్పు అనంతరం నిందితుడిని చిత్తూరు జిల్లా జైలులోకి తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడే వారికి ఇది ఒక గట్టి హెచ్చరికగా నిలుస్తుందని ఎస్పీ సుబ్బారాయుడు హెచ్చరించారు. అంతేకాక, ఈ కేసులో న్యాయపరమైన చర్యలకు సహకరించిన ఎస్సై వెంకటేష్, కోర్టు సిబ్బందిని అభినందించారు.

# వాహన పూజలకు ఎంతో విశిష్టత

## -తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నగరం

ఎన్నో తరాలుగా దసరా పండుగ మొదలుకుని దీపావళి పర్వదినం వరకు వాహనాలకు పూజలు చేయడం ఎంతో విశిష్టతగా భావిస్తామని తుడా చైర్మన్ అండ్ టీటీడీ ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. తుడా వైస్ చైర్మన్ హెూదాలో పాల్గొన్న తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి తుడ ఆఫీసులోని వాహనాలకు సోమవారం వాహన పూజ నిర్వహించారు. ముందుగా వేద మంత్రాల మధ్య దుర్గామాతకు పూజలు చేశారు. అనంతరం అధికారిక వాహనాలకు పూల మాలలతో ముస్తాబు చేశారు. గుమ్మడి కాయలు కొట్టి దిష్టి తీశారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఉద్యోగులు, సిబ్బందికి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ చేతుల మీదుగా సిబ్బందికి కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుడా అధికారులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు...

# 7న పౌర్ణమి గరుడ సేవ



ప్రజాభూమిప్రతినిధి - తిరుమలజ

తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 07వ తేదిన పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.

# సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై మతోన్మాదుల దాడి

## దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి- సిపిఐ (యం) డిమాండ్

## ఈ ఘటనపై పవన్ కళ్యాణ్ బలపరుస్తారా? వ్యతిరేకిస్తారా? చెప్పాలి




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్: సనాతన ధర్మానికి అవమానం జరిగిందన్న పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గవాయ్ పై మతోన్మాద అడ్వకేట్ ఒకరు కోర్టులో అందరూ చూస్తుండగానే చెప్పు విసరటం దేశంలో నెలకొన్న దుస్థితికి అద్దం పడుతున్నది అని తిరుపతి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాని నాగరాజు మండిపడ్డారు. సోమవారం ఒక ప్రకటనలో నాగరాజు వివరాలు తెలుపుతూ మోడీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ఇప్పటివరకు ధ్వంసం చేసా వచ్చారన్నారు. ఇప్పుడు బహిరంగంగా సనాతనధర్మ పరిరక్షణ పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే చెప్పు విసరటం రాజ్యాంగానికి, దేశ ప్రజలకు అవమానమన్నారు. ఇదే సనాతన ధర్మం అని ప్రధానమంత్రి భావిస్తున్నారా? జాతికి దీనిపై ప్రధానమంత్రి జవాబు చెప్పాలన్నారు. సనాతన ధర్మం పేరుతో ప్రచారం చేస్తున్న పవన్ కళ్యాణ్ దీన్ని బలపరుస్తారా వ్యతిరేకిస్తారా కూడా చెప్పాలన్నారు. ఇలాంటి ఘటనలే సనాతన ధర్మం యొక్క అసలు రూపాన్ని వ్యక్తపరుస్తున్నదన్నారు. కేవలం దళితుల నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన గవాయ్ లాంటి వారిని చూసి సహించలేక చేసిన అగ్రకుల మతోన్మాద చర్య. సిపిఐ (యం) జిల్లా కమిటీ ఖండిస్తూ ఉన్నదన్నారు. దోషులపై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేసిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సనాతన ధర్మ వాదుల్ని అరికట్టాలని సీపీఐ(యం) కమిటీ సమావేశం డిమాండ్ చేస్తున్నదన్నారు.

# వయోవృద్ధుల దర్శనం పై పుకార్లను నమ్మవద్దని భక్తులకు టీటీడీ మరో మారు విజ్ఞప్తి



ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

వయోవృద్ధుల దర్శనానికి సంబంధించి తప్పుదోవ పట్టించే కొన్ని వార్తలు సోషల్ మీడియాలో గత కొంతకాలంగా చక్కర్లు కొడుతున్నాయి. ఇవి పూర్తిగా అవాస్తవం అని టిటిడి అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవం ఏమిటంటే, ప్రతిరోజు 1000 మంది వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం టిటిడి మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్ కోటాను విడుదల చేస్తోంది. టికెట్ పొందిన వ్యక్తికి రూ.50/- ఒక లడ్డూ ఉచితంగా లభిస్తుంది. తిరుమలలోని తిరుమల నంబి ఆలయానికి ఆనుకుని ఉన్న సీనియర్ సిటిజన్/పిహెచ్‌సి లైన్ ద్వారా ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. కావున సోషల్ మీడియా లో ప్రచారం అవుతున్న ఇలాంటి తప్పుడు వార్తలు లేదా వదంతులను నమ్మవద్దని టీటీడీ భక్తులకు మరోమారు విజ్ఞప్తి చేస్తున్నది.

# వైసీపీ కోట మండలం మహిళా అధ్యక్షురాలుగా రేష్మ నియామకం



ప్రజాభూమి ప్రతినిధి - కోట

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోట మండల మహిళా అధ్యక్షురాలుగా కోట పట్టణాని చెందిన షేక్ రేష్మ నియమించబడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశానుసారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్సీ మేరీగ మురళి సహకారంతో మండల మహిళా అధ్యక్షురాలుగా బాధ్యత చేపట్టారు. ఇటీవల గూడూరులోని ఎమ్మెల్సీ మేరీగ మురళి స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, వైసిపి నాయకులు షనీల్ రెడ్డి, పాదర్తి రాధాకృష్ణారెడ్డి, సర్వారెడ్డి, భక్తవత్సల రెడ్డి,తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

మంగళవారం , 7 అక్టోబర్, 2025


## మాజీ ఎంపీ భరత్ ను మర్యాద పూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ గుర్రం గౌతమ్



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ గుర్రం గౌతమ్. ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ ను వారి మిత్ర బృందంతో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ బూత్ ప్రెసిడెంట్ గణేష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి 30 వ వార్డ్ ఇంచార్జ్ కాటం రజనీకాంత్, వైయస్సార్సీపి నాయకులు దుల్లం ప్రసాద్, ఉమ యాదవ్, ఎండి ఉస్మాన్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలపై కలెక్టర్ సమావేశం

### పాల్గొన్న అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు.



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం – కోనసీమ తిరుమల వాడపల్లిలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 10వ తేదీ నుండి 18వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను, ఉత్సవ కమిటీ సభ్యులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో భక్తులకు ఉత్సవాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తూ ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 11వ తేదీ 18వ తేదీలు శనివారం సందర్భంగా భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉన్నదని ఆ స్థాయిలో పార్కింగ్, బందోబస్తు ఏర్పాట్లు రెండు రేవుల వద్ద సెక్యూరిటీ పరంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈనెల 10వ తేదీ శేష వాహన సేవ, 11వ తేదీ హంస వాహన సేవ, 12వ తేదీ హనుమద్వాహన సేవ, 13వ తేదీ సింహ వాహన సేవ, 14వ తేదీ గరుడ వాహన సేవ, 15వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహన సేవ, సాయంత్రం చంద్రప్రభ వాహన సేవ, 16వ తేదీ రాజాధిరాజ అలంకరణతో గజవాహన సేవ, 17వ తేదీ ఉదయం కల్పవృక్ష వాహన సేవ, సాయంత్రం అశ్వవాహ న సేవ, 18వ తేదీ చివరి రోజు చక్రస్నానం కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య వ్యవస్థ కొరకు కార్మికులను అవసరాల మేరకు నియమించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ బస్సుల రాకపోకలు కొరకు ద్విచక్ర వాహనాలు పార్కింగ్ కొరకు ఏర్పాటు చేయాలన్నారు. కళావేదిక వరకు బస్సులను నడపాలన్నారు. క్యూ లైన్లు భక్తుల దర్శన ఏర్పాట్లపై పటిష్ట చర్యలు గైకొనాల న్నారు. భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం నిరీక్షించకుండా శీఘ్ర దర్శనం కొరకు ఏర్పాటులు గావించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకట రాజు, కార్యనిర్వహణా ధికారి నల్లం సూర్య చక్రధర్ రావు, డి.ఎస్.పి మురళీ మోహన్, ఆర్డీవో పి శ్రీకర్, తాసిల్దార్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సుభాష్



ప్రజాభూమి,రామచంద్రపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల పక్షపాతిగా పాలన సాగిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ కారణాలతో అనారోగ్యం పాలైన వారి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్ లను సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతిస్తూ పాలన సాగిస్తుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15 నెలల కాలంలోనే రామచంద్రపురం నియోజకవర్గంలో పలు దఫాలు గా సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్ లను బాధిత కుటుంబాలకు అందించి ఆదుకోవడం జరిగిందని, ఈ రోజు 11 మంది లబ్ధిదారులకు రూ.7 లక్షల 40 వేల 391 చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందని ద్రాక్షగా ఉండేదని, గత పాలకులు వైద్య రంగాన్ని పూర్తిగా విస్మరించారిని ఆయన విమర్శించారు. అటు ఆరోగ్యశ్రీలో వీలు కాని, అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్స చేసుకున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందించి ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, పలువురు కూటమి పార్టీ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం వల్ల దగ్ధమైన ఇంటిని పరిశీలించి పరామర్శించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట – కొత్తపేట మండలం బిల్లకుర్రు గ్రామం అంబేద్కర్ కాలనీలో గోడా లక్ష్మి ఇల్లు నిన్న అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయిందని, ఈ ఘటన తెలిసుకుని సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి బాధితులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి మానవతా దృక్పథంతో సహాయం చేస్తూ 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, ?5000 నగదు అందజేశారు. చిర్ల జగ్గిరెడ్డి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పుతూ, పార్టీ తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 పై అందరూ అవగాహన పెంచుకోవాలి: ఎమ్మెల్యే బండారు

### రాష్ట్రానికి 8వేల కోట్ల ఆదాయం తగ్గుతున్నా ప్రజల లాభమే లక్ష్యం స్వదేశీ ఉత్పత్తులు పెరిగినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – జీఎస్టీ 2.0 పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. రావులపాలెం వేమన రెడ్డి కళ్యాణ మండపంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" అవగాహన సదస్సులో జె.సి. టి. నిశాంతి, ఆర్డీవో శ్రీకర్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన అనంతరం సదస్సులో ప్రసంగించిన ఎమ్మెల్యే బండారు



మాట్లాడుతూ ం గతంలో రకరకాల పన్నులు ఉండేవని, దేశవ్యాప్తంగా పన్ను సంస్కరణలలో భాగంగా వ్యాట్, ఆపై జీఎస్టీ ప్రవేశించిందని తెలిపారు. జీఎస్టీ 2.0 పేద, మధ్య తరగతి వర్గాలకే కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకూ ఊపు తీసుకువస్తుంది అని చెప్పారు. రాష్ట్రానికి జీఎస్టీ 2.0 వల్ల సుమారు 8వేల కోట్ల ఆదాయం తగ్గుతున్నా, ఆ మేరకు ప్రజలు లాభపడతారనే ఆనందం ఉందన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా అవగాహన సదస్సులు నిర్వహిస్తోందని వివరించారు. ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ం గతంలో 5%, 8%, 12%, 18%, 28% వంటి ఐదు రకాల పన్ను స్లాబులు ఉండేవని, ఇప్పుడు కేవలం 5% మరియు 18% స్లాబులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. 28% పన్ను పూర్తిగా తొలగించడంతో ధరలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి పాలు, పన్నీరు, డ్రిప్, బయో పెస్టిసైడ్స్, యంత్ర పరికరాలు వంటి వాటిపై పన్ను గణనీయంగా తగ్గిందని, కృషి ట్రాక్టర్ ధర రూ.16,500 తగ్గుతుందని, టెలివిజన్ పై రూ.3,500 వరకు తగ్గిందని చెప్పారు. చిన్న కార్ల ధరలు రూ.70,000 వరకు తగ్గుతున్నాయని తెలిపారు. అలాగే సెలూన్లు, బ్యూటీ పార్లర్లు, స్పాలు వంటి సేవలపై పన్ను 5%కు తగ్గడంతో కుటుంబానికి ఏడాదికి సుమారు రూ.8,500ల ఆదా అవుతుందని తెలిపారు. మధ్యతరగతి కుటుంబం మోటార్ సైకిల్ కొనుగోలు చేస్తే రూ.8,000 వరకు తగ్గుతుందని వివరించారు. జీఎస్టీ 2.0 వల్ల ప్రతీ వస్తువు మీద ధరలు తగ్గి వినియోగదారులు లాభపడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ జీఎస్టీ 2.0 పై అవగాహన పెంచుకోవాలనేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్దేశ్యం అని ఆయన అన్నారు. సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ ద్వారా వచ్చిన ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, రెవెన్యూ డివిజినల్ అధికారి శ్రీకర్, జిల్లా పంచాయతీ అధికారిణి డి. శాంతకుమారి, సీటీఓ వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి రమణ, ఎంపీడీవో సిహెచ్. వి. ఎ. ఆర్. సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ ముక్తేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితర అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకోవాలి: బైక్ రిపేర్ శిక్షణ ప్రారంభించిన మంత్రి



ప్రజా భూమి,రామచంద్రపురం.

మారుతున్న ఆధునిక కాలానికి అనుగుణంగా ద్విచక్ర వాహన మెకానిక్ లు వృత్తి నైపుణ్య మెలకువలు పెంపొందించు కోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 78 మంది ద్విచక్ర వాహన మెకానిక్ లకు నెల రోజులపాటు ద్రాక్షారామంలో ఇవ్వనున్న బిఎస్ 6, బిఎస్7 బైక్ రిపేర్ ఉచిత శిక్షణ కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ఆధునిక టెక్నాలజీ కు అనుగుణంగా, నైపుణ్యాన్ని అందిపుచ్చుకుని పోటీ పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మెకానిక్ లకు ముద్ర రుణాలు ఇచ్చి ఆదుకునేందుకు, బ్యాంకు అధికారులతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. మెకానిక్ ల అభ్యర్థన మేరకు మెకానిక్ ల అసోసియేషన్ భవనానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం కూడా స్కిల్ డెవలప్మెంట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా రామచంద్రపురం నియోజవర్గంలో యువతి యువకుల కోసం ఇప్పటికే పలు వృత్తి నైపుణ్య శిక్షణలు ఇచ్చి వారి ఉపాధికి ఊతం ఇస్తున్నారని ఉదహరించారు. 125 మంది నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తున్నారన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ, బ్యూటీషియన్ కోర్సు, జ్యూట్ బ్యాగ్ తయారీ, ఎంబ్రాయిడరీ శిక్షణ, గృహ ఉపకరణాల తయారీ, మగ్గం వర్క్ తదితర శిక్షణలు అందించటం ద్వారా స్త్రీల ఆర్థిక తోడ్పాటుకు ఊతం ఇస్తున్నారన్నారు. మంత్రి సత్యం మాట్లాడుతూ సంపూర్ణంగా శిక్షణ పూర్తి చేసుకున్న 78 మంది మెకానిక్ లకు సర్టిఫికెట్లతోపాటు, అధునాతన టూల్ కిట్లు ఉచితంగా అందజేస్తామన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూ కాలుష్యం లేకుండా మెకానిక్ లు పంచభూతాలను కాపాడా లని పిలుపునిచ్చారు. బైక్ రిపేర్ శిక్షణ నిపుణులు శివ గణేష్ మాట్లాడుతూ మెకానిక్ లకు ఓబిడి 2 స్కానింగ్ ఉపయోగపడుతుందన్నారు.కొత్త బిఎస్6 వాహనాలలో సమస్యలను గుర్తించడానికి, డేటాను చదవడానికి ఓబిడి2 స్కానర్లుళఉపయోగ పడతాయని, సెన్సార్లు, సిఎం బిఎస్6 వాహనాలలో ఉండే వివిధ సెన్సార్ల పనితీరు, వాటిని ఎలా సరి చేయాలో శిక్షణ ఇస్తామన్నారు. అధునాతన ఇంజన్ టెక్నాలజీ, సెన్సార్లు, ఉద్గార నియంత్రణ వ్యవస్థలు పై అవగాహన ఉండాలన్నారు. ద్రాక్షారామం సర్పంచి కొత్తపల్లి అరుణ, కూటమి పార్టీ నాయకులు కొత్తపల్లి శ్రీనుబాబు, బలుసు శివప్రసాద్, పెంకే సాంబశివరావు, కోట తాతబ్బాయి, పలివెల ప్రకాష్, తిరుమల రావు, మెకానిక్ యూనియన్ నాయకులు పిల్లా మురళీకృష్ణ, పలువురు కూటమి నాయకులు, మెకానిక్ లు తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్

### వాణిజ్యశాఖ అధికారులతో కలిసి పరిశీలన - ఎమ్మెల్యే నల్లమిల్లి




ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం లో సోమవారం నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ%-%సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే, జీఎస్టీ 2.0 ప్రచార అభియాన్ కమిటీ రాష్ట్ర కో%-%కన్వీనర్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. వాణిజ్యశాఖ అధికారులు, బీజేపీ నాయకులతో కలిసి ఆయన రిలయన్స్ సూపర్ మార్కెట్, యమహా బైక్ షోరూం, శ్రీ వెంకట సాయి హోమ్ నీడ్స్ తదితర దుకాణాలను సందర్శించి జీఎస్టీ 2.0 అమలుతో ప్రజలకు కలుగుతున్న లాభాలపై యజమానులు, వినియోగదారులతో సంభాషించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ జీఎస్టీ 2.0 అమలుతో పలు ఉత్పత్తులపై పన్నులు తగ్గడంతో ప్రజలకు గణనీయమైన లాభం కలుగుతోందన్నారు. పన్ను స్లాబులు ఐదు నుంచి రెండు (5%,18%)కి కుదించడంతో నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ద్విచక్ర వాహనాలు, వ్యవసాయ యంత్రాలు వంటి వాటి ధరలు తగ్గాయని వివరించారు. 28 శాతం పన్ను స్లాబు పూర్తిగా రద్దు కావడం వినియోగదారులకు పెద్ద ఊరటనిచ్చిందన్నారు.

పాలు, పాల ఉత్పత్తులు, మందులు, ట్రాక్టర్లు, టెలివిజన్ సెట్‌లు, చిన్న కార్లు వంటి పలు వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని అధికారులు వివరించారని తెలిపారు. ఉదాహరణకు ట్రాక్టర్ల ధరలు రూ.16,500 వరకు, టెలివిజన్ సెట్‌ల ధరలు రూ.3,500%-% 15,000 వరకు తగ్గాయని, చిన్న కార్లపై సుమారు రూ.70 వేల వరకు తగ్గింపు నమోదైందన్నారు. సెలూన్లు, బ్యూటీ పార్లర్లు, స్పాలపై పన్ను 18% నుండి 5%కి తగ్గడంతో మధ్యతరగతి కుటుంబాలు సంవత్సరానికి సుమారు రూ.8,500 వరకు ఆదా చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 వల్ల రాష్ట్రానికి రూ.8 వేల కోట్లు ఆదాయం తగ్గినా, ప్రజలకు లభించే ప్రయోజనం మరింత గొప్పది. పేద, మధ్యతరగతి వర్గాల భారం తగ్గించడం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన పెంచేందుకు వేలాదిగా సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జీఎస్టీ 2.0 అంటే సూపర్ జీఎస్టీ%-%సూపర్ సేవింగ్స్ అని ఆయన వ్యాఖ్యానించారు.స్వదేశీ ఉత్పత్తుల వినియోగం పెరిగితే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని ఎమ్మెల్యే నల్లమిల్లి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ తమనంపూడి రామకృష్ణారెడ్డి, రావులపాలెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోతంశెట్టి కనికిరెడ్డి, కార్యదర్శి మల్లవరపు సూరిబాబు, మాజీ అధ్యక్షుడు కర్రి సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి నడుంపల్లి సుబ్బరాజు, రాష్ట్ర నాయకులు పాలూరి సత్యానందం, మండల ఉపాధ్యక్షుడు కొవ్వూరి ఈశ్వర్ రెడ్డి, బీఆర్‌కే రెడ్డి, చింత బ్రహ్మారెడ్డి, కరి శేషారెడ్డి, నల్ల శ్రీరాం ప్రసాద్, పొనుగపాటి శ్రీనివాస్, మహిళా నాయకులు జయలక్ష్మి, నందం శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గురు బ్రహ్మ అవార్డు గ్రహీతకు ఘనసన్మానం




ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట – డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం, కొత్తపేట విద్యా బాల మందిర్ ఉపాధ్యాయుడుగా కుసుమ సుధాకర్ గత పది సంవత్సరాలుగా విద్యా బాల మందిర్ హైస్కూలులో గణిత ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. వీరికి రాజమహేంద్రవరం ఎడ్యుకేషన్ సంస్థ వారు " గురు బ్రహ్మ" అవార్డు తో సత్కరించారు. ఈ అవార్డును ఆదివారం రాత్రి రాజమహేంద్రవరం ఆనంద్ రిజెన్సీ ఫంక్షన్ హాలు నందు జరిగిన సన్మాన కార్యక్రమం లో ఆదిత్య విద్యా సంస్థలు డైరెక్టర్ యస్ పి గంగిరెడ్డి, సత్యం కంప్యూటర్స్ వైస్ చైర్మన్ పి నాగరాజు, యస్ యస్ ఐ ఎల్ నరసింహ రీజనల్ ఇన్స్పెక్టర్ ఆఫీసర్ రాజమహేంద్రవరం, డా పి విజయ్ భాస్కర్ చేతులమీదుగా అవార్డు, మేమెంటో, మెడల్ అందుకున్నారు అని కరస్పాండెంట్ ఆర్ అనురాధ తెలిపారు. సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రదాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్ని సుధాకర ని అభినందనలతో ముంచెత్తారు.

## రామచంద్రపురం ఆర్టిసి డిపోకు స్వచ్ఛ్ ఆంధ్ర- స్వర్ణాంధ్ర అవార్డు

### కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పేపకాయల



ప్రజాభూమి, రామచంద్రపురం

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పరిధిలో గల రామచంద్రపురం ఏపీఎస్ఆర్టీసీ డిపోకు జిల్లాస్థాయిలో మరొక అరుదైన "స్వచ్ఛ ఆంధ్ర అవార్డు" లభించింది. ఈమేరకు సోమవారం ఈ అవార్డును అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతులమీదుగా రామచంద్రపురం డిపో మేనేజర్ పేపకాయల భాస్కర్ రావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కోనసీమ జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ (డి.పి.టి.ఓ) రాఘవ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని రామచంద్రపురం డిపో మేనేజర్ భాస్కర రావుని అభినందించారు. ఈ సందర్భంలో డిపో మేనేజర్ భాస్కర రావు మాట్లాడుతూ, డిపో కార్మిక సోదరుల సమైక్య కృషి, క్రమశిక్షణ, శ్రద్ధతోనే ఈ అవార్డును సాధించగలిగాం అని పేర్కొన్నారు. అలాగే రామచంద్రపురం డిపో సిబ్బంది తోపాటు డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కు ఇది గర్వకారణమైన ఘనతే నాని పేర్కొన్నారు.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక హాజరయిన అధికారులు



ప్రజా భూమి, రాజోలు.

రాజోలు ఎంపీడీఓ కె వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించడం జరిగింది. దీనికి పలు శాఖల అధికారులు హాజరవడం జరిగింది. అర్జీలను సత్వరమే పరిష్కరించేలా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించడం జరిగింది.

## అధికారుల డుమ్మా



ప్రజా భూమి, మామిడికుదురు.

మామిడికుదురు మండల రెవిన్యూ ఆఫీసులో నిర్వహించిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు పలు శాఖల అధికారులు డుమ్మా కొట్టడం జరిగింది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమం కొంత మంది అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకుని వచ్చేలా ఉంది.

## పిర్యాదులు స్వీకరిస్తున్న మలికిపురం ఎంపీడీఓ



ప్రజా భూమి, మలికిపురం

ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన మలికిపురం మండల పరిషత్ అధికారి సిహెచ్ లక్ష్మి కళ్యాణి ప్రజలనుండి అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ యొక్క అర్జీలు సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజా భూమి, సఖినేటిపల్లి

ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన సఖినేటిపల్లి ఎంపీడీఓ పి. అర్. సి. రాజకుమార్ ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను నూరు శాతం పరిష్కరించేలా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించడం జరిగింది.




Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.